19-10Pg1exHMNWJQE.qxd:19-10Pg1exHMNWJQE.qxd 1/1/02 7:11 AM Page 1


ఆదివారం
గత వారంరోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-10-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 261 పేజీలు: 14 వెల: 6.50



కర్ణాటక సిఎం సిద్దరామయ్య బావమరిది ఇల్లు సోదా

జార్ఖండ్ ఎన్నికలకు ఎన్డీయే సీట్ల సర్దుబాటు

5లో




## 'సుప్రీం' విచారణలు ఇక ప్రత్యక్ష ప్రసారం!

### మాజీ సిజెఐ ఎన్వీ రమణ పదవీ విరమణ గతంలో ప్రసారం

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** భారత దేశ వ్యవస్థలో మరో కొత్త అధ్యాయం మొదలవుతోంది. సుప్రీంకోర్టు చరిత్రలోకూడా ఇదొక కొత్త అధ్యాయమే. ఇకపై సర్వోన్నత న్యాయస్థానంలో జరిగే అన్ని కేసుల విచారణను ప్రత్యక్ష ప్రసారంచేసేలా ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు. సరిగ్గా రెండేళ్లక్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభం అయింది. యూ ట్యూబ్ వేదికగావాటిని ప్రసారం చేస్తు >>2

## అమరవీరుల సంస్మరణ సభకు భారీ ఏర్పాట్లు

**విజయవాడ క్రైం,అక్టోబరు 18,ప్రభాతవార్త:** ఈ నెల 21న ఇందిరాగాంధీ స్టేడియంలో జరగబోయే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్టేడియంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లత పాటు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని డిజిపి ద్వారకా తిరుమలరావు ఆదేశించారు. శుక్రవారం ఆయన పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖరబాబుతో కలిసి ఇందిరాగాంధీ స్టేడియంలో జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి,పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొనడానికి వివిఐపిలు, విఐపిలు స్టేడియంకు వస్తారు గావున స్టేడియంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలన్నారు. స్టేడియం >>2



## నవంబరు రెండో వారంలో అసెంబ్లీ సమావేశాలు

### పూర్తి స్థాయి బడ్జెట్‌ను సమర్పించనున్న ప్రభుత్వం

### రూ.2.90లక్షల కోట్ల మేర పద్దు ఉండే అవకాశం

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జర గనున్నట్లు కీలక సమాచారం. ఈ సమావేశంలో ప్రభుత్వం పూర్తి బడ్జెట్‌ను నవంబరు రెండో వారంలో ప్రవేశపెట్ట నున్నారు. ఆర్థికశాఖ అధికారులు బడ్జెట్ రూప కల్పనలో తలమునకలై ఉండగా శాసనసభ ఆర్థిక వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారు చేసే పనిలో నిమగ్న మయ్యారు. శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆర్థికశాఖ అధికారులతో సంప్రదింపులు జరుపు తున్నారు. ఇప్పటికే రెండు మూడు తేదీలు ప్రతి పాదనకు వచ్చాయి. రాష్ట్రంలో ఎన్నికల దృష్ట్యా జగన్ ప్రభుత్వం ఫిబ్రవరి నెలలో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌ను సమర్పించింది. మొత్తం రూ. 286389 కోట్లకు బడ్జెట్ సమర్పించారు. 2024 ఏప్రిల్ నుంచి జులై 31వరకు నాలుగు నెలల కాలానికి మొత్తం40గ్రాంట్లకింద రూ. 109052.34 కోట్లకు శాసనసభ ఆమోదం తీసుకున్నారు. జూన్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. జులైలో పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పించాల్సి ఉంది. రాష్ట్ర ఆర్థికపరిస్థితి సరిగా లేకపోవడం, ఎన్ని అప్పులు న్నాయో తెలియని గందరగోళ పరిస్థితుల్లో పూర్తి వివరాలు రాబట్టి ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం వెలువరించి పకడ్బందీ వ్యూహంతో ముందుకెళ్లాలనే ఉద్దేశంతో మరోసారి ఓటాన్ ఎకౌంట్‌కు ఆర్డినెన్సు రూపంలో ఆమోదం తీసుకున్నారు. ఆగస్టు నుంచి నవంబరు వరకు రాష్ట్ర ప్రభుత్వ ఖర్చులు,ఇతర కార్యకలాపాల కోసం రూ. 129972.97 కోట్లతో 40 గ్రాంట్లకింద రెండో తాత్కాలిక బడ్జెట్‌కు గవర్నర్ నుంచి ఆమోదం తీసుకున్నారు. ఇలా మొత్తం 8నెలల కాలం ఓట్ ఆన్‌అకౌంట్ పద్దుతోనే గడిచిపోయింది. ఈ నేపథ్యంలో నవంబరు రెండోవారంలో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టి శాసనసభ >>2

## ప్రజలు నమ్మారు.. నిలబెట్టుకుందాం

### టిడిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో సిఎం చంద్రబాబు

### రాష్ట్ర అభివృద్ధే మన అజెండా

### గత నాలుగు నెలల్లో ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి

### వచ్చే ఫిర్యాదుల్లో 70శాతం భూ ఆక్రమణలపైనే

### డి. సిఎం పవన్ కృషిని ప్రశంసించిన సిఎం





శుక్రవారం మంగళగిరిలో టిడిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజల్లో అపార విశ్వాసం ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ నమ్మకం ఏ మాత్రం తగ్గకూడదన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానం చేసినట్లు సూపర్ సిక్స్ కార్యక్రమాలు అమలువుతాయన్నారు. గత నాలుగు నెలలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలన్నింటిని మంచి ప్రభుత్వం పేరిట మరింతగా ముందుకు తీసుకుని వెళ్ళాలన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైకాంగ్రెస్‌పార్టీసర్వనాశనం చేసిందని తెదేపా అధినేత, విమర్శించారు. ఆ పార్టీ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. తనను జైల్లో పెడితే పవన్ కల్యాణ్ వచ్చి పరామర్శించి తెలుగుదేశంతో కలిసి పోటీ చేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించారని గుర్తుచేశారు. మోడీ నుంచి అందరూ నేర్చుకోవాలని పట్టుదల, కృషి వల్లే ఆయన మూడోసారి ప్రధాని అయ్యారని కొనియాడారు. వైకాంగ్రెస్ పార్టీ చేయని తప్పులు లేవని అందుకే ప్రజల చిత్తుగా ఓడించారని చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కూటమికి 93శాతం స్ట్రయిక్ రేట్ ఇచ్చారన్నారు. మంగళగిరిలోని >>2

## మెరుగైన వైద్యసేవల కోసం 30 అంశాల ప్రణాళిక

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ సర్వజనాసుపత్రుల నిర్వహణ, సేవల్ని మెరుగపర్చి వీటి పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని కలిగించేందుకు రెండు నెలల క్రితం రూపొందించిన 30 అంశాలతో కూడిన కార్యాచరణ ప్రణాళిక అమలుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం నాడు వెలగపూడి సచివాలయంలో సుదీర్ఘంగా సమీక్షించారు. మూడు గంటల పాటు సాగిన సమీక్షలో అంశాల వారీగా జీజీహెచ్‌లలో చేపట్టబడిన చర్యలపై వివరాల్ని మంత్రి అడిగి తెలుసుకున్నారు. పలు చర్యలు చేపట్టామని సూపరింటెండెంట్లు వివరించగా తద్వారా ఆసుపత్రుల నిర్వహణ, సేవల నాణ్యతలో వచ్చిన మార్పుల్ని ప్రజలు గమనించినప్పుడే సార్ధకత ఉంటుందని ఈ దిశగా ప్రసార మాద్యమాల్లో వార్తల్ని చూడలేదని మంత్రి వ్యాఖ్యానించారు. ఆసుపత్రుల అదికారులు తమ ప్రయత్నాలిన, వాటి పలితాల్ని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలపాలని ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ



### పట్టుదల, కృషితో జిజిహెచ్‌ల నిర్వహణ

### మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు డిఎంఇ డాక్టర్ నరసింహం, 16 ప్రభుత్వ సర్వజనాసుపత్రులు విశాఖపట్నంలోని ఛాతి వ్యాధుల ఆసుపత్రి సూపరింటెండెంట్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సూపరింటెండెంట్లు ఇతర వైద్య సిబ్బంది చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ ప్రభుత్వ వైద్య సేవల పట్ల ప్రజల్లో మరింత సానుకూల అభిప్రాయాన్ని కల్పించేందుకు ఇంకా శ్రమించి గమనించదగ్గ మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వాసుపత్రులు కొన్ని పరిమితులకు లోబడి పనిచేస్తున్నా నాణ్యమైన సేవల్ని ఆశించే హక్కు ప్రజలకు ఉందని వారి అంచనాల మేరకు పనిచేయడం ప్రభుత్వ వైద్య సిబ్బంది. బాద్యతఅని మంత్రి స్పష్టం చేశారు. తమ భాధ్యతల్ని గుర్తించి పట్టుదలతో కృషి చేస్తే సతఫలితాల్ని సాధించవచ్చని ఆయన అన్నారు. జీజీహెచ్‌లో జరుగుతున్న కృషి వాటి ఫలితాల్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాల్ని మదింపు చేసేందుకు తగు చర్యల్ని చేపడతామని ఆయన అన్నారు. 30 అంశాల కార్యాచరణ ప్రణాళికలో మొదటి కొద్ది నెలల్లో చేపట్టాల్సిన కొన్ని చర్యలపై 17 ఆసుపత్రుల సూపరింటెండెంట్లు తెలిపారు.



## 22న రష్యాకు ప్రధాని మోడీ

### బ్రిక్స్ సదస్సుకు హాజరు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రధాని నరేంద్రమోడీ రష్యాలో మరోసారి పర్యటించనున్నారు. ఈసారి ఈనెల 22,23 తేదీల్లో రష్యాలో జరిగే బ్రిక్స్ కూటమి దేశాల సమావేశంలో పాల్గొనేందుకు మోడీ రష్యా పర్యటనకు వెళ్లనున్నట్లు విదేశాంగ శాఖప్రకటించింది. బ్రిక్స్ సదస్సు ఈసారి రష్యాలోని కజన్‌లో జరుగుతుంది. ఈఏడాది సదస్సుకు రష్యా నేతృత్వం వహిస్తోంది. అలాగే బ్రిక్స్ కూటమి దేశాధినేతలతో ప్రధానిమోడీ ఈ సదస్సు సందర్భంగానే ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని చెపుతున్నారు. ప్రపంచ అభివృద్ధి, భద్రతకు సంబంధించి విస్తృత స్థాయిలో చర్చలు జరిగే అవకాశాలున్నట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ సదస్సులో ఐదుదేశాల అధినేతలు ప్రపంచంలోప్రస్తుతం చోటుచేసుకుంటున్న ఉద్రిక్తతలు, ఇతక కీలక అంశాలన్నింటిపైనా చర్చలు జరుపుతారని తేలింది. భవిష్యత్తులో మరింతగా కలిసి పనిచేసే కీలక రంగాలపైనా ఈ సదస్సులో చర్చించనున్నారు. బ్రిక్స్ కూటమిలో బ్రెజిల్; రష్యా,ఇండియా, చైనా దేశాలు కూటమిగా ఉన్నాయి. మొట్టమొదటిసారిగా రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశం అయ్యారు. 2006లో జరిగిన మొదటి సమావేశం తర్వాత బ్రిక్స్ సదస్సులు వరుసవెంబడి వివిధ దేశాల్లో జరిగాయి. అలాగే రష్యాలోనియెకాటెరిన్‌బర్గ్‌లోనే 2009లో మరోసారి బ్రిక్స్‌కూటమి సదస్సు జరిగింది. 2010లో న్యూయార్క్‌లో జరిగిన బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలోనే దక్షిణాఫ్రికా ఆమోదం తెలపడంతో బ్రిక్స్ గ్రూప్‌ను బ్రిక్స్‌గా పేరు మార్చారు. ప్రపంచజనాభాలోని 41శాతం మంది ఈ బ్రిక్స్‌దేశాల్లోనే ఉన్నారు. ప్రపంచ జిడిపిలో 24శాతంవాటాతో ఉంది. అలాగే ప్రపంచవాణిజ్యంలో 16శాతం వాటా బ్రిక్స్ దేశాలదే. అంతకుముందు సెప్టెంబరులోనే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ప్రధాని మోడీని ఈనెల 22వతేదీ జరిగే ద్వైపాక్షిక భేటీకి >>2



## ఆప్ మాజీ మంత్రి సత్యేంద్ర జైన్‌కు బెయిలు

### మనీ లాండరింగ్ కేసు

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఆప్ సీనియర్ నాయకుడు ఢిల్లీ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి సత్యేంద్రజైన్‌కు భారీ ఉపశమనం లభించింది. మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన రెండేళ్ల తర్వాత బెయిల్ మంజూరయింది. శుక్రవారం ఢిల్లీకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కోల్‌కత్తాకు చెందిన ఒక కంపెనీకి సంబంధించి లావాదేవీల విషయంలో మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై 2022 >>2

## మైనార్టీల అభివృద్ధికి ప్రణాళికలు

### మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**సచివాలయం. అక్టోబరు 18, ప్రభాతవార్త:** మైనార్టీల సమస్యలను పరిష్కరించి మైనార్టీలకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని వేగవంతం చేయాలని విజయవాడలో మైనార్టీ శాఖ మంత్రి ఫరూఖ్‌ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కలిసి కోరారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మైనార్టీల సామాజిక, ఆర్థికాభివృద్ధి, విద్యాపరమైన పురోగతి ద్వారా వారి అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని షాదిఖానా ఏర్పాటు చేయటంతోపాటు మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం విద్యాపరమైన >>2



బస్సులో టిక్కెట్టు కొని ప్రయాణిస్తున్న వైఎస్ షర్మిల

## 'ఉచిత బస్సు' ఎప్పుడండి!

### 'పల్లెవెలుగు' బస్సులో ప్రయాణించి టిక్కెట్ కొన్న పిసిసి చీఫ్ షర్మిల

### మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయాలని కోరుతూ సిఎం చంద్రబాబుకు పోస్టుకార్డు

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అధికారంలో వచ్చి నాలుగు నెలలు అయింది. అయినా ఉచిత బస్సు ప్రయాణంపై ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఉచిత ప్రయాణం ఎప్పుడూ అని అడుగుతున్నారు. తెలంగాణలో వారంలో అమలు చేశారు. పథకం అమలు చేయడానికి ఇబ్బందులు ఏమిటి? ఆర్టీసీకి డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని అని నా? రాష్ట్రంలో ప్రతి రోజూ 20లక్షల మంది మహిళలు ప్రయాణం చేస్తున్నారు. రోజుమహిళలు ద్వారా 7 కోట్ల ఆదాయం.నెలకు 300కోట్లు ఆదాయం. >>2

## జత్వానీ కేసుల విచారణ 22కి వాయిదా

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** సినీ నటి జత్వానీ వ్యవహారంపై నమోదైన కేసుల దర్యాప్తును ప్రభుత్వం సీఐడీకి అప్పగించిందని ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టుకు గురువారం నివేదించారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేసేందుకు మరికొంత సమయం కావాలని కోరారు. దీంతో విచారణను ఈ నెల 22 కు వాయిదా వేస్తూ న్యాయమూర్తి జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తి ఉత్తర్వులు జారీ చేశారు. జత్వానీ నుంచి స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్ ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఆమెకు వెనక్కి ఇవ్వొద్దంటూ పోలీసుల కిచ్చిన ఆదేశాలను పొడిగించారు. తాను ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన కేసులో ముంబయి సినీనటి జత్వానీ నుంచి స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ ఉపకరణానలు వెనక్కి ఇవ్వకుండా పోలీసులను ఆదేశించాలని వాటి ఫోరెన్సిక్ సైన్స్ లేబోరేటరీకి >>2

## తిరుమలలో భక్తుల నిలువు దోపిడీ!



### రోడ్డెక్కని 'ప్రిపెయిడ్ టాక్సీ'లు

### దారితెలియని భక్తులను దోచేస్తున్న టాక్సీడ్రైవర్లు

### టిటిడి ఇఒకు ఫిర్యాదు చేసినా కనిపించని ఫలితం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఎన్నోవ్యయప్రయాసలకోర్చి తమ మొక్కులుతీర్చుకునేందుకు ఇష్ట దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిచెంతకు వస్తున్న భక్తులను తిరుమలకొండపై ట్యాక్సీడ్రైవర్లు, యాజమాన్యం నిలువుదోపిడీ చేస్తున్నారు. కొంత దూరానికి కూడా భక్తుల నుండి అధిక ఛార్జీలు వసూలుచేస్తున్నారనే ఆరోపణలు, ఫిర్యాదులు బలంగా ఉన్నాయి. ట్యాక్సీడ్రైవర్ల దోపిడీపై పలు మార్లుభక్తులు 'డయల్ యువర్ ఇఒ'కు ఫిర్యాదు చేశారు. గత ఏడాదిగా తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీల అమలు ఆదిలోనే గ్రహణం పట్టింది. దీనివెనుక కొందరి ట్యాక్సీ యజమానుల ఒత్తిళ్ళు అధికారులపై రావడంతోనే నిమ్మకుండి పోయారనేది అప్పట్లో వాదన వినిపించింది. తిరుమలకు దేశవిదేశాలనుండి భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు తరలివస్తుంటారు. >>2

## విజయవాడలో భారీగా గంజాయి పట్టివేత

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పోలీసులకు నగర శివారుల్లోని రామవరప్పాడు రింగ్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలో ఒక వెహికిల్‌లో 10లక్షలు విలువ చేసే 148 కేజీల గంజాయి పట్టుకున్నారు. కారులో పట్టుబడిన నిందితుల దగ్గర రివ్వాలరు,5 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. చెన్నయికి చెందిన దినేష్‌కుమార్ తన స్నేహితుడు ముత్తుతో కలిపి విశాఖలోని ఏజెన్సీ ప్రాంతంలో గంజాయిని కొనుగోలు చేసారు.గతంలో మీడియేటర్ ద్వాకా గంజాయిని చెన్నయికి సరఫరా చేసిన దినేష్ డబ్బు అధికంగా వస్తుందన్న ఆశతో కొత్త కారు కొనుగోలు చేసారు.తరువాత దండా ఉధృతం చేసాడు. బీహార్‌లోని పట్నాకు వెళ్ళి రూ.75 వేలతో ఓ తుపాకిని కొనుగోలు చేసారు. ఎవరైనా ఎదురుతిరిగితే వారిని బెదిరిం >>2

19-10pg2exHMNWJQE.qxd:19-10pg2exHMNWJQE.qxd 1/1/02 7:13 AM Page 1





శుక్రవారం విజయవాడలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న డిజిపి ద్వారకా తిరుమలరావు

# అమరవీరుల సంస్మరణ సభకు భారీ ఏర్పాట్లు

>>పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని,భద్రతాపరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుంఆ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు తగు సూచనలిచ్చారు. అనంతరం పోలీస్ పెరేడ్‌ను పర్యవేక్షించి తగు సూచన లిచ్చారు. కార్యక్రమంలో పోలీసు కమిషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు,లా అండ్ ఆర్డర్ ఐజి శ్రీకాంత్, డిఐజిలు రాజకుమారి,అమ్మిరెడ్డిఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



శుక్రవారం మలైవిలోని లిలాంగ్వేలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న స్థానిక మహిళలు

# తమిళనాడులో గవర్నర్ వర్సెస్ సీఎం

## 'రాజుకున్న 'ద్రవిడ' వివాదం

## గవర్నర్‌ను రీకాల్ చేయాలని కేంద్రానికి స్టాలిన్ లేఖ

**చెన్నై, అక్టోబరు 18:** తమిళనాడులో మరోసారి ప్రభుత్వానికి గవర్నర్‌కు మధ్య వివాదం రాజుకుంటున్నది. గవర్నర్ ఆర్‌ఎన్ రవిని వెంటనే రీకాల్‌చేయాలని తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ డిమాండ చేసారు. గవర్నర్ రవి ఉద్దేశ్యపూర్వకంగానే ద్రవిడ అనే పదం పలకకుండా దాటవేసారని ఆరోపించారు. జాతి ఐక్యతను దెబ్బతీసేవిధంగా వ్యవహరించిన గవర్నర్‌ను వెంటనే రీకాల్‌చేయాలని కేంద్రానికి లేఖరాసారు. చెన్నైలోని దూరదర్శన్ గోల్డెన్ జూబ్లి కార్యక్రమం జరిగితే ఈ కార్యక్రమంలో హిందీ మాసం కూడా నిర్వహించారు. హిందీని, హిందీ భాషేతర రాష్ట్రాల ఈవెంట్‌ను కలిపి నిర్వహించడాన్ని సీఎం స్టాలిన్ తొలుత తప్పుపట్టారు. ఈవెంట్ సందర్భంగా రాష్ట్రగేయాన్ని ఆలపిస్తూ ద్రవిడ అనే పదాన్ని గాయకులు దాటవేయడంపై వివాదం రాజుకుంది. ఇందుకు సంబంధించి తమిళ దూరదర్శన్ క్షమాపణ కూడా చెప్పింది. గాయకుల పొరపాటని సర్దుబాటుయత్నం చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొనన గవర్నర్ కూడా ద్రవిడ అనే పదాన్ని ఉచ్చరించకపోవడంపై స్టాలిన్ అభ్యంతరం వ్యక్తం చేసారు.

## THE GOVERNMENT OF BODOLAND

Results of 18/10/2024

M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 579730
2nd Prize Rs.7000/- 38583
3rd Prize Rs.3500/-
05513 16119 48632 66832 73784
77034 81131 85308 86011 99584
4th Prize Rs.200/-
0270 2334 2370 3193 4295
4326 5753 6262 6875 9201
5th Prize Rs.100/-
0649 2518 2803 3207 4682
5868 6198 6304 8502 9609
6th Prize Rs.50/-
0104 2439 4406 6614 7827 9058
0164 2861 4550 6683 8092 9139
0245 3188 4677 6765 8148 9145
0325 3218 4813 6785 8226 9151
0383 3354 4946 6852 8363 9154
0569 3374 5173 6913 8581 9174
0865 3495 5296 6914 8585 9291
0956 3555 5353 6960 8599 9334
0974 3594 5503 7124 8617 9378
1051 3764 5518 7384 8688 9498
1063 3833 5703 7396 8702 9637
1357 3905 5745 7397 8714 9804
1894 4048 5949 7470 8753 9808
1985 4128 6192 7530 8831 9861
2000 4178 6399 7572 8838 9975
2050 4361 6475 7580 8967
2159 4385 6558 7627 9016

**SINGAM SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 960771
2nd Prize Rs.7000/- 09685
3rd Prize Rs.3500/-
21022 25002 26728 33154 39819
59540 70990 72357 79912 83222
4th Prize Rs.200/-
0680 2618 2664 5366 6105
7596 8547 8819 9324 9359
5th Prize Rs.100/-
1970 2041 2746 2787 3637
3972 4486 8225 9182 9794
6th Prize Rs.50/-
0089 1478 2790 4979 6459 8648
0142 1515 2817 5260 6577 8696
0204 1534 2827 5367 6868 8775
0264 1542 3045 5427 7005 8932
0488 1661 3117 5663 7099 8950
0567 1726 3476 5699 7113 9039
0711 1825 3479 5968 7637 9270
0751 1982 3762 6003 7683 9503
0913 2013 4024 6017 7810 9557
1013 2051 4193 6053 7970 9684
1033 2238 4402 6138 7997 9792
1045 2284 4439 6150 8065 9853
1101 2285 4489 6193 8144 9866
1128 2297 4550 6275 8195 9880
1210 2581 4633 6305 8339 9887
1272 2603 4754 6322 8468
1308 2707 4867 6452 8645

**KUIL SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 493313
2nd Prize Rs.7000/- 63251
3rd Prize Rs.3500/-
14490 43844 48594 49084 50156
64609 73658 79616 91817 94123
4th Prize Rs.200/-
0874 2013 2963 3582 4516
7166 7759 7860 8409 9357
5th Prize Rs.100/-
3368 3431 5345 5368 5716
6389 6670 8685 9409 9633
6th Prize Rs.50/-
0173 1547 3884 5026 7035 8908
0250 1771 3984 5082 7150 9152
0257 1852 4104 5086 7331 9237
0309 2474 4107 5141 7365 9241
0634 2510 4153 5630 7471 9309
0643 2562 4190 5688 7511 9368
0661 2746 4203 5761 7777 9440
0684 2841 4432 5778 7786 9464
0686 2855 4527 5841 7790 9505
0746 2966 4546 5870 7831 9618
0804 3115 4567 5904 8254 9710
0883 3204 4598 6049 8334 9757
0956 3491 4689 6105 8373 9758
0983 3653 4747 6427 8431 9903
1033 3673 4846 6643 8492 9941
1298 3807 4888 6766 8867
1373 3862 4943 7017 8887

**ROSA SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 987846
2nd Prize Rs.7000/- 41474
3rd Prize Rs.3500/-
13667 14894 19655 24523 66888
72050 86648 91914 97364 98103
4th Prize Rs.200/-
0167 0510 0930 1392 2590
3790 4521 4816 6257 8560
5th Prize Rs.100/-
0359 1995 2250 2280 3263
3424 3948 4409 5331 6512
6th Prize Rs.50/-
0059 1633 3317 4860 6818 7908
0063 1838 3352 5121 7015 8212
0308 1859 3700 5140 7099 8291
0355 1986 3751 5177 7114 8567
0399 2049 3904 5235 7143 8890
0505 2297 4064 5334 7217 9116
0761 2500 4106 5473 7242 9225
0833 2661 4141 5476 7314 9322
0858 2757 4155 5514 7336 9414
1264 2787 4191 5718 7342 9450
1267 2822 4199 5747 7575 9630
1402 2901 4390 5988 7655 9716
1449 2986 4413 6286 7713 9771
1452 2988 4422 6358 7732 9787
1593 3066 4457 6443 7829 9820
1602 3180 4484 6465 7831
1618 3217 4646 6701 7902

**DEAR SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 135305
2nd Prize Rs.7000/- 54695
3rd Prize Rs.3500/-
01705 10342 13596 32837 60870
62624 68635 74468 76642 82719
4th Prize Rs.200/-
1079 2278 2471 3228 5618
7132 7294 7485 9242 9979
5th Prize Rs.100/-
0198 0623 0879 4971 5485
5895 6013 6552 7497 8358
6th Prize Rs.50/-
0069 1726 3326 5048 6886 8231
0070 1916 3363 5239 6918 8270
0164 1961 3372 5257 7140 8356
0331 2113 3520 5326 7155 8575
0488 2126 3651 5442 7299 8747
0514 2131 3683 5557 7434 8763
0550 2269 4087 5568 7613 8995
0595 2531 4117 5685 7652 9220
0621 2667 4250 5779 7655 9308
0902 2713 4266 5791 7656 9625
0910 2802 4430 6138 7763 9740
0997 2962 4448 6152 7784 9853
1010 3050 4609 6160 7869 9874
1185 3088 4701 6269 8116 9924
1467 3116 4731 6365 8124 9987
1571 3127 4785 6747 8182
1624 3232 4944 6750 8187

**THANGAM SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 266460
2nd Prize Rs.7000/- 05680
3rd Prize Rs.3500/-
05221 05641 28411 32903 50039
54539 58501 71046 88563 93200
4th Prize Rs.200/-
2835 3267 3639 5095 5138
6049 6072 6127 7712 8125
5th Prize Rs.100/-
2122 3958 5799 6178 6336
6784 7411 7464 7751 9159
6th Prize Rs.50/-
0061 1007 2703 4596 6088 8146
0110 1044 2880 4904 6111 8234
0141 1050 2913 4927 6135 8488
0168 1073 2933 4948 6294 8525
0171 1196 2956 5223 6394 8975
0218 1206 2965 5303 6410 9140
0317 1245 3035 5384 6481 9155
0395 1398 3258 5452 6544 9286
0408 1506 3416 5552 6721 9451
0464 1618 3574 5599 6957 9472
0503 1711 3791 5747 7220 9606
0626 1824 3879 5776 7230 9658
0630 1923 4129 5852 7513 9703
0789 2133 4208 5936 7708 9736
0866 2168 4277 5938 7823 9988
0891 2340 4373 5957 8024
0966 2359 4518 5990 8058

## THE GOVERNMENT OF BODOLAND

Results of 18/10/2024

M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 778745
2nd Prize Rs.7000/- 40668
3rd Prize Rs.3500/-
14641 26938 53582 54774 56827
56892 56973 59921 77014 97086
4th Prize Rs.200/-
1119 1144 2003 2465 2520
3722 6762 7356 7499 8006
5th Prize Rs.100/-
0034 0938 1064 2798 3183
5087 6496 6514 6770 9349
6th Prize Rs.50/-
0085 1843 3795 4906 6918 7791
0434 1906 3863 5167 6929 8326
0581 1936 3943 5246 7008 8427
0740 1967 3982 5275 7016 8470
0826 2346 3990 5327 7104 8536
0845 2510 4030 5347 7189 8599
1097 2651 4102 5654 7223 8656
1120 2843 4106 5729 7259 8671
1143 3062 4120 5764 7351 8854
1171 3206 4184 5862 7354 9111
1200 3277 4186 6048 7435 9272
1360 3551 4195 6285 7511 9314
1387 3572 4344 6393 7523 9539
1409 3607 4389 6558 7546 9813
1578 3613 4561 6719 7731 9922
1628 3631 4600 6740 7734
1673 3712 4831 6887 7743

**NALLANERAM SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 318199
2nd Prize Rs.7000/- 86919
3rd Prize Rs.3500/-
00766 00809 15650 19717 21441
59876 61500 74424 86644 96963
4th Prize Rs.200/-
1229 1628 2609 2736 3999
5712 6061 6681 7618 8555
5th Prize Rs.100/-
1150 1883 2238 2684 2979
4036 4429 6379 8355 9521
6th Prize Rs.50/-
0070 1814 3365 4930 7097 8880
0137 1824 3478 5007 7101 9046
0376 2022 3507 5021 7148 9051
0388 2023 3558 5110 7321 9105
0421 2153 3766 5156 7424 9301
0472 2218 3958 5286 7518 9511
0534 2237 4061 5565 7588 9599
0552 2445 4314 5624 7709 9691
0827 2622 4323 5645 7842 9694
0866 2715 4329 6048 7873 9741
0934 2752 4331 6286 7880 9765
0955 2945 4332 6366 7947 9808
1163 3073 4487 6649 8153 9815
1241 3110 4561 6668 8342 9890
1365 3128 4760 6800 8356 9920
1549 3272 4849 6807 8424
1656 3310 4916 6896 8827

**KUMARAN SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 429830
2nd Prize Rs.7000/- 07536
3rd Prize Rs.3500/-
25178 46763 55866 66441 71179
81228 88746 89402 97872 98587
4th Prize Rs.200/-
0492 1658 2131 3529 4284
6185 6932 7715 8086 9565
5th Prize Rs.100/-
1436 3349 3555 4957 5330
6494 6917 7266 7911 9995
6th Prize Rs.50/-
0027 2064 3496 5244 7855 9269
0060 2092 3534 5346 7904 9275
0229 2152 3706 5563 8058 9289
0311 2238 3871 5621 8077 9515
0358 2276 3905 5642 8143 9542
0362 2592 3979 5918 8149 9558
0367 2705 4033 6068 8230 9572
0542 2762 4138 6446 8313 9613
0846 2775 4321 6525 8638 9657
1194 2907 4402 6822 8648 9781
1272 2953 4605 7052 8739 9798
1460 2994 4660 7132 8808 9799
1497 3053 4742 7524 8811 9803
1638 3115 4755 7604 9065 9813
1640 3275 4770 7631 9123 9962
1787 3296 4837 7717 9219
1943 3339 4918 7756 9266

**VISHNU SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 356473
2nd Prize Rs.7000/- 40430
3rd Prize Rs.3500/-
14263 23157 24059 25538 25930
29378 32700 44822 64670 89898
4th Prize Rs.200/-
0457 2131 2739 4594 5664
5711 6586 7852 7995 9448
5th Prize Rs.100/-
1996 2025 3059 3103 3674
4673 5141 6662 7096 8693
6th Prize Rs.50/-
0003 1536 2753 5262 6356 7850
0090 1617 2947 5386 6371 8101
0196 1776 3030 5573 6690 8408
0215 1813 3406 5622 6838 8669
0239 1850 3472 5663 6902 8810
0319 1892 3590 5745 7256 8930
0339 1914 3955 5826 7414 9184
0893 1980 4037 5878 7429 9299
0913 2081 4053 5892 7499 9309
0951 2099 4104 6025 7524 9326
1057 2221 4416 6116 7538 9501
1187 2250 4480 6143 7565 9709
1208 2274 4907 6155 7609 9755
1262 2390 4930 6165 7751 9822
1485 2610 4999 6271 7756 9828
1509 2616 5187 6294 7772
1512 2646 5238 6297 7841

**SWARNALAXMI SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 574412
2nd Prize Rs.7000/- 96783
3rd Prize Rs.3500/-
17472 28333 28642 39479 41392
41816 52470 63620 74927 96326
4th Prize Rs.200/-
0248 2106 2525 3435 6568
6905 7333 7765 8884 9849
5th Prize Rs.100/-
0394 0672 1036 2225 4360
4592 7194 8984 9311 9477
6th Prize Rs.50/-
0004 1259 3611 5033 7056 8218
0015 1467 3682 5335 7163 8336
0038 1510 3711 5371 7176 8565
0137 1536 3738 5432 7379 8590
0279 1556 3804 5527 7403 8691
0293 1606 3885 5531 7442 8745
0338 1942 3901 5560 7494 8793
0384 2008 4010 5575 7522 9128
0404 2275 4066 5861 7525 9395
0508 2321 4208 5920 7539 9492
0554 2467 4211 5976 7542 9557
0615 2498 4246 6184 7627 9659
0624 2909 4260 6275 7686 9758
0692 3164 4267 6291 7772 9770
0766 3287 4469 6381 7846 9777
0819 3340 4508 6682 8068
0847 3560 4795 7031 8100

**LION SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 984411
2nd Prize Rs.7000/- 95528
3rd Prize Rs.3500/-
16395 16761 27101 27696 38322
49237 51158 62590 73166 84649
4th Prize Rs.200/-
3714 4285 5324 5647 5976
6595 7137 7281 8175 9788
5th Prize Rs.100/-
0014 0130 1205 1434 2165
2592 3295 4743 5946 9240
6th Prize Rs.50/-
0025 1417 3276 4629 7078 8648
0091 1463 3372 4863 7225 8649
0232 1475 3575 5088 7349 8676
0318 1643 3582 5209 7379 8913
0371 1775 3583 5214 7578 8993
0396 1785 3597 5355 7805 9078
0449 1829 3608 5918 7834 9195
0533 2029 3670 6231 7938 9205
0594 2034 3810 6255 7967 9323
0620 2196 3860 6312 7977 9327
0731 2275 3937 6517 8166 9419
0739 2309 3945 6653 8257 9450
0866 2452 4181 6687 8337 9510
0939 2631 4227 6711 8517 9950
0961 3098 4303 6775 8549 9973
1177 3164 4363 6873 8619
1277 3175 4609 6960 8639

# 22న రష్యాకు ప్రధాని

>> రావాలని ఆహ్వానించారు. ఈ ఆహ్వానంలోనే ప్రధానిమోడీని పుతిన్ తనకు అత్యంత ఆప్తమిత్రుడని సంభోధించారు. బ్రిక్స్ దేశాల జాతీయ భద్రతా సలహాదారుల సమావేశం సందర్భంగానే పుతిన్ ఈ వ్యాఖ్యలు చేసారు. రష్యాలోని సెయింట్‌పీటర్స్ బర్గ్‌లో ఉన్న కాంటెస్టెయిన్ పేలస్‌లో ఎన్‌ఎస్‌ఎ అజిత్‌దోవల్‌తో పుతిన్ చర్చలు జరిపారు. ఆ సందర్భంగానే పుతిన్ దోబల్‌తో ఈ మాటలు చెప్పినట్లు వార్తలువెలువడ్డాయి. నా ప్రియమిత్రుడు మోడీని అడిగానని చెప్పండి. నా శుభాకాంక్షలు కూడా ఆయనకు తెలియజేయండి అని దోవల్‌తో అన్నట్లు వార్తలు వచ్చాయి. గత జులైలోనే మాస్కోలో పర్యటించిన మోడీ 22వ భారత్ రష్యా వార్షిక సదస్సులో పాల్గొన్నారు. ఈ సమావేశంలోనే పుతిన్‌తో మోడీ ద్వైపాక్షిక భేటీ జరిపారు. అలాగే ప్రధానిమోడీకి రష్యా అత్యున్నత పురస్కారం సెయింట్ ఆండ్రూ ది అపోస్టిల్‌ను ప్రధానంచేసారు. అక్కడే డివిఎన్‌కెహెచ్ ఎగ్జిబిషన్‌సెంటర్‌లో ఉన్న రోసాటామ్ పెవిలియన్‌ను కూడా ఇద్దరూ కలిసి సందర్శించారు.

## మైనార్టీల అభివృద్ధికి ప్రణాళికలు: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

>>రాయితీలను అందించాలని కోరారు. మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలు మరియు పిల్లల అభివృద్ధి కోసం శిక్షణ, ఉపాధి అవకాశాలను అందించే దిశగా ప్రణాళికతో కార్యాచరణ రూపొందించాలని కోరారు. మైనార్టీల్లో ఆర్థిక వెనుకబాటు తనం సమస్యను పరిష్కరించాలన్నారు. పారిశ్రామికంగా, వ్యాపారపరంగా మైనార్టీలు అభివృద్ధి చెందేటట్లు ప్రణాళికలు ఏర్పాటు చేయాలని మైనార్టీశాఖ మంత్రి ఫరూఖ్‌ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కోరారు.

## ఖర్గేతో ఢిల్లీలో తెలంగాణ డి.సిఎం భట్టి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు18:** ఎఐసిసి అధ్యక్షుడు మల్లి ఖార్జున ఖర్గేతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు,ప్రభుత్వ పనితీరు, పథకాలు అమలు వంటి విషయాలను ఎఐసిసి అధ్యక్షుడు అడిగి తెలుసుకున్నారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు వర్క్ చేయాల్సిన అవసరం ఉందని ఎఐసిసి అధ్యక్షుడు డిప్యూటీ సిఎంకు సూచించినట్లు తెలిసింది. ఒక జార్కండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఎఐసిసి చీఫ్ బట్టిని ఆదేశించారు. నేతల మధ్య సమన్వయం, ఎన్నికల ప్లాన్ వంటివన్నీ సమర్థవంతంగా ఉండాలని సూచించారు. దేశ వ్యాప్తంగా బిజెపిపై వ్యతిరేకత పెరిగిందని, సమన్వయంతో ముందుకు సాగితే విజయాలు వరిస్తాయన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలను భరోసా కల్పించేలా ఎన్నికల ప్రచారాలు ఉండాలని డిప్యూటీ సిఎంకు సూచించారు.

# సత్యేంద్ర జైన్‌కు బెయిలు

>> మే 30న సత్యేంద్ర జైన్‌ను ఇడి అధికారులు అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. 2015-16 సమయంలో హవాలా నెట్‌వర్క్ ద్వారా జైన్ కంపెనీలకు షెల్‌కంపెనీలనుంచి సుమారు రూ.4.81 కోట్లవరకూ ముట్టినట్లు ఇడి దర్యాప్తులో గుర్తించింది. సిబిఐ నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఇడి అధికారులు ఈ హవాలాకేసును దర్యాప్తు చేసారు. ఈ క్రమంలోనే సత్యేందర్‌తో పాటు ఆయన కుటుంబానికి చెందిన రూ.4.81 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్‌చేసి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈక్రమంలో వైద్యకారణాలతో గత ఏడాది మేలో సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. అయితే రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో తిరిగి మళ్లీ తీహార్‌జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే ఢిల్లీ మద్యం పాలసీ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఆప్‌నేతలు కేజ్రీవాల్; మనీశ్‌సిసోడియా, సంజయ్‌సింగ్ వంటి ముఖ్యనేతలు కొన్ని నెలలపాటు జైలులో ఉంటే వారికి ఇటీవలే బెయిల్ లభించింది. కేజ్రీవాల్‌కు గతనెలలోనే సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయగా,దాదాపు ఆరునెలల తర్వాత ఆయన తీహార్‌జైలునుంచి బయటకు వచ్చారు. ఇదేకేసులో 17నెలలపాటు జైలులో ఉన్న ఢిల్లీ మాజీ డిప్యూటి సిఎం మనిశ్ సిసోదియాకు కూడా కొద్దినెల లక్రితం బెయిల్ లభించింది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా సత్యేంద్ర జైన్‌కు బెయిల్‌రావడంతో ఆప్ శ్రేణుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# ప్రత్యక్ష ప్రసారం!

>> న్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ సేన వర్సెస్ సేన కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిండేవర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటిపరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన తమదేనంటూ ఠాక్రే, శిండేవర్గాలమధ్య పోరునెలకొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగధర్మాసనం విచారణజరిపింది. కేసుల విచారణలను ప్రత్యక్షప్రసారంచేయడానికి అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నా ఆచరణలోకి రాలేదు. అయితే భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్వీరమణ పదవీవిరమణరోజు ఆయన నేతృత్వంలోని ధర్మాసనం కార్యకలాపాలను దేశప్రజలంతా వీక్షించే ఏర్పాట్లుచేసారు. అదే తొలిసారిగా సుప్రీంకోర్టు కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం కావడం. ఆ తర్వాత రాజ్యాంగధర్మాసనం విచారణలను ప్రత్యక్షప్రసారంచేయాలని రెండేళ్లక్రితం నిర్ణయించారు. ఈ చారిత్రక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం 370వ అధికరణం వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటి వాటిని దేశప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

## జత్వానీ కేసుల విచారణ 22కి వాయిదా

>>పంపాలని వైకాపా నేత విద్యాసాగర్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే.



శుక్రవారం మంగళగిరి టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు, ఎమ్మెల్యే బాలకృష్ణ తదితరులు

# ప్రజలు నమ్మారు.. నిలబెట్టుకుందాం

>> తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎమ్మెల్సీల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన పార్టీ తెదేపా భవిష్యత్తులో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనేది సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్నాం. రాష్ట్రంలో మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మిత్రపక్షాలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి. ఎన్నికల సీట్ల కేటాయింపులో టిడిపికి అండగా ఉన్న వర్గాలకు ప్రాధాన్యం కల్పించాం. ఇంతవరకు ప్రాతినిధ్యం దక్కని వారికి అవకాశం కల్పించాం. ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలబడాలి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాం. గెలిచాం మన పని అయిపోయిందని అనుకుంటే చాలా సమస్యలు వస్తాయి. ఎన్నికల సమయంలో ఉన్న పరిస్థి తుల వల్ల పార్టీని నమ్ముకున్న కొంతమందికి సీట్లు ఇవ్వలేకపోయామన్నారు. న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చాం. ప్రజలు మనల్ని విశ్వసించారు. దాని ప్రకారం ముందుకెళ్లాలి. ఇప్పుడు అందరిపై బాధ్యత ఉంది. కొత్త ఎమ్మెల్యేలు 65 మంది ఉన్నారు. 18 మంది కొత్త మంత్రులు ఉన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీల్లో దాదాపు 80 మంది వరకు కొత్తవారే . కుటుంబంలోనే భేదాభిప్రాయాలు ఉంటాయి. ఫ్యామిలీని ఐక్యంగా ఉంచేందుకు ఇంటిపెద్ద ఆలోచిస్తుంటారు. రాజకీయ పార్టీ కూడా అంతే. నాపై ఆ బాధ్యత ఉంది. అధికారంలోకి రాగానే 7 అంశాలపై శ్వేత పత్రాలు విడుదల చేశాం. రాష్ట్రంలో ఏ అరాచకం చూసినా దాని వెనుక గంజాయ్ బ్యాచ్ ఉంటుంది. కేంద్రంలో అను కూల ప్రభుత్వం వచ్చింది కను నిలదొక్కుకుం టున్నాం. 16437 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చాం. వచ్చే ఫిర్యాదుల్లో 70 శాతం భూ అక్రమణలపైనే ఉన్నాయి. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి రాకూడదు. ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ ముఖ్యం. వరదలు వస్తే ఎలా పనిచేశామో చూశాం. యుద్ధప్రాతిపదికన పనులు చేశాం. అందరినీఆదకున్నాం. దేశం మన వైపు చూస్తుంది. విధ్వంసమైన అమరావతిని,ఆర్థిక వ్యవస్థను ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నామో గమనిస్తున్నామన్నారు. మళ్ళీ,మళ్ళీ చెబుతున్నా, పార్టీ ప్రజా ప్రతినిధులు మద్యం, ఇసుక పాలసీలకు దూరంగా ఉండాలి, అవినీతి,అవకతవకల పాల్పడితే సహించన న్నారు. వరదల సందర్భంలో మన ప్రభుత్వం యుద్ధప్రతిపాదికన చేపట్టిన సహాయక కార్యక్ర మాలతో ప్రజలు మన సమర్ధతను గుర్తించారు. మన మీద నమ్మకం ఉంది కాబట్టే ఎన్నడు లేని రీతిలో వరద సహాయక చర్యల కోసం ప్రజలు రూ.500కోట్లకు పైగా విరాళాలు అందించారు. మనం బాధితులందరికి సహకార మందించామన్నారు. మంచి ప్యాకేజీ ఇచ్చామన్నారు. ఈ సమా వేశంలో అనేక కీలకాంశాలపై చర్చించారు. సమావేశంలో ముందుగా పార్టీ వ్యవస్థాపకనేత దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి చంద్రబాబు,హిందుపురం ఎంఎల్‌ఏ నందమూరి బాలకృష్ణ తదితరులతో కలిసి నివాళి అర్పించారు.

## నవంబరు రెండో వారంలో అసెంబ్లీ సమావేశాలు

>> ఆమోదం తీసుకోవాల్సి ఉంది. ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు భారీగా సంక్షేమ పథకాల అమలుకు హామీ ఇచ్చింది. వాస్తవానికి చివరి నాలుగు నెలల కాలానికి బడ్జెట్ ఖర్చులకు ఆమెదం తీసుకోవాల్సి ఉన్నా ఏడాది మొత్తానికి పూర్తిస్థాయి బడ్జెటన ప్రవేశపెట్టాల్సిందే . దాదాపు రూ.2.90 లక్షల కోట్ల మేరకు బడ్జెట్ ఉండొచ్చని ప్రాథమిక సమాచారం. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో పెద్దపీట వేయనున్నారు. రహదారుల నిర్మాణం, మరమ్మతులు కీలకం కానున్నాయి. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా కూడా వివిధ పథకాలకు బడ్జెట్‌లో నిధులు చూపబోతున్నారు. కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా నిధులు సమకూరుస్తూ దాదాపు 28 పథకాల కింద పనులు చేయబోతున్నారు. ప్రస్తుతం ఆర్థికశాఖ కార్యదర్శి ఆయా ప్రభుత్వ శాఖలతో ప్రతిపాదనలపై కూలంకషంగా చర్చిస్తున్నారు. తదుపరి దశలో మంత్రుల స్థాయి సమావేశాలు ఉంటాయని సమాచారం. సమావేశంలో పలు కీలకంశాలతో పాటు స్త్రీలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం,అన్నదాత సుఖీభవ కార్యక్రమాలపై చర్చిస్తారు.

# విజయవాడలో భారీగా గంజాయి పట్టివేత

>>చేందుకు తుపాకీని కొనుగోలు చేసాడని విజయవాడ డీసీపీ మహేశ్వరరావు తెలిపారు.

# తిరుమలలో భక్తుల నిలువు దోపిడీ!

>> రోజూ లక్షమందివరకు భక్తులు వస్తుంటేవీరిలో 70శాతంమంది భక్తులు ఆర్టీబస్సులు, రైళ్ళలోనే చేరుకుని తిరుమలకు ఆర్టీసి బస్సుల్లో, ట్యాక్సీల్లో వస్తుంటారు. వీరంతా గదుల కోసం సిఆర్ఒ , పద్మావతి విచా రణకార్యాలయం, ఛైర్మన్ క్యాంపు కార్యాలయం, జెఇఒ కార్యాలయాలకు చేరుకోవడానికి ట్యాక్సీలపై ఆధారపడాల్సి వస్తోంది. తిరుమలలో రాంభగీచా బస్టాండ్, వెంకన్న ఆలయం ముందు రోడ్డుపై నుండి సిఆర్ఒ, పిఎసిలు, పద్మావతివిచారణ కార్యాలయాలకు చేరుకోవా లంటే 300 రూపాయలు నుండి ఏకంగా 500 రూపాయలు డిమాండ్ చేస్తున్నారు. ఇక స్థానికంగా ఉన్న ఉమ్మడి ఆలయాల పేరుతో భక్తులను మరీ నిలువుదోపిడీ చేస్తున్నారు. తిరుమలలో పలుప్రాంతాల సందర్శనకు ప్రైవేట్ ట్యాక్సీడ్రైవర్ల చేతిలో దగాపడుతున్నారనే ఆవేదన వెలిబుస్తున్నారు. తమ చేతిలోని డబ్బులు ట్యాక్సీలకు ఖర్చయితే తిరుగుప్రయాణం ఎలా అనే ఆవేదన కూడా అధికశాతంమంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. కొండపై ఉచిత బస్సులు (ధర్మరథాలు)నడుస్తున్నా ప్రైవేట్ ట్యాక్సీలపై ఆదారపడుతుంటారు. ఇక గోవిందుని దర్శనానికి వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఏటిజిహెచ్ క్యూలైన్, వైకుంఠమ్ 2 క్యూలైన్‌ల వద్దకు చేరుకోవడానికి ట్యాక్సీలే శరణ్యం.

**ప్రీపెయిడ్‌ట్యాక్సీ మాటే మరిచారు:** తిరుమల కొండపై భక్తులు గదులు పొందడానికి విచారణ కార్యాలయాల వద్దకు వెళ్ళాలన్నా, దర్శనానికి చేరుకోవాలన్నా ప్రైవేట్ ట్యాక్సీలే .భక్తులకు సేవల పేరుతో, బయటి ప్రాంతాలనుంచి వస్తున్న యాత్రికులపై ఆధారపడి దాదాపుగా 4వేల వరకు ట్యాక్సీలు ఉన్నాయి. తిరుమలలోనే 1,500వరకు ట్యాక్సీలు స్థానికంగా తిరుగుతుంటాయి. ఇక తిరుమలలో స్థానిక ఆలయాలు పాపవినాశనం, జాపాలి, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి ఆలయం, శిలాతోరణం, శ్రీవారిపాదాలు ఇలా భక్తులు సందర్శించడానికి సుముఖత చూపుతున్నారు. ఆర్టీసి బస్సుల్లో ఈ ప్యాకేజీ 120 రూపాయలుగా నిర్ణయించారు. ట్యాక్సీడ్రైవర్లు వాహనాలను బట్టి భక్తులకు సౌకర్యంగా ఒక్కొక్కరికి 150 రూపాయలు వసూలు చేస్తుంటారు. పదిమంది వరకు భక్తులు ఉంటే ప్యాకేజీగా 1,500నుండి 2వేల రూపాయల వరకు అద్దె వసూలుచేస్తుంటారు. ఇక తిరుమల నుండి తిరుపతికి ఒక్కో భక్తునికి 110 రూపాయలు ఛార్జిలెక్కన ఐదుమంది, ఆరుమంది, పదిమంది వరకు ప్రయాణించే వారికి ట్యాక్సీల ధరలు వసూలుచేస్తున్నారు. ఇవన్నీ కూడా భక్తులకు భారంగానే మారిందనే ఫిర్యాదులు టిటిడి కాల్‌సెంటర్‌కు, తిరుపతి జిల్లా పోలీసు అధికారులకు అందాయి. దీనిపై రెండు విభాగాలు కూలంకుషంగా చర్చించి భక్తులకు సేవలందించేందుకు తిరుమలకొండపై "ప్రీపెయిడ్ ట్యాక్సీ"లే శరణ్యమని భావించారు. ఆచరణకు మాత్రం నోచుకోలేదు.

# 'ఉచిత బస్సు' ఎప్పుడండి!

>> ఉచిత ప్రయాణం కల్పిస్తే ఈ 300కోట్లు ఆర్టీసీకి ఇవ్వా ల్సి వస్తుందని భయమా? మహిళల ఓట్లు తీసు కున్నారు. హామీ ఇచ్చారు. ఇప్పుడు మహిళల కోసం 300కోట్లు ఖర్చు చేయలేరా? మీ సూపర్ సిక్స్ హామీల్లో 4 పథకాలు మహిళలవే ఇందులో ఉచిత ప్రయాణం ఒక్కటే తక్కువ ఖర్చు ఇలాంటి తక్కువ ఖర్చు పథకం మీకు అమలు చేయడానికి ధైర్య రావడం లేదు. మీకు ఇష్టం వచ్చినప్పుడు అమలు చేస్తారా? ఇదే అమలు చేయనప్పుడు ఇక పెద్ద పథకాల సంగతి ఏంటి? 5 ఏళ్లు ఇలానే కాలయాపన చేస్తారా? ఎప్పుడు అమలు చేస్తారు అని ప్రజలు అడుగుతున్నారు. ఉచిత బస్సు ప్రయాణం తో మహిళలకు భద్రత ఉంటుంది. ఎంతో మంది మహిళలు బస్సులను ఆశ్రయిస్తారు. ఇది చాలా మంచి పథకం. చంద్రబాబు ని డిమాండ్ చేస్తున్నాం. వెంటనే ఉచిత ప్రయాణం అమలు చేయండి అదేవిధంగా మహిళల కోసం పెట్టిన పతకాలు వెంటనే అమలు చేయండి. ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వండి. ఇప్పటికే మార్కెట్‌లో అన్ని ధరలు పెరిగాయి. మహిళలకు మీద భారం పడుతుంది. మహిహాలకు భరోసా కావాలి. మహిళలకు భద్రత విషయంలో ముందడుగు పడాలి. రాష్ట్రంలో నెల రోజుల్లో హత్యాచారాలు మీద రిపోర్ట్ తీశాం. అన్ని పెపర్ల నుంచి ఆర్టికల్స్ సేకరించాం. బాట రేట్ల లెక్క మద్యం ధరలు తగ్గించారు. 99కే మద్యం ఇస్తే మహిళల మీద హత్యాచారాలు పెరుగుతాయి. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాలని ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు పంపిస్తున్నాం. రాబోయే రెండు మూడు రోజుల్లో పెద్ద ఎత్తున పోస్ట్ కార్డులు పంపిస్తాం. ఇది చూసైనా వెంటనే చంద్రబాబు మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు.

## వారం - వర్జ్యం

తేది : 19-10-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
విదియ ఉ.9.49
భరణి ఉ.10.46
వర్జ్యం : రా.9.38-11.05
దు.ఉ.6.09-7.44
శుభసమయం:ఉ.7.45-8.30,సా.4.00-5.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం :** ముఖ్యవిషయాలలో పెద్దల సలహాలు తీసుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**మిథునం:** ఎంత శ్రమించినా ఫలితం దక్కదు. ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు, చికాకు పరుస్తాయి.

**కర్కాటకం :** చాకచక్యంగా పట్టుదలతో కొన్ని కార్యక్రమాలు చివరికి పూర్తి చేస్తారు.

**సింహం:** వివాహ, ఉద్యోగ యత్నాలు నిదానంగా పూర్తిచేస్తారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య:** శ్రమానంతరం పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగులకు విధి నిర్వాహణలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**తుల :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** చర్చగోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు. వ్యవహారాలలో ఆటంకాలు చికాకు పరుస్తాయి.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు వేధిస్తాయి. ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా వుంటాయి.

**మకరం:** ఉద్యోగ, వివాహ యత్నాలు మందకొడిగా సాగుతాయి. ఇంటా బయటా ఒత్తిడులు ఎదురై చికాకు పెడతాయి.

**కుంభం:** నూతన పెట్టుబడుల విషయాలలో తొందరపాటు వద్దు. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం:** శుభవార్తలు అందుకొంటారు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

19-10Pg3exHMNWJQECKPL.qxd:19-10Pg3exHMNWJQECKPL.qxd 1/1/02 7:06 AM Page 1



## సజ్జలవి పగటి కలలు: విజయవాడ ఎంపి కేశినేని చిన్ని

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారంలో ఉన్నప్పుడు వైకాపా నేతలు తప్పుల మీద తప్పులు చేశారని తెదేపా ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఇప్పుడు పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేల సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. మళ్లీ అధికారంలోకి వచ్చి అక్రమ కేసులు పెట్టాలని వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి పగటి కలలుకంటున్నారని వ్యాఖ్యానించారు. ప్రజా జీవితంలో వైకాపా ఇక కనపడదని ఈ విషయాన్ని ఆయన గుర్తించాలన్నారు.



## కొద్దిపాటి వర్షానికే రోడ్లపై నీరు

**గురజాల, అక్టోబరు 18 (ప్రభాతవార్త):** గురజాల పట్టణంలో శుక్రవారం సాయంత్రం కురిసిన కొద్దిపాటి వర్షానికే రోడ్లపై నీరు చేరింది. లక్ష్మీటాకీస్ సెంటర్లోని గుంటూరు - మాచర్ల హైవే రోడ్డుపైకి నీరు రావడంతో ద్విచక్ర వాహన దారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్, బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగా రోడ్డుపై నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని రోడ్లపైన నీరు లేకుండా చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత ఇసుక అని ధరలు పెంచుతున్నారు: మాజీ సిఎం జగన్



**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉచిత ఇసుక అని చెప్పి ధరలు పెంచుతున్నారని వైకాపా అధ్యక్షుడు జగన్ విమర్శించారు. ఇసుక తీసే కాంట్రాక్టులను అధికారం పార్టీ మనుషులకే కట్టబెట్టారని ఆరోపించారు. తాడేపల్లిలోని నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడారు. రెండు రోజులమాత్రమే టెండర్‌కు సమయం ఇచ్చారని అందరూ పండగ బిజీలో ఉంటే దోచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆరోపించారు. తమ ప్రభుత్వంలో పారదర్శకంగా ఇసుక విధానం తీసుకొచ్చామన్నారు. దోపిడీకి అవకాశం లేని విధంగా చేశామని చెప్పారు. చంద్రబాబు ఇప్పుడు బూం,బూం బీర్, ప్రెసిడెంట్ మెడల్, గవర్నర్స్ చాయిస్, పవర్‌స్టార్999, రష్యన్ రోమనోవాఏసీబీ, 999 లెజెండ్,హెవెన్స్ డోర్, క్రేజీడాల్,క్లిఫ్ హ్యాంగర్, నెపోలియన్, సెవెన్త్ హెవెన్, హైదారాబాద్ బ్రాండ్ విస్కీ,వీరా, బ్లామ్‌డేలను అమ్ముతున్నారన్నారు. 2019లో అపదర్మ ముఖ్యమంత్రిగా చంద్రబాబు తెచ్చిన బ్రాండ్లే తమ హయంలో ఇచ్చామన్నారు.మార్చిందేమి లేదని తెలిపారు. వాస్తవాలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేసారని ఆరోపించారు.ప్రస్తుతం బాబు ఈ అయిదు నెలల్లో అవే బ్రాండ్లు అమ్మినట్లు తెలిపారు.గతంలో బాబు హయంలో 4380 మద్యం షాపులు, 43వేల బెల్ట్ షాపులు ఉండేవన్నారు.తాము వాటిని 2934కు తగ్గించామన్నారు. మచ్చుకు బెల్టు షాపు తమ ప్రభుత్వంలో లేదన్నారు.

## పిడుగుపాటుకు ఇద్దరు మృతి

**పిచ్చాటూరు(శ్రీకాళహస్తి),అక్టోబర్ 18 ప్రభాతవార్త** సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు హనుమంత పురానికి చెందిన ఇరువురు శుక్రవారం పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు శ్రీకాళహస్తిలోని ఆర్‌డిఓ కార్యాలయానికి సమాచారం అందింది. శ్రీకాళహస్తి,సత్యవేడు నియోజకవర్గాల్లో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు ఈశాన్య రుతుపవనాల వల్ల విస్తృతంగావర్షాలు కురుస్తున్నాయి.ఈ నేపధ్యంలో శుక్రవారం సాయంత్రం పిచ్చాటూరు పరిసరాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వాడకు చెందిన మణి(54), రాము(59)లు గ్రామానికి చెందిన రైతు దామోదరం పొలాల్లో పనులు చేయటానికి వెళ్ళారు. హఠాత్తుగా వర్షం మొదలైంది. దాంతో పాటు ఉరుములు,

మెరుపులతో కూడిన వర్షం కురుస్తుండటంతో పరుగులు తీసారు.కానీ పిడుగులు వీరిద్దరిని వదలిపెట్టలేదు. ఇద్దరు స్నేహితులను పొట్టన పెట్టుకుంది. మృతి చెందిన మణికి భార్య, ముగ్గురు కుమారులున్నారు.

## గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ నిర్మాణం వేగవంతం చేయాలి: మంత్రి కొల్లు రవీంద్ర



సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ నిర్మాణం వేగవంతం చేయాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రివర్యులు వారి నివాసంలో గిలకలదిండి. ఫిషింగ్ హార్బర్, మత్స్య శాఖ అధికారులతో హార్బర్ పురోగతి, మత్స్య శాఖ కార్యకలాపాలపై సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భ:గా మంత్రి వర్యులు గిలకల దిండి పిషింగ్ హార్బర్ నిర్మాణం రెండు సంవత్సరాలు అయినా ఎందుకు పూర్తి కాలేదని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఇప్పటివరకు కేవలం 60 శాతం పనులు మాత్రమే అయ్యా యని ఇకపై పనులు వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. మరో 18 నెలలు హార్బర్ నిర్మాణం పొడిగించాలని ప్రతిపాదనలు పంపినట్లు ఏపీ మారిటైమ్ బోర్డు ఈఈకె.వి.కె. పల్లారావు మంత్రికి వివరించారు. బ్రేక్ వాటర్ చివరలో సాంకేతిక కారణాల వలన నిర్మాణం కొంత ఆలస్యం అవుతుందని ఐఐటి చెన్నై వారిచే కొన్ని ఆకృతులు తయారుచేసి అందించే పనిలో కాంట్రాక్టర్ ఉన్నారని మంత్రికి వివరించారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో భవనాల నిర్మాణానికి ఇసుక దొరకలేదని ఈ మంత్రికి వివరించారు. మత్స్య శాఖ జేడీ చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం కింద జిల్లాలో రెండు గ్రామాలను క్లైమేట్ రెసిలెన్స్ పిషర్ మ్యాన్ గ్రామాలుగా ఎంపిక చేసామని అందులో నాగాయలంక మండలంలోని సొర్లగొంది, గుల్లలమోద ఉన్నాయని మంత్రికి వివరించారు. ఆ గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ఒక్కో గ్రామానికి రెండు కోట్ల రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం నిధులు అందిస్తుందని మంత్రికి వివరించారు.

పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా డీప్సీ పిషింగ్ వెసెల్స్ కోసం టెండర్లను త్వరగా పిలవాలని ఇందుకోసం కమిషనర్‌తో మాట్లాడుతామని మంత్రి చెప్పారు. మత్స్యకారులకు ప్రస్తుతం ఇస్తున్న 40 శాతం సబ్సిడీ సరిపోవట్లేదని 75 శాతం సబ్సిడీతో పడవలు, వలలు ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి మత్స్య శాఖ జేడికి సూచించారు. ఈ సమావేశంలో గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ ఏఈ మహేష్ పి ఎం సి కన్సల్టెంట్ శశికుమార్ ఎఫ్డిఓ సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పరిష్కారం దిశగా శ్రీకాళహస్తి - నడికుడి రైల్వేలైన్ భూసమస్య: కలెక్టర్ వెంకటేశ్వరన్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి-నడికూడి రైల్వేలైన్ పనులకు సంబంధించిన భూసమస్య దశాబ్దాల తరువాత పరిష్కార దిశగా అడుగులేస్తేంది.ఇటీవల ప్రభుత్వ కార్యదర్శి,రైల్వే అధికారుల వర్చువల్ సమావేశంలో ఉన్నతాధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌న్ వివరణ ఇచ్చారు. శ్రీకాళహస్తి-నడికుడి రైల్వేలైన్ ఏర్పాటుతో హైదరాబాదు ప్రయాణం సుమారు వంద కిలో మీటర్లు తగ్గుతుందని అధికారులు అంచనాలు రూపొందించారు. అయితే సుమారు రెండు దశాబ్దాలుగా అధికారులు ప్రతిపాదించటం కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించటం తప్ప ఈ రైల్వేలైన్ పనులు ఆచరణకు నోచుకోలేదు.ఇటీవల కేంద్రంలో ఏర్పడ్డ ప్రభుత్వంలో రాష్ట్రానికి చెందిన ఉమ్మడి ప్రభుత్వం కీలకంగా మారటంతో పలు ప్రాజెక్టులకు నిధుల వరద ప్రవహిస్తుందని చెప్పవచ్చు.ఓ వైపు కీలక, ప్రతిష్టాత్మకమైన పోలవరం, మరో వైపు అమరావతికి నిధులతో పాటు రైల్వే, విమానాశ్రయ ప్రాజెక్టు లకు నిధుల మంజూరులో కేంద్రం ఉదారంగా వ్యవహ రిస్తుంది. శ్రీకాళహస్తి-నడికుడి రైల్వే లైన్ ఏర్పాటుకు సంబంధించి ప్రతిబంధకాలను గురించి ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి గతంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా కలెక్టర్‌గా పని చేసిన ప్రద్యూమ్న జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వరన్‌ను ప్రశ్నించారు. ఈ భూములకు సంబంధించి కలెక్టర్ వివరిస్తూ ఇది 182 ఎకరాల డికెటి భూములని వీటికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అవార్డును పాస్ చేయగలమన్నారు.ఈ భూములకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిశీలిస్తామన్నారు.ఈ రైల్వేలైన్ నడికుడి నుంచి రాపూర్ మీదుగా సాగుతుందనిఅక్కడ భూ సమస్య ఉన్నట్లు గుర్తించారు.కార్యదర్శి ప్రద్యూమ్న మాట్లాడుతూ ఇప్పటికే తిరుపతి హైదరాబాదు మధ్య రైల్వేల ప్రాదాన్యత పెచ్చుపెరిగిందన్నారు. తిరుపతి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు ఉమ్మడి రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాలతో కూడా భక్తులు వస్తున్నారు.కాబట్టి ఇంకా రైళ్ళ సంఖ్య పెరగవచ్చునని భావిస్తున్నట్లు వివరించారు.ఈ భూసేకరణ త్వరిత గతిన పూర్తి చేసి రైల్వేలైన్ పనులు పూర్తి చేయటానికి సహకరించాలని కార్యదర్శికలెక్టర్‌కు సూచించారు.దాంతో జిల్లా కలెక్టర్ రాపూరు అధికారులతో ఈ సమస్యకు సంబంధించిన నివేదికలు కోరినట్లు తెలిసింది.




శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్

## సమాచార పౌరసంబంధాల శాఖలో జరిగిన అక్రమాలపై కేసు నమోదు

**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా పాలనలో సమాచార పౌరసంబంధాల శాఖలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై కేసు నమోదు చేసేందుకు అవినీతినిరోధక శాఖ రంగం సిద్ధం చేసింది. పాత్రికేయ సంఘాల ఫిర్యాదుపై వారం రోజులుగా సాధారణ విచారణ చేపట్టిన ఏసీబీ ఐదేళ్ల పాటు కమిషనర్ మరి కొందరు. అధికారుల ప్రమేయంతో అవకతవకలు జరిగినట్లు గుర్తించింది. నిబంధనలకు విరుద్ధంగా ఒక దిన పత్రిక టీవీ,ఛానల్‌కు రూ.వందల కోట్ల విలువైన ప్రకటనలు కట్టబెట్టినట్లు తేల్చింది. అప్పట్లో సమాచార శాఖలో పనిచేసిన పలువురు ఉద్యోగులను పిలిపించి విచారించి వివరాలు సేకరించింది. ఏ ప్రాతిపదికన ప్రకటనలు జారీ చేశారు? ఏబీసీ గణాంకాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు? అని ప్రశ్నించగా తాము ఐ అండ్ పీఆర్ నుంచి ఏబీసీ సబ్‌స్క్రిప్షనే తీసుకోలేదని వారు సమాధానమిచ్చారు. నాటి ప్రభుత్వ పెద్దల యాజమాన్యంలోని పత్రికకు పెద్ద ఎత్తున ప్రకటనలు ఎలా ఇచ్చారు అనే అంశంపై ప్రశ్నలు వేసి ఏసీబీ సమాచారం రాబట్టింది. ప్రస్తుతం ఐ అండ్ పీఆర్ బాధ్యతలు చూస్తున్న అధికారులు, ఉద్యోగులను విచారించి, ప్రకటనల జారీకి ప్రాతిపదిక ఏంటి అనేది తెలుసుకుంది. పొరుగు సేవల ప్రాతిపదికన అనేకమందిని నియమించుకుని వారికి ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు చెల్లిస్తూ వైకాపా సేవలకు వినియోగించినట్లు ప్రాథమికంగా తేల్చింది. దీనికి సంబంధించిన దస్త్రాలను పరిశీలిస్తోంది. ఈ ప్రక్రియ ఒకటి, రెండు రోజుల్లోపూర్తయ్యే అవకాశముంది. ఇప్పటికే అక్రమాలకు సంబంధించి కీలక ఆధారాలను ఏసీబీ సేకరించింది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ల కిందకేసు నమోదుకు సిద్ధమవుతోంది. ప్రకటనల జారీ సహా, ఇతరత్రా అన్నీ అంశాలకు సంబందించి నాటి సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ మౌఖిక ఆదేశాలే ఇచ్చేవారిని ఆయన చెప్పినట్లు చేయడం తప్ప తమకు వేరే ప్రత్నామ్నాయం లేదని అప్పట్లో పనిచేసిన కొందరు అధికారులు అన్నారు.


## పోలీసుల అదుపులో ఇద్దరు కిలాడీ లేడీలు



**రాపూరు, అక్టోబరు 18ప్రభాత వార్త** దుకాణాలలో వస్తువులు కాజేస్తున్న ఇద్దరు మహిళా దొంగలను శుక్రవారం రాపూరులోని దుకాణదారులు పట్టుకోని పోలీసులకు అప్పచేప్పారు. పట్టణంలోని మూడు దుకాణాలలో దుకాణాల యజమానులు వ్యాపారాలలో వుండగా దుకాణాల ముందు వుంచిన నునే డబ్బాలను ఇద్దరు మహిళలు ఎత్తుకోని వెల్లిపోయారు. దీంతో నూనే డబ్బాలు మాయమవడం చూసిన యజమానులు వెంటనే ఆర్టీసి బస్టాండ్‌కు వెల్లి పరిశీలించగా వెంకటగిరి బస్సులో నూనే డబ్బాలను సీటు కింద వుంచుక్ను ఇద్దరు మహిళలను గుర్తించారు. వీరిని పట్టుకోని రాపూరు పోలీసులకు అప్పగించారు. వీరు తమది తిరుపతి అని పోదలకూరుకు వెలుతూ తెలియక రాపూరులో దిగినట్లు చేపుతున్నారు.

## స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం జ్ఞాన ప్రసూనాంబకు బంగారు పుష్పాలతో అభిషేకం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 18 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.



## రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చూడాలన్నది జగన్ కుట్ర: హోంమంత్రి అనిత



**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ కుట్రలన్నీ సమర్థంగా తిప్పికొడుతున్నామని హోంమంత్రి అనిత తెలిపారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన పార్టీ మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రోజుకో అబద్ధం చెప్పి పెట్టుబడులు రాకుండా చూడాలన్నది జగన్ కుట్ర అని విమర్శించారు.

ఆ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు సీఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ అన్నారు. ఎవరు తప్పు చేసినా ఆయన సహించరన్నారు. ప్రజలకు సుపరిపాలనే లక్ష్యంగా పార్టీ సమావేశం జరుగుతోందని చెప్పారు. రైతు సంఘాల నీటి సంఘాలను వైకాపా నిర్వీర్యం చేసిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.

రైతు ప్రాతినిధ్యంతోనే ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

దేశ విదేశాల్లోని తెలుగువారంతా పార్టీ సభ్యత్వంపై ఆసక్తి చూపిస్తున్నారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. శాశ్వత సభ్యత్వానికి చాలా మంది ముందుకొస్తున్నారని చెప్పారు.

# తిరుమల సమాచారం

## నవంబర్ 28నుండి తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

### -27న అంకురార్పణ, డిసెంబర్ 1న గజవాహనం, 6న పంచమీతీర్థం



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుచానూరులో కొలువైన శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 28వతేదీ నుండి మొదలుకానున్నాయి. డిసెంబర్ 6వతేదీ వరకు జరిగే ఈ బ్రహ్మోత్సవాలను తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహాలోనే జరిపిస్తారు. నవంబర్ 28వతేదీ నుండి డిసెంబర్ 6వతేదీ వరకు తొమ్మిదిరోజులు ఎంతో వేడుకగా టిటిడి అధికారులు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా నవంబర్ 27వతేదీ బుధవారం సాయంత్రం అంకురార్పణ, లక్షకుంకుమార్చన, 28వతేదీ గురువారం ధ్వజారోహణం, డిసెంబర్ 2వతేదీ గజవాహనం, 3వతేదీ గరుడవాహనం, చివరగా డిసెంబర్ 6వతేదీ శుక్రవారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు నిర్వహిస్తారు. అమ్మవారి వాహనసేవలు ఉదయం 8గంటల నుండి 10గంటలవరకు,రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో విశేషమైన పంచమీతీర్థానికి తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల నుండి లక్షలామంది భక్తులు విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఇందుకు భారీగా భద్రతా ఏర్పాట్లు ,ఇతర సౌకర్యాలను కల్పిస్తారు. తిరుచానూరు ఆలయం పరిసరాల్లో భక్తుల వాహనాల పార్కింగ్‌కు పూడిరోడ్డు, రేణిగుంటరోడ్డు, మార్కెట్‌యార్డు ప్రాంతాల్లో స్థలాలను సిద్దం చేయనున్నారు. భక్తులు సేదదీరేందుకు వీలుగా నవజీవన్ కంటిఆస్పత్రి, జడ్పీహైస్కూల్, పూడిరోడ్డులోని గోశాల వద్ద జర్మన్‌షెడ్లు ఏర్పాటుచేయాలని జెఇఒ వీరబ్రహ్మాం ఆదేశించారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్సీబొత్స



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ఎంఎల్‌సి బొత్స సత్యనారాయణతెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో రావడంతో టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా - ప్రముఖులు



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, స్వామివారి దీవెనలు అందరిపై ఉండాలని కోరినట్లు బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఆర్‌జి ఆనంద్, సినీనటుడు ఓంకార్, అశ్విన్‌బాబు తెలిపారు. శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి సాంప్రదాయదుస్తుల్లో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో నటి ఆశికారంగనాథం



**తిరుమల,అక్టోబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజ లందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు సినీనటి ఆశికారంగనాథం తెలిపారు. శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని ఆమె కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జనవాణి కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న జనసేన నాయకులు



**విజయవాడ అక్టోబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీకేంద్ర కార్యాలయం మంగళగిరిలో నిర్వహించిన జనవాణికార్యక్రమానికి రాష్ట్రంలో పలు ప్రాంతాలకు చెందినవారు హాజరై తమ సమస్యలు తెలుపుకొన్నారు. వారు ఇచ్చిన అర్జీలను ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ స్వీకరించారు. అత్యవసర సమస్యలపై సంబంధిత అధికారులకి ఫోన్ చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు బి. మహేందర్ రెడ్డి, కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ పార్టీ నేతలు సుందర రామిరెడ్డి, పెంటేల బాలాజీ, అన్నపూర్ణ, బయ్యవరపు నరసింహారావు పాల్గొన్నారు.

## ప్రత్యేకమైన కేసులను సిఐడికి అప్పగించాం: డిజిపి ద్వారకా తిరుమలరావు

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొన్ని ప్రత్యేకమైన కేసులను లోతుగా విచారించేందుకే సీఐడీకి అప్పగించామని ఏపీ డీజీపీ సిహెచ్ ద్వారకా తిరుమల రావు తెలిపారు.దాదాపుగా ఆవన్ని ప్రధానమైన వన్నారు.తగిన సాక్ష్యాలు న్నాయి.అయితే ఈ ప్రధాన కేసుల్లో నిందితులుగా ఉన్నత స్దాయి వ్యక్తులు ఉన్నారన్నారు.వారిని విచారించడం పోలీసులకు కష్టమవుతందనే ఉద్దేశంతో ప్రత్యేకంగా ఐపీఎస్ అధికారిని నియమిం చామన్నారు.రాష్టంలో గంజాయి విక్రయాలు, వాణాను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.ఇటీవల జరిగిన మంత్రుల సమావేశంలో యాంటీ నార్కోటిక్ టీమ్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.450 మంది పోలీసు సిబ్బంది ఈ బృంవంలో పనిచేస్తారని తెలిపారు.ఐజీ స్దాయి అధికారి పర్యవేక్షణచేస్తారన్నారు. గంజాయి మూలాలను వెలికి తీస్తామన్నారు. ఇప్పటికే ఐజీ రవికృష్ణను యాంటీ నార్కోటిక్ బృందానికి చీఫ్‌గా నియమించామని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
కార్యనిర్వాహక ఇంజనీరు వారి కార్యాలయము
ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ విశాఖపట్నం జిల్లా.
టెండరు నోటీస్ నిట్ నెం. 06-08/2024-25, తే. 17-10-2024.
విశాఖపట్నం మరియు అనకాపల్లి జిల్లాలో వివిధ పనులకు గాను ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు పిలవడం అయినది వివరములు కొరకు
ఫోన్ నెం. 8142644595, 8143143293
సం॥ కార్యనిర్వాహక ఇంజనీరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
నిట్ నం.70 to 74/2024-25 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 14.10.2024
(R&B) డివిజన్‌లో 5 పనుల కొరకు మొత్తం రూ.41.58 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. బిడ్స్ ఆన్‌లైన్ జారీ కొరకు తేది: 23.10.2024న మ.3.00 గం. నుండి 01.11.2024 మ.3.30 గం. వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), విశాఖపట్నం @ అనకాపల్లి
DIPR.No.14298/CL/Advt/1/1/2022-23, తేది: 18.10.2024

19-10Pg6exHMNWJQE.qxd:19-10Pg6exHMNWJQE.qxd 1/1/02 7:07 AM Page 1



## రైల్వే అడ్వాన్స్ రిజర్వేషన్ గడువు 60 రోజులకు
### కుదింపుపై ప్రయాణికుల భిన్నాభిప్రాయాలు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** డిమాండ్‌కు సరిపడా చాలీచాలని రైళ్లు, తగినన్ని రిజర్వేషన్ బోగీలులేక ఇప్పటికే నానా ఇబ్బందులు, అవస్థలతో ఎలాగోలా నెట్టుకొస్తున్న సామాన్య రైలు ప్రయాణికుల నెత్తిన మరో పిడుగు పడింది. భారతీయ రైల్వేలో ప్రస్తుతం ప్రయాణానికి 120 రోజుల (నాలుగు మాసాలు) ముందు చేసుకునే అడ్వాన్స్ రిజర్వేషన్ విధానాన్ని నవంబర్ ఒకటి నుంచి అరవై రోజులకు కుదిస్తూ ఆదేశాలు రైల్వే బోర్డ్ పాసింజర్ మార్కెటింగ్ సంచాలకులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ప్రస్తుతం అమలులో ఉన్న 120 రోజుల అడ్వాన్స్ రిజర్వేషన్ గడువు విధానాన్ని రైల్వే శాఖ ఏకంగా సగానికిసగం అరవై రోజుల (రెండు నెలల)కు కుదించడాన్ని ప్రయాణికుల నుంచి నిరసన వ్యక్తమవుతోంది. వచ్చే నవంబర్ ఒకటి నుంచి ఈ నూతన విధానం అమలులోకి రానుంది. ఈ నెల 31 వరకు రిజర్వేషన్ చేసుకునే ప్రయాణికులకు ప్రస్తుతం అమలులో ఉన్న 120 రోజుల గడువు విధానం యథాతతంగా వర్తిస్తుందని ఆయన తన ఆదేశాల్లో స్పష్టం చేశారు. రైల్వేలో అడ్వాన్స్ రిజర్వేషన్ బుకింగ్ వివరాలను ఓసారి పరిశీలిస్తే.. 1981 ఏప్రిల్ నుంచి 1985 జనవరి వరకు 120 రోజుల ముందే రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉండేది. అనంతరం 1985 ఫిబ్రవరి నుంచి 1988 ఆగస్టు వరకు 90 రోజులు, 1988 సెప్టెంబర్ నుంచి 1993 ఆగస్టు వరకు 60 రోజులు, 1993 అక్టోబర్ నుంచి 1995 జూన్ వరకు 45 రోజులు, 1995 సెప్టెంబర్ నుంచి 1998 జనవరి వరకు కేవలం 30 రోజులు, 1998 ఫిబ్రవరి నుంచి 2007 ఫిబ్రవరి వరకు 60 రోజులు, 2007 మార్చి నుంచి జూలై 14 వరకు 90 రోజులు, 2007 జూలై 15 నుంచి 2008 జనవరి వరకు 60 రోజులు, 2008 ఫిబ్రవరి నుంచి 2012 మార్చి 09 వరకు 90 రోజులు, 2012 మార్చి 10 నుంచి 2013 ఏప్రిల్ 30 వరకు 120 రోజులు, 2013 మే నుంచి 2015 మార్చి వరకు 60 రోజులు, 2015 ఏప్రిల్ నుంచి 2024 అక్టోబర్ 31 వరకు 120 రోజుల ముందే ప్రయాణికులు తమ అడ్వాన్స్ రిజర్వేషన్లను బుక్ చేసుకునే అవకాశం ఉండేది. ఈ ఏడాది నవంబర్ ఒకటి నుంచి కేవలం 60 రోజుల ముందే అడ్వాన్స్ రిజర్వేషన్ బుకింగ్ చేసుకునేలా రైల్వే బోర్డు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. రిజర్వేషన్‌ల విషయమైన రైల్వే శాఖ తాజాగా తీసుకున్న నిర్ణయం పట్ల ప్రయాణికుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నకిలీ ప్రయాణికులను నివారించేందుకు ఈ విధానాన్ని ప్రవేశ పెట్టమని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.



కాగా ప్రస్తుతం అమలులో ఉన్న విధానం మేరకు ప్రయాణానికి 120 రోజుల ముందు రిజర్వేషన్ చేయించుకుంటే రైల్వేకు నాలుగు మాసాలవడ్డీ లభిస్తుంది. అదే 60 రోజులకు కుదిస్తే కేవలం రెండు మాసాల వడ్డీ మాత్రమే రైల్వే లభిస్తుందని పలువురు ప్రయాణికులు వివరించారు. మరికొందరు ప్రయాణికులు మాట్లాడుతూ.. ప్రయాణికులకు ప్రత్యేక రైళ్లవైపు ఆకర్షించి, ప్రోత్సహించేందుకే తాజాగా ఈ విధానాన్ని తెరపైకి తెచ్చారన్నారు. రెగ్యులర్ రైలు సర్వీసులకు నిర్ణయాత్మక చార్జీలు మాత్రమే రైల్వేకు లభిస్తాయని, అదే ప్రత్యేక రైలు సర్వీసులను నడిపితే మామూలు చార్జీలపై అదనంగా మరో 1.3 రెట్లు ప్రత్యేక చార్జీల రూపేణ ప్రయాణికుల నుంచి రాబట్టాలనే ఉద్దేశ్యంతోనే రిజర్వేషన్ గడువు విధానాన్ని కేవలం రెండు మాసాలకు మాత్రమే పరిమితం చేశారు.

## దుర్గమ్మ ఆలయంలో ధ్యానకార్యక్రమం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 18, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించిన ధ్యాన కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. ఈఓ కెఎస్ రామారావు నేతృత్వంలో జరిగింది. **- అలరించిన నృత్యప్రదర్శన:** దుర్గమ్మ ఆలయంలో కళావేదికపై శుక్రవారం పోలిశెట్టి సూర్యకాంతి, సాయి సంగీత నృత్య అకాడమి వారిచే జరిగిన నృత్యకార్యక్రమం భక్తులను అలరించింది. **- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,11,111 ల విరాళాన్ని శుక్రవారం గుంటూరుకు చెందిన ఇసుకొల్లు సునీల్‌కుమార్, హారికలు అందించారు.



నృత్యంతో అలరిస్తున్న కళాకారులు, విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్నదృశ్యం

వారికి దుర్గమ్మవారి దర్శనం అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## నౌహేరాషేక్ బెయిల్ రద్దు చేసిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** పలు రకాల స్కీంల పేరిట లక్ష మందికి పైగా అమాయకులను నిండా ముంచి ఐదు వేల కోట్ల రూపాయలు వసూలు చేసి బిచాణా ఎత్తివేసిన హీరా గోల్డ్ అధినేత, నగరానికి చెందిన నౌహేరా షేక్ బెయిల్‌ను సుప్రీం కోర్టు శుక్రవారం రద్దు చేసింది. దశాబ్ద కాలం పాటు నౌహేరా షేక్ సాగిం చిన అక్రమ దందాలను మజ్లిస్ పార్టీ 2018లో రట్టు చేయడం తెలిసిందే. అప్పట్లో హీరా గోల్డ్ మోసాలను వెలుగులోకి తేవడంతో పాటు వందల సంఖ్యలో బాధితుల ను ఏకంగా బషీర్‌బాగ్‌లోని పోలీసు కమిషనర్ కార్యాలయానికి మజ్లిస్ పార్టీ తీసుకురావడం సంచలనం రేపింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ఆఖ రుకు గల్ఫ్ దేశాలలోనూ హీరా గోల్డ్ మోసాలు వున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. తక్కువ ధరకు బంగారు నగలు, వజ్రాల నగలు ఇస్తానని అమాయకులను న మ్మించిన నౌహేరా షేక్ వందల కోట్ల రూపాయలను దండుకుంది. దీంతో పాటు అధిక వడ్డీ పేరుతోనూ వందల కోట్ల రూపాయలను అమాయకుల నుంచి వసూలు చేసింది. 2018 డిసెంబర్‌లో నౌహేరా షేక్‌ను ముంబాయి పోలీసులు అరెస్టు చేయగా చాలా కాలం పాటు ఆమె జైల్లో వున్నారు. అయితే బెయిల్‌పై విడుదలయ్యాక నౌహేరా షేక్ పలుమార్లు మీడియా సమావేశాలు నిర్వహించి తాను ఎవరినీ మోసం చేయలేదని, అందరి డబ్బులు చెల్లిస్తానని ప్రకటించింది అయితే ఆమె తన మాట లను నిలుపుకోలేదు. మరోవైపు గత ఏడాది నౌహేరా షేక్‌కు సంబంధించిన 40 కోట్ల రూపాయల ఆస్తులను ఈడీ అధికారులు జప్తు చేశారు. టోలీచౌకిలోని నౌహేరా షేక్‌కు కళ్లు చెదిరే భవనంతో పాటు విలువైన ఆస్తులున్నాయి. దీంతో పాటు తెలుగు రాష్ట్రాల్లో వందల కోట్ల రూపాయల విలువచేసే భూములు, స్థిర చరాస్తులు వునా న్నయి. పలు గల్ఫ్ దేశాలలో అక్కడి షేక్‌లను కూడా నౌహేరా షేక్ మోసం చేసిందని అభియోగాలున్నాయి. కాగా నౌహేరా షేక్ బెయిల్‌ను రద్దు చేయాలని కొంతకాల ంగా ఈడీతో పాటు ముంబాయి పోలీసులు కోరుతున్నారు. దీనిపై విచారించిన సుప్రీం కోర్టు శుక్రవారం నాడు ఆమె బెయిల్‌ను రద్దు చేయడంతో పాటూ ఆమెపై నమోదైన అన్ని కేసులను సత్వరం విచారించి, బాధితులకు న్యాయం చేయాలని ఈడీని ఆదేశించింది. దీంతో నౌహేరా షేక్‌ను ఈడీ అధికారులు ఎప్పుడైనా అరెస్టు చేసే వీలుంది.

## పత్తి ధరల పతనం

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పత్తి ధరలు పతనం అవుతున్నాయి. కాటన్ కార్పొరేషన్ ఇంకా పత్తి కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు, దళారులదే ఇష్టారాజ్యమైంది. ప్రస్తుతం ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలు 7,521 రూపాయలు ఉండగా, ఈ ఏడాది ఇప్పటి వరకూ పత్తి రైతులకు గరిష్ట ధర క్వింటాకు రూ.7,500 మాత్రమే దక్కింది. ఇప్పుడైతే ప్రైవేటు వ్యాపారులు, దళా రులు క్వింటాలు రూ. 5,500 నుండి రూ. 6.300 వరకూ కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఒక్కో రైతులు దాదాపు వెయ్యి నుండి రెండు వేల రూపాయల వరకూ నష్టపోతున్నారు. మరోపక్క వర్షాభావం, వర్షాలు కారణంగా రాష్ట్రంలో పంట దిగుబడి తగ్గింది. వానాకాలం ప్రారంభంలో వర్షాభావ పరిస్థితుల కారణంతో అవి మొలకెత్తక పోవ డంతో రైతులు పత్తి విత్తనాలను రెండు సార్లు నాటారు. తర్వాత ఎడ తెరపి లేని వర్షాలతో పత్తి మొక్కలు ఏపుగా పెరగలేదు. దీంతో పెట్టు బడి వ్యయం భారీగా పెరిగినా, పత్తి దిగుబడి తగ్గిపోయింది. ఒక్కో ఎక రం లో 10 నుండి 12క్వింటాళ్లు వచ్చేదిగుబడి ప్రస్తుతం 50 శాతనికి పడిపోయింది.

## హైకోర్టులో రాధాకిషన్‌రావు బెయిల్ పిటిషన్ దాఖలు
### ఫోన్ ట్యాపింగ్ కేసు..

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి ఏడు నెలలుగా చంచల్‌గూడ జైల్లో వున్న టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం నాడు హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఇంతకు ముందు రాధాకిషన్ రావు దాఖలు చేసిప పలు బెయిల్ పిటిషన్లను నాంపల్లి కోర్టు డిస్మిస్ చేయడం తెలిసిందే. దీంతో ఆయన బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. రాధాకిషన్ రావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దా ఖలు చేయాలని హైకోర్టు పోలీసు శాఖను ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను ఈ నెల 23వ తేదీకి వాయిదా వేసింది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో రాధాకిష న్ రావు ఎ4గా వున్నారు. కాగా ఈ కేసులో ఎ1గా వున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు, మరో కీలక నిందితుడు శ్రావణ్ రావులు అమెరికాలలో వుండగా వారిని అరెస్టు చేసేందుకు పోలీసు శాఖ ప్రయత్నాలు చేస్తుండడం తెలిసిందే.

## మాజీమంత్రి హారీశ్‌రావు బంధువులపై మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), అక్టోబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణ మాజీ మంత్రి హరీష్‌రావు బంధువులపై మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. తన ఇంటిని ఆక్రమించి, అక్రమంగా ప్రవేశం చారంటూ ఓ వ్యక్తి ఇచ్చిన పిర్యాదు ఆధారంగా మాజీమంత్రి హరీష్‌రావు తమ్ముడు, మరదలు, మేనమామతో పాటు మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సదరు నిర్మాణం కోర్టు వివాదంలో ఉండగా, తాజాగా కేసు నమోదు కావడం సంచలనంగా మారింది. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబందించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మియాపూర్ మాత ృశ్రీనగర్‌లో దండు లచ్చిరాజు, జానకీరామరాజు అనే వ్యక్తులు ఇద్దరు కలిసి ఓ భవనాన్ని నిర్మించారు. నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ భవనాన్ని ఫాస్మో హాస్పిటాలిటీ సర్వీసెస్‌కు అద్దెకు ఇచ్చారు. కాగా ఈభవనంలో జానకీరామరాజుకు ఉన్న ప్లాట్లను ఫాస్మో హాస్పిటాలిటీ కొనుగోలు చేసింది. కాగా నిర్మాణ సమయంలో లచ్చిరాజు తనవాటకింద వచ్చిన ఖర్చును చెల్లించకపోవడం వివాదానికి కారణమైంది. ప్రస్తుతం ఈ భవనంలో కార్యాలయం, కాలేజీ, ప్లాట్లు ఉండగా, మొత్తం భవనాన్ని తమ ఆధీనంలోకి ఫాస్మో కంపెనీ తీసుకుందని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై వివాదం కోర్టుకు చేరగా, 2019నుంచి వివాదం కోర్టులో ఉంది. ప్రస్తుతం ఫాస్మో హాస్పిటాలిటీ కోర్టు ఇంజక్షన్ ఆర్డర్‌తో భవనం ఆధీనంలో ఉంచుకున్నారు. కాగా దండు లచ్చిరాజు ఈమధ్య కాలంలో చిట్టిబాబు అనే వ్యక్తికి తన భాగాన్ని జిపిఏ చేశాడు. జిపిఏ చేసుకున్న వ్యక్తి భవనంలోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తే ఫాస్మో హాస్పిటాలిటీ యాజమాన్యం అడ్డుకుంటున్నారని చిట్టిబాబు పిర్యాదు చేశాడు. ఈ పిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు ఫాస్మో హాస్పిటాలిటీకి చెందిన తన్నీరు గౌతం, తన్నీరు పద్మజారావు, బోయినపల్లి వెంకటేశ్వరరావు, గోని రాజ్‌కుమార్‌గౌడ్, గారపాటి నాగరవి, జంపన ప్రభావతిలతో పాటు మొత్తం 8మందిపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు నమోదైన వారిలో మాజీ మంత్రి హరీష్‌రావు సోదరుడు, సోదరుడి భార్య, మేనమామలు ఉన్నట్లు తెలుస్తుంది. ఈమేరకు మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కేంద్ర సర్వీసులకు నిజామాబాద్ పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ సింగన్వార్
### డిచ్‌పల్లి టిఎస్‌ఎస్‌పి కమాండెంట్ బదలీ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** నిజామాబాద్ పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ సింగన్వార్ కేంద్ర సర్వీసుల్లో భాగంగా సర్దార్ వల్లభ భాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమిలో అసిస్టంట్‌గా బదిలీ అయ్యారు. పోలీసు అకాడమిలో ఆయన ఐదేళ్లపాటు పనిచేస్తారు. సింగన్వార్ 2012 బ్యాచ్ అధికారి. కాగా ఆయన సతీమణి డిచ్‌పల్లి స్పెషల్ పోలీసు కమాండెంట్‌గా వున్న రోహిణి ప్రియదర్శిని కూడా బదిలీ అయ్యారు. రోహిణి ప్రియదర్శిని కూడా 2012 బ్యాచ్ అధికారి. ఆమెను డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా నిజామాబాద్ పోలీసు కమిషనర్‌గా ఇంకా ఎవరినీ నియమించలేదు.



గాంధీనగర్‌లో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ముఠా గోపాల్, స్థానిక కార్పొరేటర్ పావనీ వినయకుమార్‌తో కలిసి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

## ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి
### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉద్యోగుల జెఎసి విఙ్ఞప్తి
### 21లోగా పరిష్కరించాలి.. లేకపోతే 22న భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి విఙ్ఞప్తి చేసింది. సీఎస్‌తోపాటు ముఖ్యమంత్రి కార్యదర్శి శేషాద్రికి కూడా వినతిపత్రం ఇచ్చినట్టు జేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై ఈ నెల 21లోపుగాన ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే.. ఉద్యోగుల ఒత్తిడి మేరకు ఈ నెల 22న భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని జేఏసీ నాయకులు సీఎస్‌కి తెలిపారు. తెలంగాణలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల్లో కొన్నిటిని తీర్చినందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నట్టు తెలిపారు. అయితే రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటైతే పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను, పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని .. పీఆర్‌సీ ఏర్పాటు చేసి మెరుగైన ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీ అమలుచేస్తామని అలాగే ఉద్యోగ, పెన్షనర్లందరికీ హెల్త్‌కార్డులను మంజూరు చేస్తామని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేస్తామని చెప్పారని జేఏసీ నాయకులు తెలిపారు. వాటితోపాటు 317 జీవోలో జరిగిన అనేక తప్పులను సవరించి ఉద్యోగులందరికీ న్యాయం చేసేట్టుగా అనే ఉద్యోగ అనుకూల విధానాలను చేపడతామని చేయడంతో యావత్ తెలంగాణ ఉద్యోగవర్గం కొత్త ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో మద్ధతుగా నిలవడం జరిగిందని తెలిపారు. ఈ నెల 21 వరకు సమస్యల పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని.. లేకపోతే ఈ నెల 22న భవిష్యత్ కార్యాచరణను ప్రకటిద్దామని జేఏసీ సంఘాలు అభిప్రాయపడుతున్నాయని.. అందుకే ప్రభుత్వానికి విఙ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు.

## మూసీపై ప్రతిపక్షాలది నీచరాజకీయం:
### మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** మూసీ నది ప్రక్షాళనపై ప్రతిపక్ష బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు నీచ రాజకీయాలు చేస్తున్నాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా విమర్శించారు. మూసీ పక్కన నివసించే ఏ ఒక్క పేదవానికీ అన్యాయం జరుగకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా చెరువులు, నదులను కాపాడే బాధ్యత ప్రజలందరిపై ఉందని స్పష్టం చేశారు. 2016లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీ రివర్ డెవలప్‌మెంట్ బోర్డు జీఓ ఎంఎస్ 7ను తీసుకువచ్చిందనీ, మూసీ రివర్ బౌండరీస్‌ను సైతం గత ప్రభుత్వమే నిర్ణయించిందని గుర్తు చేశారు. మూసీ ప్రాజెక్టు పునరుజ్జీవ కార్యాచరణలో భాగంగా నిర్వాసితుల కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఆర్ఆర్ ప్యాకేజి ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. గత ప్రభుత్వం మూసీ శుద్ధీకరణకు సంబంధించి ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందనీ, దానికి డైరెక్షన్స్ మినెట్స్ కూడా ఇచ్చి ఇప్పుడు దానినే రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. మూసీని కాపాడు కోవడం ఒక్క రోజులో సాధ్యమయ్యే పని కాదనీ, ఈ ప్రాజెక్టు కొత్తది కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం కారణంగా 14 గ్రామాలు మల్లన్నసాగర్‌లో మునిగిపోయాయనీ, భూ నిర్వాసితులకు ఏం న్యాయం చేశారని ప్రశ్నించారు. మీరు తెచ్చిన రెండు భూ సేకరణ చట్టాలను హైకోర్టు కొట్టివేసిందనీ, భూ నిర్వాసితుల పోరాటంపై పోలీసులతో జులుం, లాఠీ చార్జీలు చేయించింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని నిలదీశారు. మూసీ ప్రక్షాళనపై ప్రతిపక్షాల మాటలను పూర్తిగా ఖండిస్తున్నామనీ, గాలి మాటలు, అబద్ధపు ఆరోపణలు ఇవి కాదు రాజకీయమంటే అని స్పష్టం చేశారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రియల్ ఎస్టేట్ ఎలా సాగిందో ప్రజలకు తెలుసనీ, కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి రుణాలు ఎలా తీసుకున్నారో ప్రజలందరికీ పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన కార్యక్ర మంలో భాగంగా నిర్వాసితులయ్యే అందరినీ ఆదుకుంటామనీ, ఆ కుటుంబాల్లో అభద్రత ఉండకూడదనీ, దానికి మేము బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు బురద రాజకీయాలు చేయడం ఇకనైనా మానుకోవాలనీ, ప్రజలు అన్ని విషయాలు ఆలోచిస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ్మా స్పష్టం చేశారు.

## మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇళ్లను కూల్చడం అన్యాయం
### కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 18, ప్రభాతవార్త:** మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను కూల్చడం న్యాయం కాదని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీనగర్ డివిజన్‌లో రూ.50లక్షలతో స్థానిక హరిత అపార్ట్‌మెంట్ లేన్, వాల్మీకినగర్ ప్రాంతాల్లో అండర్‌గ్రౌడ్ వాటర్‌కు సంబంధించి నిర్మాణ పనులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్‌తో కలిసి కేంద్ర మంత్రి ప్రారంభించి ప్రసంగించారు. మూసీపరీవాహక ప్రాంతాల్లో ముప్పై నుంచి నలభై యేళ్లుగా నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేయవద్దని, ఈ ప్రాజెక్టు పునరుజ్జీవన చర్యలను తాము వ్యతిరేకించడం లేదని, నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించి అభివృద్ధి చేయాలన్నారు. హైదరాబాద్ నగరంలో అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గాలేని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ వ్యవస్థ లేని కారణంగా అనేక ప్రాంతాల్లో మంచినీటి పైప్‌లైన్‌లలో మురుగునీరు కలవడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారని, వర్షాకాలంలో నీటమునిగి అనేక ఇబ్బందులు ఎదురవుయతున్నాయన్నారు. ప్రస్తుతం ముప్పై శాతం జనాభా హైదరాబాద్‌లో నివాసముంటున్నారని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నగరంలో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కోసం నిధుల కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించడంతో పాటు, పైప్‌లైన్‌లను మెరుగుపరిచే విధంగా ప్రతిపాదనలు పంపే ప్రయత్నం ప్రభుత్వం చేయాలన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రులకు పోలీస్ భద్రత
### ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బందిపై దాడుల నియంత్రణకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లోని సిసి కెమెరాలను స్థానిక పోలీస్ స్టేషన్లకు అనుసంధానించనుంది. భద్రతపై 24 గంటలూ పర్యవేక్షణ చేయడంతో పాటు ప్రధాన గేట్ల వద్ద స్క్రీనింగ్, చెకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయనుంది. ప్రైవేట్ ఆసుపత్రుల మాదిరిగానే రోగుల బంధువులకు విజిటర్స్ పాస్‌లను అందించనుంది. వైద్యుల రక్షణకు కమిటీలను సైతం ఏర్పాటు చేయనుంది.

## బిసి కులగణనకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలి
### కిషన్‌రెడ్డి, కూనంనేని, కోదండరామ్‌కు బిసి సంక్షేమం విఙ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరగబోయే సమగ్ర కులగణనకి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని బీసీ సంక్షేమం సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని బీసీ కులాల లెక్కలు తేలడానికి తమ వంతుగా బీసీలకి రాజకీయ పార్టీలు అండగా నిలవాలని కోరుతూ శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులకి సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో వినతిపత్రాలు ఇచ్చారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్‌రెడ్డి, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్‌ని కలిసి విఙ్ఞప్తి చేసినట్టు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో సమగ్ర కులగణను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో 18ని జారీ చేసిందని తెలిపారు.

దీంతో ఇప్పటికే కులగణన ప్రక్రియను ప్రారంభించిందని గుర్తు చేశారు. ఇంటింటి సర్వే నిర్వహించి చారిత్రాత్మకంగా సమగ్ర కులగణన నిర్వహిస్తున్నందున ఈ కులగణన విజయవంతం కావడానికి ఎలాంటి విభేదాలకు, వివాదాలకు తావు లేకుండా కులగణన సవ్యంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు మద్ధతు పలకాలని విఙ్ఞప్తి చేశారు. సమగ్రకులగణన అంశంపై ఈ నెల 20న సోమాజీగూడప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష పార్టీల సమావేశానికి హాజరు కావాలని కోరినట్టు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## నిల్వ చికెన్‌కు కలరింగ్.. తిన్నారంటే రోగాలు ఖాయం
### బాలయ్య చికెన్ సెంటర్లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు
### గుర్తించిన 700 కిలోల కుళ్లిన మాంసం.. చికెన్ సెంటర్ సీజ్



బేగంపేట ప్రకాశంనగర్‌లో బాలయ్య చికెన్ సెంటర్‌లో తనిఖీలు చేస్తున్న అధికారులు

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 18, ప్రభాతవార్త:** బేగంపేట ప్రకాశం నగర్‌లో నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫుడ్‌సేఫ్టీ అధికారులు బాలయ్య చికెన్ సెంటర్లో నిర్వహించిన తనిఖీలలో విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. అక్కడ కుప్పలు కుప్పలుగా ఉన్న కుళ్లిన చికెన్‌ను చూసి అధికారులు షాక్ తిన్నారు. కెమికల్స్ పూసి మద్యం దుకాణాలు, బార్లు, హోటళ్లకు సరఫరా చేస్తున్నారన్న విషయం వారిని విస్మ యానికి గురి చేసింది. 700కేజీల కుళ్లిన చికెన్‌ను అధికారులు సీజ్ చేసారు. కుళ్లిన చికెన్‌ను కెమికల్స్ కలిపి అమ్మ కాలు సాగిస్తున్నట్లు గుర్తించారు. యాజమాన్యం పై కేసులు నమోదు చేసారు. నిల్వ ఉంచిన కోళ్ల వివిధ భాగాలను నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచి విక్ర యిస్తున్నట్లు వారు తనిఖీల్లో గుర్తించారు. గత కొన్నే ళ్లుగా ఇక్కడ గోదాం ఏర్పాటు చేసుకుని కొవ్వు, కాళ్లు, ఎము కలను రిఫ్రిజిరేటర్‌లో నిల్వ ఉంచినట్లు తెలిపారు. నిల్వ ఉంచిన చికెను వీరు మద్యం దుకాణాలు, బార్లు, హోటళ్లకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. కోడిలోని వ్యర్ధ పదార్థాలను ఎక్కువ కాలం నిల్వ ఉంచి అమ్మడం వల్ల ఇది తిన్న ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు చాలా ఎక్కువ ఉన్నట్లు వారు పేర్కొన్నారు. గత ఆరు నెలల నుంచి చికెన్ లోని వ్యర్థ పదార్థాలను విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఫ్రిజ్ నుంచి తీవ్రమైన దుర్వాసన వస్తుందని వారు తెలియజేసారు.

**అంతా కల్తీమయమేనా?**

ఇటీవల కాలంలో హోటళ్లలో తిండి తినాలంటేనే ప్రజలు జంకుతు న్నారు. అది హోటలైనా, షవర్మా అమ్మే షాప్ అయినా, రోడ్డు పక్కన ఉండే చికెన్ పకోడి బండి అయినా ఏదైనా రంగుల మాటున అనారోగ్యం పొంచి ఉండి ఆస్పత్రి పాల్జేస్తుండటంతో ఎక్కడ నాణ్యమైన ఆహారం దొరుకుతుందో అర్థం కాని పరిస్థితిలో ప్రజలు ఆందోళణ చెందుతున్నారు. కారణం ఎప్పుడో తెచ్చిన మాంసాన్ని వండటం లేదా వండిన దాన్నే వేడి చేసి విక్రయించడం, దీంతో ప్రజలు ప్రజలు కాస్త సమయం తీసుకుని ఓపిక తెచ్చుకుని ఆరోగ్యంగా ఉండాలంటే ఇంటి వంటే మేలనిభావించి వండుకునే తినేందుకే మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికైనా ఇలాంటి వారి సమాచారం తెల్సిన వారు సంబంధిత శాఖాధికారులకు తెలియ జేయాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## పెసర్ల కొనుగోలుకు మార్క్‌ఫెడ్ నిరాకరణ

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలతో తడిసిపోయిన పెసర్లను కొనుగోలు చేసేందుకు మార్క్‌ఫెడ్ నిరాకరిస్తోంది. నాఫెడ్ నిబంధనలు ప్రకారం తడిసిన పెసలను కొనుగోలు చేయడం జరగ దని మార్క్‌ఫెడ్ అధికారులు తేల్చిచెబుతున్నారు. దీంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. నిబంధనల ప్రకారం పెసర్లలో తేమ శాతం 12 కంటే మించితే వాటిని కొనుగోలు చేయలేమని అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 64 వేల ఎకరాల్లో పెసరను సాగైంది. తద్వారా 17,800 టన్నుల మేర దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలోని అత్యధికంగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం, మహ బూబాబాద్, కామారెడ్డి తదితర జిల్లాల్లో అత్యధికంగా రైతులు పెసర్లను సాగు చేశారు.

## రౌడీషీటర్ చోటాఖైసర్ దంపతుల ఆస్తులు జప్తు చేసిన ఇడి

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** జంటనగరాలతోపాటు శివా ర్లలో పలు హత్యలతో పాటు దోపిడీలు, బలవంతపు సెటిల్మెంట్లు, వసూళ్లకు సంబంధించి ప దుల సంఖ్య లో కేసుల్లో నిందితుడుగా వున్న రౌడీషీటర్ చోటా ఖౌసర్ అలియాస్ ఖైసర్ పహిల్వాల్ అతని భార్య సహిదా బేగంకు సంబంధించిన కోటీ ఎనిమిది లక్షలరూపాయల ఆస్తులను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జప్తు చేసింది. పశ్చిమ మండల పరిధిలోని హబీబ్‌నగర్ పోలీసు స్టేషన్‌లో చోటా ఖైసర్‌పై రౌ డీషీట్ నమోదు అయివుంది. పలు కేసుల్లో ఇతనికి జైలు శిక్ష కూడా పడింది. ఇతను సొంతంగా ఒక రౌడీ గ్యాంగ్‌ను నడుపుతున్నాడని పోలీసులు చెబుతున్నారు. ఇత ని ముఠాకు ప్రత్యర్థి ముఠాలతో పలుమార్లు గొడవలు జరగగా ఇందులో రెండు వర్గాల తరపున పలువురు రౌడీలు హత్యకు గురయ్యారు. ఇక ఖైసర్‌పైనా పలు మార్లు హత్యాయత్నం జరిగాయి. కాగా చోటా ఖైసర్ అక్రమంగా సంపాదించిన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. హైదరాబాద్‌లో ఓ రౌడీషీటర్‌కు సంబంధించిన ఆస్తులను ఈడీ జప్తు చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

# బందీలందరినీ విడుదల చేస్తే యుద్ధం రేపే ముగిస్తాం

## ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు



**టెల్ అవీవ్, అక్టోబరు 18:** హమాస్ కొత్తచీఫ్ యాహ్యాసిన్వర్ హతం అయిన సమాచారం తెలిసిన వెంటనే ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ బందీలుగా ఉన్నతమ పౌరులను విడిచిపెడితే యుద్ధం నేటితోనే ముగుస్తుందని వ్యాఖ్యలుచేసారు. గాజాలో ప్రజలనుద్దేశించి ప్రసంగించిన బెంజమిన్ హమాస్ తమ పౌరులను బందీలుగా ఉంచిన ఇజ్రాయెల్ వాసులను విడిచిపెడితే రేపటినుంచే యుద్ధం ముగుస్తుందని వెల్లడించారు. యాహ్యా సిన్వర చనిపోయాడు. రఫాలో మా సాహస సైనికులు ఆతడిని మట్టుబెట్టారు. అయితే గాజా యుద్ధానికి ఇదేమీ ముగింపు కాదు. ముగింపునకు ఒక శుభసూచకం మాత్రమేనని నెతన్యాహు అన్నారు. గాజా ప్రజలకు తాను ఒక్కటే చెపుతున్నానని, హమాస్ తన ఆయుధాలు వీడి, తమ బందీలో ఉన్న మా దేశపౌరులను విడిచిపెడితే యుద్ధం పరిసమాప్తం అవుతుందని అన్నారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్‌కు చెందిన తమ శిక్షణలో ఉన్న సైనికులు సిన్వర్‌తోపాటు మరో ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారని అన్నారు. గాజాలో ప్రస్తుతం తమదేశానికి చెందిన 101 మందిని బందీలుగా పట్టుకుందని, వీరిలో 23మందిని వివిధ దేశాలకు చెందినవారు కూడా ఉన్నారని ఆయన తెలిపారు. గాజాలో ఉన్న మొత్తం బందీలు 23 దేశాలకు చెందినవారని, ఇజ్రాయెల్ పౌరసత్వం ఉన్నవారని, అయితే ఇతర దేశాలకు చెందినవారున్నారు. వారందరికి విముక్తికల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని చెపుతూ ఇజ్రాయెల్ ఇపుడు వారి భద్రతకు పూర్తి హామీ ఇస్తుందని తెలిపారు. ఇజ్రాయెల్‌ను బందీలుగా ఉంచుకున్నవారు మాటవినకపోతే బందీలకు న్యాయంజరుగుతుందని, ఇటు ఉగ్రవాదులకు కూడా సరైన జవాబు లభిస్తుందన్నారు. మా దేశస్తులకు ఎవరు హాని కలిగించినా ఇజ్రాయెల్ వారిని వెంటాడి వేటాడుతుందని హెచ్చరించారు. ఈదేశ ప్రజలు గుర్తుంచుకోవాల్సి న అంశం ఏమిటంటే ఇపుడు మీ కళ్లముందే ఇరాన్ పెంచిపోషించిన ఉగ్రవాదం నేలకొరుగుతున్నదని ఆయన స్పష్టం చేసారు. నస్రల్లా వెళ్లిపోయాడని, ఆతడి డిప్యూటీ మెహసేన్ కూడా వెళ్లాడని, హనియే కూడా అదే పరిస్థితిని, డెయిఫ్‌కు అదే గతి పట్టిందని, ఇపుడు సిన్వర్ కూడా వెళ్లిపోయాడని గుర్తుచేసారు. ఇరాన్ ప్రాంతంలో తమ సొంత ప్రజలపైనే ఆదేశం ఉగ్రవాదం బనాయిస్తోందని, ఇరాక్, సిరియా, లెబనాన్, యెమెన్ దేశాల్లో కూడాఉగ్రవాదం చివరికి వస్తుందని తెలిపారు. గత ఏడాది అక్టోబరు 7వ తేదీన హమాస్ గాజా స్ట్రిప్‌వైపునుంచి దూసుకువచ్చి సుమారు 2500 మంది ఉగ్రవాదులు ఇజ్రాయెల్ పౌరులను ఊచకోత కోసారు.

1200 మందిని హతమార్చి 250 మంది 30 దేశాలకు చెందినవారిని బం దీలుగా పట్టుకున్నారు. అయితే తదనంతరం చేపట్టిన ఇజ్రాయెల్ మారణకాండలో దాదాపు 40వేలమందికి పైగా పాలస్తీనా, గాజాస్ట్రిప్ పౌరు లు మరణించారు. లక్షలాది మందిపౌరులు ఇతర దేశాలకు పరారయ్యారు. ఐక్యరాజ్యసమితి ఇతర పెద్దదేశాలు కాల్పులు విరమణ పాటించాలని చేసిన విజ్ఞప్తులను కూడాఇజ్రాయెల్ ఖాతరు చేయలేదు.



## యాహ్యా సిన్వర్ సోదరుడి కోసం ఇజ్రాయెల్ వేట

**జెరూసలేం, అక్టోబరు 18:** పశ్చిమాసియా నిప్పుల కొలిమిలా మారింది. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌ను ఐడిఎఫ్ మట్టుపెట్టడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ తరుణంలో ఇపుడు ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) దృష్టి ఆతడి సోదరుడిపై పడింది. సిన్వర్ సోదరుడు మహమ్మద్, ఇతర హమాస్ సైనిక కమాండర్ల జాడ కోసం గాలిస్తున్నామని ఐడిఎఫ్ వెల్లడించింది. మరోవైపు, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా తాము జరుపుతోన్న పోరాటం తీవ్రతరం అవుతుందని హెజ్‌బొల్లా గ్రూప్ ప్రకటించింది. ఇరాన్ కూడ ఇదే విధంగా స్పందించింది. తమ ప్రతిఘటన బలోపేతం అవుతుందని ఐక్యరాజ్య సమితికి ఇరాన్ మిషన్ తెలిపింది. ఆక్రమణ, శత్రుత్వ ధోరణి ఉన్నంతకాలం ప్రతిఘటన కొనసాగుతుందని, అమరులను పూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తామని పేర్కొంది. ఇదిలా ఉంటే.. హమాస్ అధినేత మరణం తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. హమాస్ ఆయుధాలను వదలి.. తమ బందీలను తిరిగి పంపిస్తే ఈ యుద్ధం రేపే ముగుస్తుందని పేర్కొన్నారు. ఆదేవిధంగా తమ పౌరులను వదలిన హమాస్ తీవ్రవాదులకు వారు బయటకు వచ్చి జీవించేలా అవకాశం కల్పిస్తామన్నారు. లేదంటే వేటాడి మరీ హతమారుస్తామని హెచ్చరించారు. 'బందీల కుటుంబాలకు నేను చెప్పేది ఒక్కటే. యుద్ధంలో ఇది ముఖ్యమైన ఘట్టం. మీవారు మీ ఇంటికి చేరుకునే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది' అని వెల్లడించారు.



## కూటమిలో మళ్లీ అగ్గి రాజేసిన సంజయ్‌రౌత్

**ముంబయి, అక్టోబరు 18:** మహారాష్ట్రకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత రాజకీయ పార్టీల్లో సందడి పెరిగింది. అటు అధికారంలోని మహాయుతి, ప్రతిపక్షంలోని మహావికాస్ అగాది (ఎంవిఎ) కూటముల్లో నాయకులు ఎవరికి వారు సీట్లకోసం తమతమ పైరవీలు ప్రారంభించారు. ఈసందర్భంగా శివసేన థాకరే ఆసక్తికరమైన వ్యాఖ్యలుచేసారు. కూటమిలో ముఖ్య నాయకులు అయిన శరద్‌పవార్‌తో భేటీ అనంతరం మాట్లాడుతూ తామేమీ సీట్ల పంపకాలపై చర్చలు జరపలేదని, కాంగ్రెస్ చీఫ్ నానా పాటోల్‌తో సీట్లపంపకాలకు సంబంధించి ఎలాంటి చర్చలు కూడా జరపలేదని స్పష్టంచేసారు. అయితే మూడు పార్టీల అధినేతల భేటీలో మొత్తం 288 అసెంబ్లీ సీట్లకు సంబంధించి 260 స్థానాల్లో ఏకాభిప్రాయం కుదిరిందని థాకరే చెప్పారు. అయితే థాకరే వర్గం శివసేన నాయకుడు ఎంపిసంజయ్‌రౌత్ మాట్లాడుతూ మిత్రపక్షాలు కేవం 200 సీట్లవరకే అంగీకరించాయని చెపుతూ కాంగ్రెస్ చీఫ్ నానాపాటోల్‌పై చురకలు వేసారు. మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని ఛలోక్తులు విసిరారు. సంజయ్‌రౌత్ వ్యాఖ్యలతో ఇపుడు కూటమిలో మళ్లీ అగ్గిరాజేసినట్లయింది. ఇప్పటికే శివసేన పార్టీ పత్రిక సామ్నాలో తనదైనశైలి సంపాదకీయాలు, వ్యాసాలతో రాజకీయ పక్షాలను చీల్చి చెండాడటం రౌత్‌కు అలవాటే. ఇపుడు సీట్ల సర్దుబాటుపరంగా జరిగిన కీలక సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చినట్లు అధినేతలు చెపుతుంటూ సంజయ్‌రౌత్ వ్యాఖ్యలు విభిన్నంగా ఉండటంతో ఎంవిఎ కూటమి నేతలమధ్య మళ్లీ అగ్గిరాజేసినట్లయింది.


# మహారాష్ట్ర ఎన్నికల వేళ చిక్కుల్లో సిఎం కుమారుడు

**ముంబయి, అక్టోబరు 18:** అసెంబ్లీ ఎన్నికల తేదీ దగ్గర పడుతోన్న తరుణంలో మహారాష్ట్రలో రాజకీయాలు వాడివేడిగా మారాయి. ఈ తరుణంలో సిఎం ఏక్‌నాథ్ షిండే కుమారుడు శ్రీకాంత్ షిండేపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిషేదాజ్ఞలున్నా ఉజ్జయిని మహాకాళి ఆలయంలోని గర్భగుడిలోకి ఆయన్ను అనుమతించడంపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దాంతో అధికారులు విచారణకు ఆదేశించారు. శ్రీకాంత్ షిండే మహారాష్ట్ర థానె జిల్లాలోని కల్యాణ్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఆయన గురువారం సాయంత్రం ఈ ఆలయానికి వెళ్లారు. భార్యతో కలిసి గర్భగుడిలోకి వెళ్లి పూజలు చేశారని ఆలయ వర్గాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. సుమారు ఏడాది కాలంగా ఆ ఆలయ గర్భగుడిలోకి ప్రవేశంపై నిషేధం ఉండటంతో ఇది కాస్త విమర్శలకు దారితీసింది. సామాన్యులు గంటలకొద్దీ క్యూలో నిలబడి వేచి చూస్తుంటే నిషేధం ఉన్నా విఐపిలను మాత్రం అనుమతిస్తున్నారు. ఈ వ్యవహారం నిబంధనలకు విరుద్ధం అని కాంగ్రెస్ స్పందించింది. ఉజ్జయిని జిల్లా కలెక్టర్, ఆలయ కమిటీ చైర్మన్ నీరజ్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ మేం ఎవరినీ గర్భగుడిలోకి అనుమతించలేదు. దీనిపై వెంటనే చర్యలకు ఆదేశించాను అని వెల్లడించారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల వేళ ఈ విమర్శలేవీ పనిచేయవని, హర్యానాలో ఇలాగే తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలు ఎలాంటి ఫలితాన్ని ఇచ్చారో అంతా చూశామని శ్రీకాంత్ షిండే వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం మహారాష్ట్రలో ఎన్నికల వాతావరణం నెలకొంది. 288 స్థానాలున్న అసెంబ్లీకి నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. శివసేన, ఎన్సీపి చీలిక తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశవ్యాప్తంగా ఈ రాష్ట్రంపై ఆసక్తి నెలకొంది. అసలైన శివసేన, ఎన్సీపి ఏవో ప్రజలు తేల్చనున్నారు. మొత్తంగా ఆరు పార్టీలు, బిజెపి, శివసేన, ఎన్సీపి, శివసేన, ఎన్సీపి, కాంగ్రెస్‌లకు ఈ ఎన్నికలు అగ్ని పరీక్షే అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# ముడా కార్యాలయంలో ఇడి సోదాలు

## సిఎం బావమరిది ఇల్లు కూడా సోదా



**మైసూరు, అక్టోబరు 18:** మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ముడా స్కాంలో అభియోగాలు ఎదుర్కొంటున్న కర్ణాటకసీఎం సిద్ధరామయ్యతోపాటు ఆ కేసులో సంబంధం ఉన్న మరి కొందరిపై ఈడీ నజర్ పెరిగింది. తాజాగా ముడా కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. సిద్ధరామయ్య, ఆయన సతీమణి పార్వతిలు మరికొందరు కుటుంబసభ్యులు ఈకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈడీ అధికారులు ముడా కమిషనర్ రఘునందన్‌ను కలిసి ప్రశ్నించినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక భూసేకరణ కార్యాలయంలో కూడా సోదాలు, తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ కొన్ని డాక్యుమెంట్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈకేసులో ఈడీ అధికారులు సిబ్బందికి కేంద్ర పారామిలిటరీ దళాలు రక్షణగా వచ్చాయి. మైసూరులోని మరికొన్ని ప్రాంతాల్లో ఈడీ అధికారులు ఏకకాలంలో దాడులుచేసినట్లు సమాచారం. సిద్ధరామయ్య సతీమణి బిఎన్ పార్వతి ముడా పరిధిలోని 14 ప్లాట్లను చేజిక్కించుకున్నారని, అందుకు బదులుగా 3.16 ఎకరాల భూమిని ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి. కేవలం మౌలికవనరుల ప్రాజెక్టులకోసం ఈ బదలాయింపులు చేసినట్లు సమాచారం. అయితే అవినీతి నిరోధక శాఖ అంచనాలప్రకారం ఈ మార్పిడి ఖరీదు మొత్తం 45 కోట్లుగా ఉన్నట్లు అంచనా. కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ ఈకేసుకు సంబంధించి సిద్ధరామయ్యనుప్రాసిక్యూట్‌చేసేందుకు అనుమతులు ఇచ్చారు. అయితే అందుకు బదులుగా సిద్ధరామయ్య తన ప్రాసిక్యూషన్‌ను హైకోర్టులో సవాల్‌చేసారు. అయితే ఈ సవాల్‌కు ఆయన ఊరటరాలేదు. దిగువ కోర్టులో ఆయ నపై అభియోగాలను ఈడీ నమోదు చేసింది. సిద్ధరామయ్య సతీమణి 14 ప్లాట్లను వెనక్కి ఇచ్చేసినా ముడా అధికారులు మాత్రం ఇపుడు సర్దుబాట్లు చేయలేమని లేదా ఈ లావాదేవీని రద్దుచేయడం వీలుకాదని, ఆమెపై విచారణ జరుగుతున్నందున ఇక వీలుపడదని తేల్చిచెప్పారు. ఆమెతోపాటు భర్త సీఎం సిద్ధరామయ్య, ఆమె సోదరుడిపైనా ఈడీ అధికారులు కేసులు నమోదు చేసారు. బిజెపినుంచి సిద్దూ రాజీమానా చేయాల్సిం దేనన్న డిమాండ్లు పెరుగుతున్నప్పటికీ సీఎం వెనకడుగు వేయలేదు. తాను పోరాడటానికే సిద్ధమని, వెనకడుగు వేసేప్రశ్నేలేదని తేల్చి చెప్పారు. ఇపుడు తాజాగా సిద్ధరామయ్య బావమరిది ఇళ్లు, కార్యాలయాలను కూడా తనిఖీలు చేయడంతో ఈ కేసుకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది.

# వీడ్కోలు సభలో అవినీతి విమర్శలు

## మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన జిల్లా అదనపు మేజిస్ట్రేట్



**తిరువనంతపురం, అక్టోబరు 18:** అదనపు జిల్లా కలెక్టర్‌ను ఆత్మహత్యకు పురిగొలిపే విధంగా వ్యాఖ్యలుచేసినందుకుగాను సీపిఎం నాయకురాలిపై కేరళలోకేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఆమెను పార్టీనుంచి కూడా తొలగించారు. వామపక్ష పార్టీ అధికారంలో ఉన్న కేరళలో కన్నూర్ అదనపు జిల్లామేజిస్ట్రేట్ నవీన్ బాబు మరికొన్ని నెలల్లో పదవీవిరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సొంతజిల్లా పతనంతిట్టకు ఆయన బదలీ అయ్యారు. అక్టోబరు 14వ తేదీ వీడ్కోలు కార్యక్రమం ఏర్పా టయింది. ఎలాంటి ఆహ్వానం లేకపోయినా కన్నూర్ జిల్లా పంచాయతీ అద్యక్షురాలయిన పిపి దివ్య, ఎడిఎం నవీన్‌బాబు వీడ్కోలు కార్యక్రమానికి హాజరైంది. ఈ సందర్భంగా ఆయపై అవినీతి ఆరోపణలుచేసింది. చెంగలైలో పెట్రోలు బంక్‌కు అనుమతి ఇవ్వకుండా చాలా నెలలు ఆయన జాప్యం చేసినట్లు విమర్శించింది. ఈ ఆరోపణలపై నవీన్‌బాబు మనస్తాపం చెంది ఆయన క్వార్టర్‌లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. నవీన్‌బాబును ఆత్మహత్యకు పురిగొలిపారని దివ్యపై ఆరోపణలు వచ్చాయి. ఆమెపై కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని కేరళలోని ప్రతిపక్షాలు కాంగ్రెస్, బిజెపిలు డిమాండ్‌చేసాయి. ఈ నెల 17న దివ్యపై పోలీసులు కేసు నమోదుచేసారు. ఈ క్రమంలోనే సిపిఎం చర్యలు చేపట్టింది. పార్టీ పదవి నుంచి దివ్యను తొలగించినట్లు గురువారం ప్రకటించింది.

కన్నూర్ ఝిల్లా పంచాయతీ అధ్యక్షురాలి బాధ్యతలను న్యాయవాది కెకె రత్నకుమారికి అప్పగించింది. ఎడిఎం నవీన్ మరణంపట్ల దివ్యకూడా సంతాపం వ్యక్తం చేసింది. ఆయన కుటుంబసభ్యులకు సాను భూతిని తెలిపింది కేవలం మంచి ఉద్దేశ్యంతోనే అవినీతిపై వ్యాఖ్యలు చేసినట్లు తెలిపింది. పోలీస్ దర్యాప్తునకు సహకరిస్తానని, న్యాయపరమైన మార్గాల ద్వారా తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటానని తెలిపింది, పోలీస్ దర్యాప్తు నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవాల్సి న అవసరం వచ్చిందని అందుకే ఆ పదవికి రాజీనామా చేసినట్లు దివ్య వెల్లడించింది.

## ప్రాణాలతో ఉండాలంటే రూ. 5 కోట్లు ఇవ్వు

### బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు బెదరింపులు



**ముంబయి, అక్టోబరు 18:** బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు మరోసారి బెదిరింపులు వచ్చాయి. లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్‌తో ఉన్న వైరానికి ముగింపు పలకాలంటే రూ.5 కోట్లు ఇవ్వాలంటూ ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. ముంబయి ట్రాఫిక్ పోలీసుల వాట్సాప్ నంబర్‌కు ఈ మెసేజ్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. గురువారం రాత్రి ముంబయి ట్రాఫిక్ పోలీసులకు ఈ మెసేజ్ వచ్చింది. ఈ బెదిరింపులను తేలిగ్గా తీసుకోవద్దు. సల్మాన్‌ఖాన్ ప్రాణాలతో ఉండాలన్నా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో శత్రుత్వాన్ని ముగించుకోవాలన్నా ఆయన రూ.5 కోట్లు చెల్లించాలి. ఈ డబ్బులు ఇవ్వకపోతే మాజీ ఎమ్మెల్యే సిద్దికీ కంటే ఆయన దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అని దుండగులు అందులో బెదిరించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని, మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై విచారణ జరుపుతున్నామని ముంబయి పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో బాంద్రాలోని ఆయన నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా సల్మాన్‌ఖాన్‌కు ఇలా బెదిరింపులు రావడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ పలుమార్లు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి ఆయనకు బెదిరింపులు వచ్చాయి. ఈ యేడాది ఏప్రిల్‌లో సల్మాన్ నివాసం ఉంటున్న బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్‌మెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఇక అంతకుముందు పన్వేల్ ఫామ్‌హౌస్‌లోకి చొరబడేందుకు కొందరు ప్రయత్నించడం అప్పట్లో కలకలంరేపింది. నటుడి ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో గతేడాది మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనకు భద్రతను పెంచింది. ఇదిలా ఉండగా సల్మాన్‌ఖాన్ స్నేహితుడు, ఎన్సీపి నేత బాబా సిద్దిఖీ గత వారం దారుణహత్యకు గురైన సంగతి తెలిసిందే. ముంబయిలోని బాంద్రాలో తన కుమారుడి కార్యాలయంలో ఉండగా ముగ్గురు దుండగులు సిద్దిఖీపై మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. వెంటనే ఆయన్ను లీలావతి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ హత్య తామే చేసినట్లు బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది.

## ప్రపంచ ఆర్థికవ్యవస్థలో మెరుగైన భారత్ వృద్ధి రేటు

### ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా



**న్యూయార్క్, అక్టోబరు 18:** ప్రపంచ ఆర్థికవ్యవస్థలో భారత్ పాత్ర గురించి ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా కీలకమైన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో భారతదేశ వృద్ధి రేటు పెరగటంలో దేశీయ మార్కెట్లు కీలకమైన పాత్ర పోషించాయని, ఆరోగ్యకరమైన వాతావరణానికి ఇది గుర్తు అని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయ వార్షిక సమావేశానికి సంబంధించిన కార్యక్రమంలో అజయ్ బంగా ఈ విధంగా వ్యాఖ్యానించారు. దేశ ప్రజల జీవన నాణ్యత, స్వచ్ఛమైన గాలి, నీటి లభ్యత గురించి భారత్ చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఆ అంశాల గురించి భారత్ మరెన్నో ప్రాజెక్టులు రూపకల్పన చేయాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆర్థికవృద్ధిలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాల్సి న ఆవశ్యకత ఉందని, దేశాల సుస్థిర అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు తోడ్పాటునందిస్తుందన్నారు.

## బెంగళూరు పోస్టాఫీస్‌లో రూ.21 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం



**బెంగళూరు, అక్టోబరు 18:** బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు పెద్ద మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని ఫారిన్ పోస్ట్ ఆఫీస్ వద్ద చేపట్టిన తనిఖీల్లో రూ.21 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బెంగుళూరులోని ఫారిన్ పోస్ట్ ఆఫీస్ వద్ద నార్కోటిక్స్ కంట్రోల్ యూనిట్ కస్టమ్స్ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలో దాదాపు 606 డ్రగ్స్ పార్సిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వీటిని అమెరికా, బెల్జియం, యుకె, థాయ్‌లాండ్, నెదర్లాండ్స్ వంటి దేశాల నుంచి అక్రమంగా రవాణా చేస్తు న్నట్లుగా గుర్తించామన్నారు. స్వాధీనం చేసు కున్న డ్రగ్స్‌లో హైడ్రో గంజాయి, ఎల్ఎస్‌డి, ఎండిఎంఎ క్రిస్టల్ తదితర మత్తు పదార్థాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. వీటిని బెంగళూరులో అధిక ధరలకు విక్రయించేందుకు నిందితులు ఇండియన్ పోస్టల్ సర్వీస్ ద్వారా దిగుమతి చేసుకున్నట్లు దర్యాప్తులో తేలిందని క్రైమ్ బ్రాంచ్ పోలీసులు వెల్లడించారు. తదుపరి విచారణ కొనసాగుతుందన్నారు.

## ప్రముఖ బెంగాలీ నటుడు దేవరాజ్‌రాయ్ కన్నుమూత

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ప్రముఖ వృద్ధతరం నటుల్లో ఒకరయిన బెంగాలి నటుడు వార్తా చదువరి దేబ్‌రాజ్‌రాయ్ కన్నుమూసారు. ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూనే అన్ని అవయవాలు చికిత్సకు అనుకూలించకపోవడంతో బహుళ అవయవాల వైఫల్యంతో చనిపోయినట్లు ఆసుపత్రి ప్రకటించింది. ఆయన వయసు 69 యేళ్లు.



రెండు నెలల క్రితమే దేవ్ రాజ్‌కు సెరిబ్రల్ అటాక్ వచ్చింది. అలాగే మూత్రపిం డాల సంబంధిత సమస్యలతో కూడా బాధ పడుతున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఆయన భార్య అనూరాధారాయ్ కూడా ప్రముఖ బెంగాలీ నటి ఆమె కూడా వార్తా చదువరి (న్యూస్‌రీడర్)గానే కొనసాగారు. 1970ప్రాంతంలో ప్రముఖ చలనచిత్ర దర్శకనిర్మాత సత్యజిత్ రాయ్ తీసిన ప్రతిద్వంది నుంచి ఆయన ప్రము ఖనటుడిగా మారిపో యారు. అలాగే ఆ మరు సటి ఏడాదే మృణాల్‌సేన్ తీసిన కలకత్తా 71లో కూడా నటించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బెంగాల్ చిత్రపరిశ్రమ ఒకఅపురూప నటుడిని కోల్పోయిందని సంతాపం ప్రకటించారు.

# మూత్రంపోసి చపాతీలు చేస్తున్న వంటమనిషి

## యజమానుల ఫిర్యాదుతో అరెస్టు చేసిన పోలీసులు

**ఘజియాబాద్, అక్టోబరు 18:** ఇంట్లో వంట మనిషిగా చేరిన మహిళ తన ఇంటి యజమానులు తనను వేధిస్తున్నారన్న కక్షతో ప్రతినిత్యం తయారుచేసే చపాతిల పిండిలో తన మూత్రాన్ని కలిపి ముద్దచేసి ఆపై చపాతీలను చేసి ఇస్తున్నట్లు తేలింది. షాకింగ్ వివరాలు తెలుసుకున్న ఆ ఇంటిసభ్యులు మొత్తం ఇపుడు ఆసుపత్రి పాలయ్యారు. 32 ఏళ్ల రీనా స్థానిక రెసిడెన్షియల్ సొసైటీలోని ఒక వ్యాపారవేత్త ఇంట్లో ఎనిమిదేళ్లుగా వంటమనిషిగా చేస్తోంది. అయితే ఇన్నేళ్ళుగా ఆమెచేస్తున్న ఈ అసహ్యకరమైన పనిని ఆ కుటుంబం గుర్తించలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన నితిన్ గుప్తా భార్య రూపమ్ గుప్తాకు అనుమానం వచ్చింది. కుటుంబసభ్యులు అందరూ ఒకేలా కాలేయ సమస్యలతో బాధపడుతుండటంతో వారి అనుమానాలు మరింత బలపడ్డాయి. వారి అనుమానం పనిమనిషిపై పడింది. దీంతో ఇంట్లో ఏంజరుగుతుందో తెలుసుకునేందుకు కిచెన్‌లో రహస్యంగా కెమేరాలనేర్పాటుచేసారు. ఆ తర్వాత ఫుటేజి పరిశీలించగా వారి కళ్లు బైర్లు కమ్మాయి. అందరూ ఆశ్చర్యపోయారు. రోటీలు తయారుచేసేందుకు పిండిలో మూత్రం కలపడం చూపి షాకయ్యారు. దీనితో ఈ విడియోను తీసుకెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసారు. తొలుత ఈ ఆరోపణలను నిందితురాలు రీనా ఖండించింది. విడియో చూపించాక నేరాన్ని అంగీకరించింది. అరెస్టుచేసిన తర్వాత ఆమెను ప్రశ్నించగా షాకింగ్ విషయాలను వెల్లడించింది. చిన్నచిన్న విషయాలకు కూడా తనను తిడుతున్నారని, ప్రతీకారం తీర్చుకోడానికే తానీపని చేసినట్లు ఆమె పోలీసులకు వెల్లడించడంతో ఇంటి యజమానులు మొత్తం ఇపుడు ఆసుపత్రిపాలయ్యారు. పదేపదే కాలేయ సమస్యలతో సతమతం అవుతున్నా తగ్గడంలేదు. దీనితో వైద్యులు కూడా ఇంట్లో సిసికెమేరాలు పెట్టాలని సూచించారు. చపాతీల పిండిని తీసుకుని ఆ తర్వాత వంటపాత్రల్లో మూత్రంపోసి ఆ కలుషిత ద్రావకంతోనే చపాతీలు తయారు చేస్తున్నట్లు తేలింది.



# జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్డీయే సీట్ల సర్దుబాటు

**రాంచి, అక్టోబరు 18:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్డీయే పక్షాలు సీట్లు సర్దుబాటుపై ఏకాభిప్రాయం కుదిరింది. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో అస్సాం సీఎం, జార్ఖండ్ ఇన్‌ఛార్జి హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ ఎజెఎస్‌యు పదిస్థానాల్లోను, జెడియు రెండుస్థానాలు, ఎల్జెపీ ఒకస్థానంలో పోటీచేస్తాయని మిగిలిన 68 స్థానాల్లో బిజెపి పోటీచేస్తుందని వెల్లడించారు. చివరినిమిషంలో కొన్ని మార్పులు కూడా చేయవచ్చుని, ఒకటిరెండు స్థానాలు మినహా ఎలాంటి మార్పులు లేకపోవచ్చుని తెలిపారు. నామినేషన్ల దాఖలు చివరితేదీనాటికి ఏదైనా మార్పులుంటే మళ్లీ ప్రకటిస్తామన్నారు. అంతకుముందు కేంద్ర మంత్రి జార్ఖండ్ ఇన్‌ఛార్జి శివరాజ్‌సింగ్‌చౌహాన్ మాట్లాడుతూ బిజెపి, అజ్‌సు, జెడియు,రామ్‌విలాస్ ఎల్జెపీలు ఎన్డీయే బ్యానర్‌కిందనే పోటీచేస్తాయని, ప్రచారం కూడా సమిష్టిగానే నిర్వహిస్తాయన్నారు. జార్ఖండ్ బిజెపి అధ్యక్షుడు మాజీ సీఎం బాబూలాల్ మరాండి, ఎజెఎస్‌యు చీఫ్ సుదేశ్‌మ హాతోలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. రెండుదశల్లో జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 13, 20 తేదీల్లో ఈఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు మాత్రం నవంబరు 23వ తేదీ నిర్వహిస్తారు. శుక్రవారం నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించారు. ఈనెల 25వ తేదీవరకూ నామినేషన్లను స్వీకరిస్తారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటలవరకూ నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చున్నారు. జనరల్ అభ్యర్థులకు పదివేలు, ఎస్సీఎస్టీ అభ్యర్థులకు ఐదువేల రూపాయలు వంతున ధరావత్తు నిర్ణయించారు. ప్రతి అభ్యర్థి గరిష్టంగా 40 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చుచేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో సుమారు 2.60 కోట్లమంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 11.84 లక్షలమంది కొత్త ఓటర్లు కూడా నమోదయ్యారు. వికలాంగులు 1.13 లక్షల మంది కాగా థర్డ్ జండర్ వ్యక్తులు సీనియర్లు 85 ఏళ్లకుపైబడినవారుకూడా ఉన్నారు. 2.23 కోట్లనుంచి ఈసారి ఓటర్లు గణనీయంగా పెరిగి 2.60 కోట్లకు చేరారు.



## గిరిజనుల్లో పోరాట స్ఫూర్తిని నింపి ఆరాధ్యుడైన ఘనుడు భీం



### నేడు కొమరం భీం 84వ వర్ధంతి

వి.ఆర్.పురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

పోరాటమే ఊపిరిగా, అన్యాయానికి వ్యతిరేకంగా, నిజాం ప్రభుత్వ పాలకుల దాష్టికాలను అడుగడుగున ఎండగట్టి, తుదిశ్వాస వరకు పోరాడి,గిరిజనుల్లో పోరాట స్ఫూర్తిని నింపిన ఘనుడు కొమరం భీం. 1901, అక్టోబర్ 22న ఆదిలాబాద్ జిల్లా, సంకేపల్లిలో ఒ గిరిజన రైతు కుటుంభంలో కొమరం భీం జన్మించారు. అది నిజాం రాజుల నిరంకుశ పాలన సాగుతున్న కాలం. భీం చిన్ననాటి నుండే, అన్యా యాన్ని ఎదిరించే పోరాటస్ఫూర్తి కలిగినవాడు. ఆరోజుల్లో నిజాం నవాబులు అమాయక గిరిజనులతో, వెట్టి చాకిరి చేపించుకుంటు, వారి భూములను లాక్కొని తిరిగి వారి పైనే పెత్తనం చలాయించే వారు.

### నిజాం పాలకుల చర్యలను ఎండగట్టిన భీం..

గిరిజనులతో వెట్టి చాకిరి చేపించుకోవటం, వారి భూములను లాక్కోవటం, పశువులు, మేకలపై పుల్లరి రుసుములు కట్టించటం లాంటి నిజాం పాలకుల చర్యలను, భీం తన 20వ ఏట నుండే అడ్డుకోవటం మొదలు పెట్టారు. ఇదే క్రమంలో భీం సొంత భూమినే ఒక జమిందార్ ఆక్రమించుకున్నాడు. దీంతో రగిలిపోయిన భీం ఆ జమిందార్ ను హత్యచేసి, ఐదేళ్ళపాటు అజ్ఞాత జీవితం గడిపారు.

### గెరిల్లా పోరాటంతో, గిరిజనుల్లో చైతన్యం రగిలించిన భీం..

1928 నుండి 1940 వరకు సుమారు 18ఏళ్లపాటు నిజాం సైనికులపై భీం గెరిల్లా పోరాటాన్ని సాగించారు. జల్, జంగల్, జమీన్ హమారా, హమారా (నీరు, అడవి, భూమి) మాదంటు, గిరిజనుల హక్కులను చాటి చెప్పారు. భీం తిరుగుబాటును నిజాం ప్రభుత్వం, నిజాం సైనికులు జీర్ణించుకోలేక పోయారు. 1940 అక్టోబర్ 19న భీంను చుట్టు ముట్టారు. నిజాం సైనికులతో భీం వీరోచిత పోరాటం చేసి,చివరకు వీర మరణం పొందారు. అలా భీం గిరిజనుల్లో పోరాటస్ఫూర్తిని నింపి, వారి గుండెల్లో ఆరాధ్యుడిగా చెరగని ముద్రవేసుకున్నారు. నేడు పోరాట స్ఫూర్తిదాత, కొమరం భీం 84వ వర్ధంతి సందర్భంగా పాఠక దేవుళ్ళకు ప్రభాతవార్త అందిస్తుంది ఈ ప్రత్యేక కథనం.

## రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల విధానాన్ని విరమించుకోవాలి




వి.ఆర్.పురం,అక్టోబర్ 18, ప్రభాతవార్త

ప్రజలపై అదనపు భారాలు మోపే దురుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమల్లోకి తేవాలని చూస్తున్నా, స్మార్ట్ మీటర్ల విధానాన్ని విరమించుకోవాలని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యుత్ చర్యలు పెంపు, స్మార్ట్ మీటర్ల విధానాన్ని నిరసిస్తు, సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు, కూనవరం మండలం, భీమవరం సబ్ స్టేషన్ వద్ద సిపిఎం నాయకులు నిరసన తెలిపారు. అనం తరం విద్యుత్ జేఇ రాజకపూర్‌కు పై డిమాడ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వి.ఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్, సిపిఎం నాయకులు పంకు సత్తిబాబు, సోడి మల్లయ్య, కారం సుందరయ్య, పోడియం శ్రీరామ్మూర్తి, కమ్మచిచ్చు సత్యనారాయణ, కె.కాంతారావు, గుండిపుడి లక్ష్మణరావు, సి.హెచ్.సుబ్బారావు, నాళ్ళారవు, ప్రకాష్ రావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యం కోసం పరిసరాల శుభ్రత చాలా అవసరం

వి.ఆర్.పురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



ప్రజా ఆరోగ్యం కోసం పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని, ఎంపిడిఒ హెచ్.శశిభూషణరావు, స్దానిక సర్పంచ్ పూనెం సరోజినిలు స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రం రేఖపల్లిలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిషత్ కార్యాలయం, ఎస్.బి.ఐ బ్యాంక్, ఎంఇఒ కార్యాలయం, మిని గురుకుల పాఠశాల, కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలతో పాటుగా, వీధులను ఊడ్చి చెత్తా, చెదారాన్ని తొలగించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొని శ్రమదానం చేశారు. సర్పంచ్ సరోజిని మాట్లాడారు. పరిసరాలు పరిశుభ్రత మనందరి బాధ్యతని ఆమె గుర్తు చేశారు. కార్యక్రమంలో రేఖపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్, సచివాలయం సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాకవరపాలెం మండలంలో ఘనంగా కొనసాగుతున్న పల్లె పండుగ కార్యక్రమాలు

మాకవరపాలెం, సెప్టెంబరు 18, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో గిడుతురు బయ్య వరం కొండల అగ్రహారం గ్రామాలలో పల్లె పండు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా గురువారం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఆర్వై పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రాము నాయుడు పాల్గొన్న ఈ కార్యక్ర మంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆర్వై పాత్రుడు పాత్రుడు మాట్లాడుతూ మాకవరపాలెం మండలానికి గౌరవ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రతి గ్రామానికి రూ.20 నుంచి 30 లక్షల వరకు అభివృద్ధి పనులకు మంజూరు చేయడం జరిగింది అన్నారు. దీనిలో భాగంగా గ్రామాల్లో సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు ప్రజల అదృష్టం మేరకు నిర్మించే దేవాలయం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు మాట్లాడుతూ మండలంలోని ప్రతి పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది అన్నారు. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో కనీసం ఒక రోడ్డు గానీ డ్రైనేజ్ గాని వేసే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుత తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్రామాలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు. ప్రజలు ప్రభుత్వ నుంచి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలని నాయుడు సూచించారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు రామచంద్రరావు టిడిపి సీనియర్ నాయకులు శ్రీరంరెడ్డి చినబాబు చిటికెల బుచ్చి రాంప్రసాద్ సుర్ల గౌరీ శంకర్రావు అధిక సంఖ్యలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

### విద్యార్థులలో సృజనాత్మకతను వెతికి తీసేందుకే సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతుంది ఎమ్మెల్యే సుందరపు -గురుకుల పాఠశాలకు ఎటువంటి అవసరం ఉన్న మున్సిపాలిటీ ద్వారా వనరులు చేకూరుస్తామని ఎమ్మెల్యే సుందరపు హామీ..

ఎలమంచిలి,అక్టోబర్ 18,ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని డా.బి.ఆర్. అంబే ద్కర్ కొకరాపల్లి గురుకుల పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జాయింట్ కలెక్టర్ జాహ్నవి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే సుందర్‌కు విజ యకుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలల్లో పోటీపడి ముందుకు వెళుతున్నాయని గడిచిన ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు చాలా తక్కువగా ఉన్నారని ప్రైవేటు పాఠశాలలో దీటుగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చేయడం జరుగుతుందని విద్యార్థులు కూడా ఎంతో నైపుణ్యం కనబరుస్తున్నారని తెలిపారు. ప్రతి పాఠశాలలోనూ ఇంగ్లీష్ బోధన ఎంత ముఖ్యమో తెలుగు భాషకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు ఇలాంటి సైన్స్ వేర్ ప్రోగ్రాములు కట్టడం ద్వారా పిల్లలలోని నైపుణ్యాభివృద్ధి వెలుగు పుచ్చడానికి అవకాశం కలిపిస్తుందని అన్నారు ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను అదేవిధంగా సిబ్బందిని అభినందించారు అనంతరం సైన్స్ వేర్ ప్రోగ్రామ్ను ప్రారంభించారు ఈ సందర్భంగా పిల్లలు తమ మేధాశక్తి తోటి రూపొందించిన పరికరాలను ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్‌కు వివరించారు ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ మాణిక్యం పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఐఈఓ సుజాత మాట్లాడుతూ విశాఖ అనకాపల్లి ఉమ్మడి జిల్లాలో గల అంబేద్కర్ గురుకుల పాఠశాలల నుండి పాల్గొన్న 200 మంది విద్యార్థులలో 16 మందిని ఎంపిక చేయడం జరుగుతుందని వీరిలో విశాఖలో జరుగు జోనల్ సైన్స్ ఫెయిర్ కి పంపించడం జరుగుతుందని దానిలో ఎంపికైన వారిని పల్నాడు జిల్లాలో జరుగు రాష్ట్ర వ్యాప్త సైన్స్ ఫెయిర్‌లో పాల్గొంటారని అన్నారు ఈ కార్యక్రమంలో డిసిఓ రూపవతి డిఈఓ వెంకట లక్ష్మమ్మ డిప్యూటీ డిఈఓ అప్పారావు ఎంఈఓ లు అరుణ్ కుమార్, బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేశ్వరి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శైలజ స్థానిక కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ జడ్జెస్ కాళిదాసు రమేష్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు శాంతి కుమారి కొణతాల విశ్వేశ్వరరావు పాపాజీ జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు శ్రీను తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల నానాజీ ఆడారి రమణబాబు వైస్ ఎంపీపీ రాజన్న శేషు కొట్టారు సాంబ ఆడారి ఆదిమూర్తి కొట్టారు నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా నుండి 11 గురుకుల పాఠశాల విద్యార్థులు బాలురు నాలుగు పాఠశాల నుండి బాలికలు 7 పాఠశాల నుండి విద్యార్థులు 70 మంది పాఠశాల టీచర్లు పాల్గొని తమ సృజనాత్మక ద్వారా రూపొందించిన పరిశోధన చేసిన తమ ప్రజలను చాటారు.

## ఏజెన్సీ మండలాల్లో పారిశుద్ధ్య కార్యక్రమం



పాడేరు,అక్టోబర్18,ప్రభాతవార్త

ఏజెన్సీ మండలాలలో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజల భాగస్వామ్యంతో ప్రతీ శుక్రవారం ఉదయం శ్రమదానం కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశముల మేరకు పాడేరు డివిజన్‌లోని 244 గ్రామ పంచాయతీలలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించినట్లు పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పీఎస్ కుమార్ తెలియజేసారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రం పాడేరులో ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పీఎం అర్ సి వరకూ నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు, డి.ఎల్.పి.ఓ పీఎస్ కుమార్, స్థానిక సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, ఈవో ఆర్డీ రమేష్, వివిధ శాఖల ఉద్యోగులు, జీపు యూనియన్ ప్రతినిధులు, ప్రజలు పాల్గొని శ్రమదానంతో పరిసరాలు శుభ్రం చేసారు. డి.పి.ఓ, డి.ఎల్.పి.ఓ బృందం షాపు యజమానులకు, వ్యాపారస్తులకు డస్ట్ బిన్స్ ఏర్పాటు ఆవశ్యకత, ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలిచ్చారు. అనంతరం ఎంపీడీవోలు, పంచాయతీ రాజ్ సిబ్బందితో సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఫ్రైడే డ్రైడే, శ్రమదానంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## ఆదివాసీ షెడ్యూల్ ప్రాంతంలో పీసా చట్టం లోబడి మద్యం దుకాణాల నిర్వహణ చేయాలి

### అరకువేలిలో ఐటీడీఏ షాపింగ్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్నా మద్యం దుకాణంపై చర్యలు తీసుకోవాలి: ఆదివాసీ గిరిజన సంఘం

పాడేరు, అక్టోబర్18, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంకు పట్టపగలే కార్యాలయానికి తాళం వేసి ఉన్నారని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎస్ ధర్మన్నపడాల్ పొద్దు బాలదేవ్ అన్నారు. మద్యం దుకాణాలా వేలం వాటి నిర్వహణ లోపాలపై ఫిర్యాదులు కోసం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంకు వెళ్లగా సంబంధిత అధికారులు ఎవరు లేరని కనీసం వినతి పత్రం కూడా తీసుకునే పరిస్థితి లేదని తక్షణమే జిల్లా కలక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పెసా గ్రామసభకు లోబడి మద్యం దుకాణాలు నిర్వహించాలని ఏ.పి.పెసా రూల్స్ 2011 రూల్ నెం.4, 8-(1) క్లాజ్-3 (2) సెక్షన్లో పేర్కొన్నారని 1996 పెసా చట్టం సెక్షన్ 4 (ఎ)(బి)(డి) (ఇ) (ఎం-1) చట్టం ప్రకారం ఆదివాసీ ఏజెన్సీ గ్రామాల్లో ఆదివాసీల ఆచారం, సంస్కృతి, సాంప్రదాయాలు, సామాజికన్యాయం, సామాజిక వనరులు నిర్వహణ, పరిరక్షణ, సాంప్రదాయ పద్దతులలో వివాదాలు పరిష్కరించుకోవడానికి పెసా చట్టం ప్రకారం, అధికారాలను అమలు చేసుకోవడంతో పాటు లబ్దిదారులను ఎంపిక చేయు అధికారం, మద్యం దుకాణాలకు అనుమతులు ఇవ్వడం, రద్దుచేయడం అంతిమ అధికారాలు పెసా గ్రామసభకు మాత్రమే కలిగివున్నదని పెసా గ్రామసభ ఆమోదం, తీర్మానం అత్యంత కీలకమైనదని చట్టవిరుద్ధంగా ఏజెన్సీ ఏరియాలో అమలు చేస్తున్న మద్యం షాపులు వేలం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అరకువేలిలో ఆదివాసీ నిరుద్యోగులకు కేటాయించిన ఐటీడీఏ షాపింగ్ కాంప్లెక్స్‌లో బినామీ పేరుతో మద్యం దుకాణం నిర్వహిస్తున్నారని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని పెసా గ్రామసభకు మద్యం దుకాణాలు వినియోగం, అనుమతి విషయంలో సెక్షన్ 3 క్లాజ్-1, సెక్షన్ 8 క్లాజ్-1 ప్రకారం ప్రత్యేకమైనది, అంతిమమైనది. కావున పెసా చట్టం సెక్షన్ 4 క్లాజ్-డి, ఎన్ ప్రకారం గ్రామసభకు శాసనపరమైన స్వయంపాలన అధికారం కలిగివున్నది. ఏజెన్సీ పరిధిల్లో సెక్షన్ 8 క్లాజ్ -11 ప్రకారం మద్యం దుకాణాల లైసెన్స్ ను స్థానిక గ్రామసభ పరిధిల్లోనే స్థానిక ఆదివాసులకు మాత్రమే మంజూరు చేయాలని, సెక్షన్ 3 క్లాజ్-11ను అనుసరించి ఏజెన్సీ గ్రామ ఆచారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, ఏజెన్సీ మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలా? వద్దా? అనే అంశాన్ని పెసా గ్రామసభ సమక్షంలో చేతులు ఎత్తటం ద్వారా మెజార్టీ ఓటింగ్ ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని బాలదేవ్ డిమాండ్ చేశారు.

## పాడేరు డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం, స్వచ్ఛ సంకల్పం



పాడేరు,అక్టోబర్18, ప్రభాతవార్త

పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్, ఐక్యూ ఏసీ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.వనము చిట్టి అబ్బాయి ఆదేశాల మేరకు కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు యాంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం, స్వచ్ఛ సంకల్పం" అనే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా పాడేరు సబ్ ఇన్ స్పెక్టర్ ఏ.సూర్యనారాయణ మాట్లాడుతూ ఓ యువత మేలుకో మాదకద్రవ్యాల మత్తుకు చిత్తు కావొద్దు అని సరదా కోసము డ్రగ్స్ అలవాటు చేసుకుని వాటికి బానిసలై ఎంతోమంది స్టూడెంట్స్ తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారు. కావున విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి వారి జీవితాలకు చక్కని బాటలు వేసుకోవాలని తెలియజేశారు. ఐక్యూఎస్సి కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను రవాణా చేసిన అమ్మిన, వినియోగించిన చట్టం ప్రకారం శిక్ష అర్హులు అని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.డి.గణేష్ జి.దామోదర్ జి.గౌరీ శంకర్రావు మాట్లాడుతూ యువత వారి వారి గ్రామాలలో గంజాయి నివారణపై, మాదకద్రవ్యాల అలవాట్లు నుండి బయటపడే మార్గాలు మెడికల్ కేర్ సైకాలజికల్ ట్రీట్మెంట్ ఆత్మవిశ్వాసం నమ్మకం కుటుంబ సభ్యుల ఆదరణ అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన ప్రగడ



ఎలమంచిలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్ర మానవ వనరుల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఐటి ఆర్టిజిఎస్ మంత్రి నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ దృష్టికి ఎలమంచిలి నియోజకవర్గంలో గల పలు సమస్యలను తీసుకువెళ్లారు దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు.

## పాడేరు ఐటిడిఏ 'మీకోసం'కు 154 వినతులు

పాడేరు, అక్టోబరు18,ప్రభాతవార్త



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 154 వినతులు అందాయి. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ్, ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి.ఆర్.ఓ బి.పద్మావతి సంయు క్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అటవీ హక్కు పత్రాలు మంజూరు, భూ సమస్యలు, తాగునీటి సదుపాయాలు, రహదారులు నిర్మాణాలు, పాఠశాలలు, అంగన్వాడీ భవన నిర్మాణాలు మంజూరు చేయాలని పలువురు అర్జీలను సమర్పించారు. పాడేరు మండలం గొండెలి పంచాయతీ బతిడేపుట్టు గ్రామంలో అంతర్గత సిసి రోడ్లు నిర్మించాలని గ్రామస్తురాలు పాత్రుని కళావతి వినతి పత్రం సమర్పించారు. ముంచంగి పుట్టు మండలం సుజన కోట గ్రామ సర్పంచ్ వెంగడ రమేష్ బీట, తోటపుట్టు, తలాబు తోట గ్రామాల్లో పాఠశాల భవనాలు, కొత్త సుజన కోట గ్రామంలో అంగన్వాడీ భవనం నిర్మించాలని కోరారు. ముంచంగి పుట్టు మండలం జోలాపుట్టు గిరిజన సంక్షేమ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో కిచెన్ షెడ్డు నిర్మించాలని తలిదండ్రుల కమిటి అధ్యక్షుడు ఎన్.దశరథ్ వినతి పత్రంలో పేర్కొన్నారు. జి.కె. వీధి మండలం జర్రెల పంచాయతీలో జల్ జీవన్ మిషన్ పథకంలో చేపట్టిన తాగునీటి పథకాలు పూర్తి చేయాలని ఎల్. మత్స్యరాజు, వి.బాలరాజు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డి. వి.ఆర్.ఎం.రాజు, కె.వేణుగోపాల్, పంచాయితీ రాజ్ ఇఇ టి.కొండయ్య పడాల్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, గిరిజన సంక్షేమ శాఖ ఇన్‌చార్జి డి.డి.ఎల్. రజని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ బాషా, జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు, డివిజనల్ పంచాయితీ అధికారి పి.ఎస్.కుమార్, డి.ఆర్. డి.ఏ. పిడి. వి.మురళి, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందరబాబు సిపిఓ ఎస్.ఎస్.ఆర్.కె.పట్నాయక్, పలువురు తహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ దీపిక




అనకాపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు - 2024 కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ ఎం.దీపిక కైలాసగిరి, జిల్లా ఆర్మ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయం వద్ద ఎన్టీఆర్ మెమోరియల్ బ్లడ్ సెంటర్ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ శిబిరానికి సివిల్, ఆర్మ్ రిజర్వ్, స్పెషల్ పార్టీ పోలీసులు, హోంగార్డు లు స్వచ్ఛందంగా వచ్చి సుమారు 65 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం చేసిన అధికారులను, సిబ్బందిని ఆమె ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న అందరూ సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలని, మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది రక్తదానం చేసి ప్రమాదాల్లో గాయాలు పాలైన వ్యక్తుల ప్రాణాలు రక్షించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కే.వీ.సత్యనారాయణ, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇనస్పెక్టర్‌లు చంద్రశేఖర్, బాల సూర్యారావు, మన్మధరావు, సతీష్, నరసింహమూర్తి, సంజీవరావు అనకాపల్లి రూరల్ ఎస్సై వి.సత్యనారాయణ, ఏ.అర్ ఎస్సై ఆదినారాయణ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్టీఆర్ మెమోరియల్ బ్లడ్ సెంటర్ డా.సోమశేఖర్ ఆధ్వర్యంలో వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీడీఏ పివోకు వినతినిస్తున్న రాజేంద్రపాలెం సర్పంచ్

### శనివారపుపాడుకు వంతెన మంజూరు చేయాలి -ఐటీడీఏ పీవో అభిషేక్‌కు రాజేంద్రపాలెం సర్పంచ్ వినతి

కొయ్యూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త



మండలంలోని రాజేంద్రపాలెం పంచాయితీ శనివారం పాడు వెళ్లేందుకు రైతుల సౌకర్యార్థం కాలువపై వంతెన నిర్మించాలని ఐటీడీఏ పీవో అభిషేకును రాజేంద్రపాలెం సర్పంచ్ పీటా సింహాచలం కోరారు. శుక్రవారం పాడేరులో స్పందనలో పిఓను కలిసిన ఆమె ఇలా అభ్యర్థించారు. సుమారు 2000 ఎకరాల సాగుభూమి గల శనివారం పాడు సాగు నిమిత్తం వెళ్లేందుకు, ఫలసాయాలను మార్కెట్‌కు తరలించేందుకు కాలువపై వంతెన లేక రైతులు అవస్థలు పడుతున్నారని సర్పంచ్ వివరించారు. అలాగే రాజేంద్రపాలెం సచివాలయ భవనం పూర్తి శిథిలావస్థలో ఉన్నందున, సిద్ధంగా ఉన్నటువంటి నూతన సచివాలయ భవనం ప్రారంభించుకోవడానికి అనుమతినివ్వాలని పిఓ అభిషేక్‌ను సర్పంచ్ సింహాచలం అభ్యర్థించారు.

## నేడు నక్కపల్లి మండలంలో హెూంమంత్రి అనిత పర్యటన



నక్కపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

ప్రతిష్టాపంగా రాష్ట్రతో నిర్వహిస్తున్న పల్లి పండగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దబోధిగల్లం చిన్న దొడ్డి గళ్ళు గ్రామాల్లో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితమ్మ శనివారం పర్యటించిన ఉన్నారని మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు మండలంలోని కూటమి నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. 18వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటలకు పెద్ద బోధిగలం గ్రామంలో "దర్గా" వద్ద ప్రార్థనలో పాల్గొంటారని పేర్కొన్నారు. సాయంత్రం 3గంటలకు "పల్లె పండుగ" కార్యక్రమంలో భాగంగా చిన్న దొడ్డిగల్లు గ్రామంలో పాల్గొంటారని పేర్కొన్నారు. మంత్రి అనితమ్మ పాల్గొని ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు జనసేన బిజెపి నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్‌ను ఘనంగా సత్కరించిన "బోడపాటి"

నక్కపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ తోట మెహర్ సీతారామ సుధీర్‌ని కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్తు కలిసి ఘనంగా సత్కరించారు. కాకినాడలో వారి స్వగృహము నందు మర్యాదపూర్వకంగా కలిసిన బోడపాటి శివదత్తు భవిష్యత్తు కార్యచరణపై చర్చించిన పౌర సరఫరాల కార్పొరేషన్ బలోపేతానికి ఏ విధంగా పనిచేయాలనే దానిపై పని చేయాలి అనేదానిపై ఆయనతో చర్చించారు.

## మహిళలకు ఉచితంగా హైస్పీడ్ మిషన్లు పంపిణీ



అనకాపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

రోటరీ జిల్లా 3020 ద్వారా కోల్ ఇండియా లిమిటెడ్ సి.ఎస్.ఆర్. ప్రాజెక్ట్ ద్వారా అనకాపల్లి క్లబ్‌కి ఐపిడి జి.దత్తసుబ్బారావు ఆధ్వర్యంలో అనకాపల్లి క్లబ్‌కి 15 అధునాతనమైన హైస్పీడ్ కుట్టుమిషన్లను ఎంపిక చేసిన మహిళలకు ఉచితంగా అందచేసారు. ఈ మహిళలకు గత 15 రోజులుగా అనకాపల్లి రోటరీ క్లబ్ నందు హై స్పీడ్ మిషన్లపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం కూడా జరిగింది. ఈ సందర్భంగా నేర్చుకున్న మహిళలకు ఐపీడీసీ జి.దత్త సుబ్బారావు ద్వారా అందజేయడం జరిగింది. ఈ మిషన్ ద్వారా పేద మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలని తద్వారా వారి కుటుంబాన్ని వారి పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలని ఉద్దేశంతో ఈ కుట్టు మిషన్లను ఉచితంగా ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమమునకు ప్రస్తుత రోటరీ జిల్లా గవర్నర్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో మహిళలకు శిక్షణ సర్టిఫికెట్లను వారి చేతుల మీదగా ఇవ్వడం జరిగింది. అంతేకాక అనకాపల్లి రోటరీ క్లబ్ వారి ఆర్థిక నిధులతో ఇంకో మూడు మిషన్లను కొని పేద మహిళలకు శిక్షణ ఇచ్చి వాటిని కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు సరిపల్లి రాజేష్, కార్యదర్శి అనిల్, కుట్టు మిషన్ ప్రాజెక్టు చైర్మన్ సతీష్ కడిమి శెట్టి, కో చైర్మన్ బుద్ధ రమణాజీ, డి.ఆర్ ఎఫ్.సి .రాజేశ్వర్ ప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ మురళీకృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షులు, సభ్యులు, లైన్స్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవరపల్లిలో పల్లె పండుగ కార్యక్రమం

### గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనితీరు :సర్పంచ్ సిరిబల బుజ్జిబాబు



గూడెంకొత్తవీధి,అక్టోబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్రంలో గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని దేవరపల్లి పంచాయితీ సర్పంచ్ సిరిబల బుజ్జి బాబు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శుక్రవారం దేవరపల్లి గ్రామ పంచాయితీలో ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాలన మొదలుపెట్టిన కొన్ని రోజులకే అనేక కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఉపాధి హామీ ద్వారా ప్రజలకు అభివృద్ధి చేకూర్చడం శుభపరిణామమని ప్రభుత్వం ఉపాధి హామీ ద్వారా నిర్ణయించినటువంటి నిధులను గ్రామాల అభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్య పాలన కారణంగా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని ప్రస్తుత కూటమి ప్రభుత్వం పంచాయితీలలో నిధులు జమ చేస్తుందని గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది అన్నారు. కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయాలతో ప్రతిరోజు పల్లెలకు పండగేనన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి ఎంపీటీసీ కృష్ణమూర్తి, కూటమి నాయకులు మొట్టడం రామకృష్ణ, కాకురు శేఖర్, గుమ్మడి రాజబాబు,లకే రాజారావు,శెట్టి రామరాజు, కిల్ల గోపాల్, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ రోడ్లకు "పల్లె పండగ"

### రూపురేఖలు మారనున్న పల్లెల్లో రోడ్లు

గోల్కొండ అక్టోబర్ 18, ప్రభాతవార్త



గ్రామీణ రోడ్లకు పల్లి పండగ కార్యక్రమం ద్వారా ఉన్నాయని రూపురేఖలు మారనున్నాయని మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ అన్నారు. పల్లె పండగ కార్యక్రమంలో లింగంపేట పంచాయతీలో రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే లింగం దొరపాలెంలో సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. గుండుపాల పంచాయతీలో మాజీ ఎంపీటీసీ రవి వర్మ, మాజీ సర్పంచ్ గుమ్మడి చిన్నబ్బాయి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు కావించారు. మండలంలో వద్ద అన్ని పంచాయతీలకు పది లక్షల నిధులు చొప్పున మొదటి విడతగా మంజూరు అయిందని కూటమి నాయకులు తెలిపారు. ఈ నిధులతో ఎప్పటినుంచో నిర్మాణానికి నోచుకోని రోడ్డు పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20 వరకు పల్లె పండగ కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచులు కొల్లు రాంబాబు, తోకల సంతోష్ కుమార్ మాజీ సర్పంచులు గడ్డం సత్యనారాయణ సుర్ల బాబ్జి, మండల యూత్ అధ్యక్షుడు కర్రినాయుడు, కొల్లు సత్యనారాయణ, చీడిగుమ్మల టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి గోవింద, మాజీ ఎంపీటీసీ భీమిరెడ్డి సత్యనారాయణ, పరవాడ అప్పలనాయుడు, మరిసా రమణ, నల్లబెల్లి స్వామి, బెల్లపు కొండలరావుతో పాటు అధికారులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు నక్కపల్లి మండలంలో హెూంమంత్రి అనిత పర్యటన



నక్కపల్లి, (ప్రభాతవార్త)

ప్రతిష్టాపంగా రాష్ట్రతో నిర్వహిస్తున్న పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దబోధిగల్లం, చిన్న దొడ్డి గళ్ళు గ్రామాల్లో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితమ్మ శనివారం పర్యటించనున్న సందర్భంగా జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పెద్దఎత్తున జయప్రదం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు మండలంలోని కూటమి నాయ కులు తరలిరావాలని పిలుపునిచ్చారు. 19వ తేదీ శనివారం ఉదయం ఎస్.రాయవరం మండలం పెట్టు గొల్లపల్లిలో జరిగే పల్లె పండుగ పండగ అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు పెద్ద బోధిగలం గ్రామంలో "దర్గా" వద్ద ప్రార్థనలో పాల్గొంటారని పేర్కొన్నారు. సాయంత్రం 3.00 గంటలకు "పల్లె పండుగ" కార్యక్రమంలో భాగంగా చిన్న దొడ్డిగల్లు గ్రామంలో పాల్గొంటారని పేర్కొన్నారు. మంత్రి అనితమ్మ పాల్గొని ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు జనసేన, బిజెపి నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# రెడ్‌బుక్ పేరు చెబితే జగన్‌కు భయమెందుకు?

- క్యాలండర్ ప్రకారమే సూపర్ - 6 పథకాల అమలు
- జగన్‌లా కల్లబొల్లి కబుర్లు చెప్పం, చెప్పింది చేస్తాం
- అసత్యవార్తలు రాస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం
- ఎంఆర్ పి ధరలకే మద్యం విక్రయించేలా పకడ్బందీ చర్యలు
- విశాఖపట్నంలో రీజనల్ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు
- విశాఖపట్నం విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్



విశాఖపట్నం, అక్టోబర్, 18, ప్రభాతవార్త

విశాఖపట్నం: ఎర్ర బుక్కు చూస్తే జగన్ ఎందుకు భయపడుతున్నారు? ఏ అధికారులు, వైసిపి నాయకులు చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను ఇబ్బంది పెట్టారో వారిపై చర్యలు తీసుకుంటానని చెప్పాను, దానికే నేను కట్టుబడి ఉన్నానని రాష్ట్ర విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు. విశాఖ కోర్టు వెలుపల మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ...నేను అంబేద్కర్ రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతున్నాను, నేను పాదయాత్ర చేస్తుంటే జిఓ 1 తెచ్చి అడ్డుకోవాలని చూశారు, గతంలో టిడిపి తరపున వాదించిన అడ్వకేట్లపై కూడా దాడులు చేశారు, దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ వాహనంగానీ, వసతి వినియోగించలేదు. ఫ్లయిట్ టిక్కెట్లు కూడా నేనే కొనుక్కుంటున్నాను. ప్రజాజీవితంలో మేం బాధ్యతగా మెలిగే వాళ్లం. మూడోసారి విశాఖకు వచ్చాను. నేను పాదయాత్రలో వాడిన బస్సులోనే విశాఖ పార్టీ కార్యాలయంలో బసచేస్తున్నా. టిడిపి ఆవిర్భవించాక ఆరుసార్లు అధికారాన్ని చేపట్టినప్పటికీ మేం ఎప్పుడూ దుర్వినియోగం చేయలేదు, ప్రజల జీవన స్థితిగతులను మార్చడానికే టిడిపి అధికారాన్ని వినియోగించింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్ డిఏ ప్రజాకోర్టులో విజయం సాధించింది, విశాఖ కోర్టులో కూడా మేం విజయం సాధిస్తామన్న నమ్మకం ఉంది. ఇప్పటికీ సాక్షిలో ఎటువంటి మార్పు కనబడటం లేదు, 2014-19, 2019-24లో మాపై అనేక తప్పుడు వార్తలు ప్రచురించారు, అందుకే వైసిపిని ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారు, ఇప్పటికైనా వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. 2019లో బ్లూమీడియా సాక్షి విశాఖ ఎడిషన్ లో నాపై ఫేక్ న్యూస్ పబ్లిష్ చేసింది. దానిపై నేను 75కోట్లకు పరువునష్టం దావా వేశాను. వాదనలు, క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగుతోంది. ప్రజాధనాన్ని ప్రజలకు వాస్తవాలు చెబితే బాగుంటుంది. తప్పుడు వార్తల పరంపర కొనసాగిస్తే ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీలు వారిని వదిలిపెట్టవు. చట్టప్రకారం నోటీసులు ఇచ్చి, కేసులు పెడతాం. తప్పుడు ప్రచారాన్ని సహించేది లేదు.

**క్యాలండర్ ప్రకారమే సూపర్ - 6 పథకాల అమలు!**

సూపర్ సిక్స్ పథకాల అమలుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు లోకేష్ సమాధానమిస్తూ పథకాల అమలుకు మావద్ద క్యాలండర్ ఉంది. దాని ప్రకారమే ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నాం. ముందుకు ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి పెన్షన్ సొమ్ము పెంచి ఇస్తున్నాం. అన్నాక్యాంటీన్లు ప్రారంభించాం. నిరుద్యోగులకు మెగా డిఎస్సీకి

- తరువాయి 8లో..

## విశాఖలో కోడికత్తి కేసు విచారణ

# నవంబర్ 15కి వాయిదా

- ఎన్ఐఎ కోర్టు విచారణకు జగన్ డుమ్మా



విశాఖ క్రైం, అక్టోబర్, 18, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్ పై జరిగిన కోడికత్తి కేసు విచారణ శుక్రవారం విశాఖలోని ఎన్ఐఏ కోర్టులో జరిగింది. ఈ కేసు విచారణకు ఈ కేసులో ప్రధాన నిందితుడు జనుపల్లి శ్రీనివాస్ హాజరయ్యాడు. న్యాయవాది సలీం, దళిత సంఘాల నేత బూసి వెంకటరావుతో కలిసి విశాఖలోని ఎన్ఐఏ కోర్టుకు వచ్చాడు. ఈ కేసులో సాక్షిగా వాగ్మూలం ఇవ్వవలసిన మాజీ ముఖ్యమంత్రి జగన్ విచారణకు హాజరు కాలేదు. వాదోపవాదనలు విన్న కోర్టు నవంబర్ 15కి విచారణను వాయిదా వేసింది. అనంతరం న్యాయవాది సలీం, దళిత సంఘాల నేత బూసి వెంకటరావు మీడియాతో మాట్లాడుతూ.. జగన్ తీరుపై మండిపడ్డారు.మంత్రిగా ఉన్న నారా లోకేశ్ పరువు నష్టం కేసులో కోర్టుకు హాజరయ్యారని..కానీ సాధారణ ఎమ్మెల్యేగా ఉన్న జగన్ కు మాత్రం టైమ్

- తరువాయి 8లో..

## న్యాయవాదులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటాం..



మిగతా 8లో..



మిగతా 8లో..

## విశాఖ కోర్టుకు మంత్రి లోకేష్

### జివిఎంసి స్థాయి సంఘంలో

## పలు అభివృద్ధి పనులకు ఆమోదం

నగర మేయర్, స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం, అక్టోబర్, 18, ప్రభాతవార్త

నగరంలో జివిఎంసి పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని స్థాయి సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశ మందిరంలో అందరు స్థాయి సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం సమావేశంలో 85 అంశాలను పొందుపరిచారని, వాటిని స్థాయి సంఘం సభ్యులు చర్చించిన పిదప 08 అంశాలు వాయిదా వేయగా అందులో 1,2 అంశాలు గతం లో స్థాయి సంఘం వాయిదా వేసినందున వాటిని కౌన్సిల్ సమావేశం లో తిరిగి పొందుపరుచుటకు గాను, 3వ అంశం గతం లో స్థాయి సంఘం ఆమోదం పొందియున్నందున మొత్తం 3అంశాలను ఉపసంహరించ

- తరువాయి 8లో..

## నందమూరి బాలయ్యతో హోంమంత్రి 'అనిత' భేటీ..



నక్కపల్లి, అక్టోబర్, 18, ప్రభాతవార్త

హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటులు నందమూరి బాలయ్య తో రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత రాష్ట్ర పార్టీకి సంబంధించిన పలు విషయాలపై మాట్లాడారు. విజయవాడ కేంద్ర పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో కొంతసేపు నందమూరి బాలయ్య తో రాష్ట్రంలో ఉన్న పలు పరిస్థితులపై మాట్లాడారు. రాష్ట్ర హెూం మంత్రిగా అనితమ్మ పనిచేస్తున్న తీరును బట్టి బాలయ్య ఆమెను అభినందించారు.



## గ్రామాల అభివృద్ధికి వేదిక పల్లె పండుగ

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

- మిగతా 8 లో..



### మత్స్య గెడ్డలో లభ్యం కానీ గల్లంతైన

## యువకుడి ఆచూకీ..

- ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు గాలింపు చర్యలు చేపట్టిన ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు
- అయినా లభ్యం కానీ యువకుడి ఆచూకీ
- మునిగిపోయిన బోటు కింద మృతదేహం ఉండవచ్చని అనుమానం
- శనివారం కొనసాగునున్న గాలింపు చర్యలు
- పరిస్థితిని సమీక్షిస్తున్న రెండు మండలాల రెవెన్యూ పోలీస్ యంత్రాంగం

వార్త 8లో..



## మాస్టారు లేక .. చదువుకోలేక..

### విద్యకు దూరమైన గిరి బాలికలు

గూడెం కొత్తవీధి, అక్టోబర్, 18, ప్రభాతవార్త

మండలంలో పెద్ద అగ్రహారం, వాడమామిడి పాఠశాలలలో ఈ ఏడాది ఉపాధ్యాయుల జాడ కనిపించడం లేదు.విద్యను అభ్యసించేందుకు గిరి బాలబాలికలు శ్రద్ధ చూపినప్పటికీ మాస్టారును నియమించే బాధ్యతను మరిచారు విద్యాశాఖ అధికారులు.ఈ రెండు పాఠశాలలు గిరిజన సంక్షేమ శాఖ నిర్వహణలో నడుస్తున్నప్పటికీ మండల విద్యాశాఖ అధికారులకు తెలియజేసిన ఉపాధ్యాయులను నియమించే కనీస బాధ్యత చేపట్టలేదు.మా పరిధిలో లేదంటు ఎంఈఓలు కాలయాపన


- తరువాయి 8లో..

- విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల పాలిట శాపం?
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

### ముఖ్యమంత్రి సహాయ నిధికి

## ఏయూ రూ.79.95 లక్షలు విరాళం

- విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కు అందజేసిన ఏయూ వీసీ, రిజిస్ట్రార్లు
- వరద బాధితుల సహాయార్థం విరాళం అందించిన ఏయూ




విశాఖపట్నం, అక్టోబర్, 18, ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 79,95,116 విరాళం అందించింది. శుక్రవారం రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి దీనికి సంబంధించిన చెక్‌ను ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావులు అందజేశారు. వరద

8 లో..

# న్యాయవాదులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటాం

- విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై సీఎంతో చర్చించి నిర్ణయం
- న్యాయవాదులకు ఆరోగ్యభద్రతతో పాటు ప్రత్యేక రక్షణ చట్టం
- విశాఖకు టీసీఎస్ రాక ప్రారంభం మాత్రమే
- విశాఖపట్నం బార్ అసోసియేషన్ సమావేశంలో మంత్రి నారా లోకేష్

విశాఖపట్నం, అక్టోబర్, 18, ప్రభాతవార్త

ఎన్నికల ముందు న్యాయవాదులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటామని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. జిల్లా కోర్టు నూతన భవన సముదాయంలో నిర్వహించిన విశాఖపట్నం బార్ అసోసియేషన్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీలో ఉన్న నాయకులం అందరం చట్టాన్ని గౌరవిస్తాం. ఇక్కడ రాజకీయాలు మాట్లాడటం లేదు. యువగళం పేరుతో 222 రోజుల పాటు 3,132 కి.మీల పాదయాత్ర చేశా. ప్రతిరోజూ ఎంతోమందిని కలిసి వారి సమస్యలు తెలుసుకున్నా. అందులో భాగంగానే న్యాయవాదులు పడుతున్న ఇబ్బందులు, కష్టాల గురించి తెలుసుకున్నా. నాపైన కూడా బాధ్యత పెరిగింది. న్యాయవాదులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటాం. న్యాయవాదులకు హెల్త్ కార్డులు మంజూరు విషయంలో.. ఆరోగ్యశ్రీయే కాకుండా కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకంతో అనుసంధానం చేసి మెరుగైన స్కీమ్ తీసుకురావాలనేది మా లక్ష్యం. కొంచెం సమయం ఇవ్వండి. సంక్షేమ పథకాలకు సంబంధించి వయస్సు పరిమితిని సడలించాలని కోరారు. దీనిపైనా చర్యలు తీసుకుంటాం. పెండింగ్ లో ఉన్న కోర్టు భవనాల పనులు పూర్తిచేస్తాం. ఇళ్ల నిర్మాణం, ఇంటి పట్టాలు అందిస్తాం. న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఈ రోజు నా ప్రత్యర్థి లాయర్ నన్ను ఏమైనా ప్రశ్నించే స్వేచ్ఛ ఉంది. కానీ గతంలో అలాంటి స్వేచ్ఛ ఉండేది కాదు. కోర్టులో వాదించి బయటకు వస్తే లాయర్లపై దాడిచేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. మీరందరూ మర్చిపోయారు. కార్యకర్తలను కాపాడేందుకు మాచర్లకు వెళ్లిన మా లాయర్ పారా కిషోర్ పై తీవ్రంగా దాడికి తెగబడ్డారు. వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ప్రొఫెషనల్ ట్యాక్స్ రద్దుపై పరిశీలన చేస్తాం.

**విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై సీఎంతో చర్చించి నిర్ణయం**

విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై అందరూ అడిగారు. ముఖ్యమంత్రి గారితో చర్చించి దీనిపై నిర్ణయం తీసుకుంటాం. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పై న్యాయవాదులు పెద్దఎత్తున పోరాడారు. ఆ చట్టం అమలై ఉంటే మన భూములు మన చేతుల్లో ఉండేవి కావు. గత పాలకులు ఎప్పుడూ ఈ విధంగా కూర్చొని మాట్లాడలేదు. పరదాలు కట్టుకుని తిరిగే ప్రభుత్వం కాదు మాది. చేయగలిగినది తప్పకుండా చేస్తాం.

**విశాఖలో టీసీఎస్ రాక ప్రారంభం మాత్రమే**

విశాఖలో ప్రశాంతమైన వాతావరణం ఉంటుంది. రాజకీయంగా, కొన్ని కారణాల వల్ల నేను మంగళగిరిని ఎంచుకున్నా. విశాఖను అభివృద్ధి చేసేందుకు మెరుగైన అవకాశాలు ఉన్నాయి. మొదటి వంద రోజుల్లో ఒక్క ఐటీ కంపెనీ అయినా ఇక్కడకు తీసుకువస్తానని హామీ ఇచ్చా. 120 రోజులు పట్టింది. టీసీఎస్ ను గర్వంగా తీసుకువచ్చాం. ఇది ప్రారంభం మాత్రమే. బాబు గారికి విశాఖపై ఎనలేని ప్రేమ ఉంది. ఇక్కడ అనేక పరిశ్రమలు తీసుకువస్తాం. ఐటీ కంపెనీలు, డేటా సెంటర్ వస్తాయి. సెజ్ ను కూడా తీసుకువస్తాం. 2019లో ఆర్థికంగా అభివృద్ధి చెందిన పట్టణాల్లో విశాఖ 9వ స్థానంలో ఉంటే గత పాలనలో 10వ స్థానానికి పడిపోయింది. ఎకనామిక్ యాక్టివిటీ ఆగిపోయింది. దీనిని పునరుద్ధరిస్తాం. పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకువస్తాం. ఎయిర్ పోర్ట్, మెట్రో ప్రాజెక్టు, స్పెషల్ ఎకనమిక్ జోన్లు తీసుకువస్తాం. గతంలోనే విశాఖలో మాకు 4 స్థానాలు కట్టబెట్టారు. అలాంటి విశాఖను మేం మర్చిపోం.

**విశాఖ ప్రజలు ఆశీర్వదించారు, దీవించారు**

కుప్పం కంటే మంగళగిరిలో నాకు ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని నేను బాబుగారితో ఛాలెంజ్ చేశా. ఫలితాల రోజు మంచి మెజార్టీ ఇచ్చారని ఆనందపడ్డా. కానీ విశాఖ ప్రజల వల్ల ఆ ఆనందం ఎక్కువ సేపు లేదు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ సాధించిన నియోజకవర్గాలు గాజువాక, భీమిలి తర్వాత మూడో స్థానంలో మంగళగిరి నిలిచింది. విశాఖ ప్రజలు ఆశీర్వదించారు, దీవించారు. విశాఖను అభివృద్ధి చేస్తాం. అందులో భాగంగానే తొలి అడుగు టీసీఎస్. కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై వివరాలు తీసుకుని ముందుకువెళ్తాం.

**రాష్ట్రం మైనస్ నుంచి మొదలైంది**

ఈ రోజు రాష్ట్రం మైనస్ నుంచి మొదలైంది. 2014లో జీరోలో ఉంటే 2024లో మైనస్ లో ఉన్నాం. కేంద్రం సహకారం వల్లే ప్రభుత్వం నడిపించుకోగలుగుతున్నాం. లేకపోతే పరిస్థితి దారుణంగా ఉండేది. ఫీజు రీయింబర్స్ మెంట్ కు 2,500 కోట్లు బకాయిలు పెట్టారు. చిక్కీ, గుడ్లకు రూ.250 కోట్లు బకాయిలు పెట్టారు. ఆరోగ్యశ్రీకి రూ.2వేల కోట్లు బకాయిలు పెట్టారు. వ్యవస్థలన్నింటినీ ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. ఎంపీ ముతుకుమిల్లి శ్రీ భరత్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో న్యాయవాదులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం. జిల్లా కోర్టులో అటెండర్లకు జీతాలు సక్రమంగా అందడం లేదని చెబుతున్నారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తాం. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామనే హామీకి కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే టీసీఎస్ ద్వారా 10వేల ఉద్యోగాలు రాబోతున్నాయి. లాయర్లకు నిరుద్యోగ భృతి కింద ఇచ్చే రూ.3వేలు లాయర్లకు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం. విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.సత్యనారాయణ మాట్లాడుతూ.. విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేయాలని కోరారు. దీంతో పాటు లాయర్లకు కమ్యూనిటీ భవనం నిర్మించాలని, హెల్త్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. విశాఖ ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆదరించారన్నారు. అనంతరం మంత్రి నారా లోకేష్ ను బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ప్రత్యేక జ్ఞాపికను అందజేశారు.

# విశాఖ కోర్టుకు మంత్రి లోకేష్

విశాఖపట్నం, అక్టోబర్, 18, ప్రభాతవార్త

తనపై సాక్షి పత్రిక రాసిన తప్పుడు కథనానికి సంబంధించి రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖ జిల్లా కోర్టుకు హాజరయ్యారు. 12వ అదనపు జిల్లా కోర్టు వాయిదాకు లోకేష్ హాజరయ్యారు. సాక్షి పత్రిక తప్పుడు కథనాలపై నారా లోకేష్ న్యాయ పోరాటం చేస్తున్నారు. 2019 అక్టోబర్ 22 న 'చినబాబు చిరుతిండి రూ. 25 లక్షలండి' పేరుతో సాక్షిలో అసత్య కథనాన్ని ప్రచురించారు. అవాస్తవ కథనాలు ప్రచురించిన సాక్షిపై మంత్రి లోకేష్ రూ. 75 కోట్లకు పరువు నష్టం దావా వేశారు. ఉద్దేశపూర్వకంగా తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించడంపై ఈ కేసు దాఖలు చేశారు. ఆగస్టు 29న తొలిసారి క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయింది. ఈరోజు మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ కు మంత్రి హాజరయ్యారు.

# గ్రామాల అభివృద్ధికి వేదిక పల్లె పండుగ

**ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...**



ఎలమంచిలి, అక్టోబర్, 18, ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలంలో పల్లె పండగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం అభివృద్ధికి వేదికగా గ్రామాలలో విరజల్లుతుందని అన్నారు పల్లి పండుగ కార్యక్రమంలో భాగంగా గర్భిణీల స్త్రీలకు బాలింతల కిట్టు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు శుక్రవారం కాజీపాలెం జగ్గన్నపేట తిమ్మరాజుపేట హరిపాలెం ఎర్రవరం ముప్పవరం ఎం జగన్నాధపురం పంచాయతీల్లో పర్యటించి గ్రామాలలో పలు సిసి రోడ్లు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు . గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్న నమ్మకంతోనే గ్రామ అభివృద్ధిపై ప్రభుత్వం పెట్టిందని అన్నారు గ్రామాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పంచాయతీ కార్యదర్శులు జనసేన టిడిపి బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రెడ్‌బుక్ పేరు చెబితే జగన్‌కు భయమెందుకు?

నోటిఫికేషన్ ఇచ్చాం. విద్యావ్యవస్థను కూడా బలోపేతం చేస్తున్నాం. వివిధ సామాజికవర్గాలకు ఇచ్చిన మాట ప్రకారం పలు కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తున్నాం. జగన్ మాదిరి కల్లబొల్లి కబుర్లు చెప్పం. గత ఎన్నికల సమయంలో ఆయన చెప్పిన సంపూర్ణ మద్య నిషేధం, సిపిఎస్ రద్దు ఏమయ్యాయి? నోటికొచ్చినట్లు మాట్లాడటం కరెక్టు కాదు.

**మద్యం ఎంఆర్ పి ధరలకు అమ్మాల్సిందే!**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన మద్యం షాపుల్లో ఎంఆర్ పి ధరలకే మద్యం విక్రయించాల్సిందే. కొత్తగా ప్రారంభించిన ప్రైవేటు మద్యం షాపుల్లో అధిక ధరలు వసూలు చేస్తున్నారన్న వార్తలపై స్పందిస్తూ షాపులు ప్రారంభించి రెండురోజులే అయింది. పకడ్బందీగా విజిలెన్స్ ఏర్పాటు చేసి, ఎంఆర్ పి అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వంలో అక్రమ మద్యంపై వచ్చిన ఆరోపణలపై విచారణ కొనసాగుతోంది, నివేదిక వచ్చాక బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

**విశాఖలో రీజనల్ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు**

ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ లో భాగంగా సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇచ్చేలా యువ ఐఎఎస్ అధికారితో ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు (ఈడిబి)ని ఏర్పాటుచేశాం. దీంతోపాటు రీజనల్ బోర్డులు కూడా ఏర్పాటుచేసి, సులభతరంగా పరిశ్రమలకు అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. విశాఖలో కూడా ఒక రీజనల్ బోర్డు ఏర్పాటుచేస్తాం. దీనిద్వారా నిరుద్యోగ యువతకు లక్షలాది ఉద్యోగాలు లభిస్తాయి. 2029లో ప్రభుత్వం మారిపోతే పరిస్థితి ఏమిటన్న ఆందోళన పెట్టుబడిదారుల్లో ఉండటం సహజమే. జగన్ ప్రభుత్వ హయాంలో చాలా పరిశ్రమలు రాష్ట్రంనుంచి పరారయ్యాయి. అమర్ రాజా బ్యాటరీస్ పై వేధింపులకు పాల్పడ్డారు. దీనివల్ల అంతిమంగా నష్టపోయింది రాష్ట్రప్రజలు. మళ్లీ రాష్ట్రంలో జగన్ అరాచక పాలన రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలదే. త్వరలోనే విశాఖలో టిసిఎస్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. మరికొన్ని కంపెనీలతో సంప్రదింపులు కొనసాగుతున్నాయి. కార్యరూపం దాల్చాక వాటిపై క్లారిటీ ఇస్తా. ఇచ్చిన మాట ప్రకారం అయిదేళ్లలో నిరుద్యోగులకు 20లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం. ఎన్ డిఎ ప్రభుత్వం ఉన్నంత వరకు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగనీయం. దీనిపై ఇప్పటికే ఎంపి, ఎమ్మెల్యేలందరం సమావేశమై క్లారిటీ ఇచ్చాం.

**న్యాయపరమైన చిక్కులు తొలగించి నామినేటెడ్ భర్తీ**

నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. జగన్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అనాలోచిత చర్యలవల్ల పలు కార్పొరేషన్లు కాంప్లిగేటెడ్ గా మారాయి. న్యాయపరమైన చిక్కులను తొలగించి పదవులను భర్తీచేస్తాం. విశాఖతోపాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఎంపి, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం లేదన్నది అవాస్తవం. తెలుగుదేశం పార్టీ ఒక పెద్ద కుటుంబం, చిన్నచిన్న సమస్యలు ఉంటే కూర్చుని పరిష్కరించుకుంటాం. బ్లూ మీడియాకు ఉత్సుకత ఎందుకు?

**త్వరలో వాట్సాప్ ద్వారా బర్త్, డెత్ సర్టిఫికెట్లు**

బర్త్, డెత్ సర్టిఫికెట్ల జారీకి గత ప్రభుత్వంలో ఎటువంటి విధివిధానాలు లేవు, నేను ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్టీజిఎస్ శాఖ ద్వారా త్వరలోనే వాట్సాప్ ద్వారా బర్త్, డెత్ తోపాటు క్యాస్ట్, మ్యారేజి వంటి సర్టిఫికెట్లను ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా వాట్సాప్ ద్వారా అందించేలా చర్యలు తీసుకుంటాం. ఉద్యోగుల టిఎ, డిఎ, సరెండర్ వంటివి గత ప్రభుత్వం 8వేల కోట్లు పెండింగ్ లో పెట్టింది, వాటన్నింటినీ ఒకేసారి ఇవ్వడం కష్టం, పద్ధతి ప్రకారం వాటన్నింటినీ అందజేసేలా చర్యలు తీసుకుంటాం.

**రుషికొండపై ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం**

మాజీ ముఖ్యమంత్రి జగన్ ఒక్కడు ఉండటానికి రుషికొండపై 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు. నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎన్ జిటి 200 కోట్లు ఫైన్ వేసింది. ఒక వ్యక్తి బతకడానికి ఇంత సొమ్ము ఖర్చుచేయడం అవసరమా? ఈ డబ్బుతో లక్షలమంది గూడులేని పేదలకు ఇళ్లు లభించేవి. రుషికొండ ప్యాలెస్ ను ఏం చేయాలనే విషయమై ఆలోచించి ఒక సముచితమైన నిర్ణయం తీసుకుంటాం. అప్పటివరకు దానిని జాగ్రత్తగా పరిరక్షించాల్సిఉంది. అందుకోసం ప్యాలెస్ చుట్టూ ఉన్న రెండు రోడ్లలో ఒకటి మూసివేసి ఉంచారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రెండో రహదారిని ప్రారంభించే అంశాన్ని పరిశీలిస్తాం.

**నవంబర్ - డిసెంబర్ లో పూర్తిస్థాయి బడ్జెట్!**

నవంబర్, డిసెంబర్ నెలల్లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతాం. విశాఖలో ఫ్రీహోల్డింగ్ భూములపై పూర్తిస్థాయి నివేదిక వచ్చాక రెవిన్యూ మంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం. ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించి గత ప్రభుత్వం ఇచ్చిన 117 జిఓపై పలు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నెలరోజుల్లో దీనిపై నిర్ణయం తీసుకుంటాం. ఉచిత ఇసుక విధానంలో లోపాలను సరిచేస్తాం. 2019లో ఏధరకు ఇసుక లభించిందో అదే ధరకు ఇసుక లభ్యమయ్యేలా చూస్తాం. యూనివర్సిటీల్లో కొత్త విసిల నియామకానికి సెర్చి కమిటీ ఏర్పాటు కావాల్సి ఉంది. విసిల నియామకం పూర్తిచేశాక ఆయా యూనివర్సిటీల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులను త్వరలో ప్రకటిస్తాం. పాఠశాలల ఆకస్మిక తనిఖీల్లో భాగంగా త్వరలో ఏజన్సీలోని పాఠశాలలను కూడా సందర్శిస్తానని మంత్రి లోకేష్ చెప్పారు.

# విశాఖలో కోడికత్తి కేసు విచారణ నవంబర్ 15కి వాయిదా

దొరక్కట్లేదా? అని ప్రశ్నించారు. విచారణకు హాజరు కాకుండా, వాంగ్మూలం ఇవ్వకుండా కోర్టులను జగన్ అపహస్యం చేస్తున్నారని సలీం నిప్పులు చెరిగారు. బూసి వెంకటరావు మాట్లాడుతూ జైల్లో ఉన్న వ్యక్తులను కలిసేందుకు వెళ్లినపుడు లేని అభ్యంతరం కోర్టులో న్యాయమూర్తి ముందు సాక్షిగా హాజరై వాంగ్మూలం ఇచ్చేందుకు జగన్‌కు అభ్యంతరమేంటని నిలదీశారు. మరోవైపు సోషల్ మీడియాలో కూడా జగన్ తీరును ప్రజలు తప్పుబడుతున్నారు. 2018 లో విశాఖపట్నం ఎయిర్ పోర్టులో ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై జనుపెల్ల శ్రీనివాసరావు కోడి కత్తితో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఆ దాడితో జగన్ ఎడమ భుజానికి గాయమైంది. అప్పట్లో ఈ ఇష్యు రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారింది. ఆ తరువాత విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో జనుపల్లి శ్రీనివాసరావుపై కేసు నమోదైంది. సంఘటన స్థలంలోనే శ్రీనివాసరావు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే అప్పటి నుంచి కోడికత్తి కేసుపై కోర్టులో విచారణ సాగుతూనే ఉంది.

# జివిఎంసి స్థాయి సంఘంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం



(మొదటి పేజీ నుంచి)

డమైనదన్నారు. మిగిలిన 74 అంశాలు ఆమోదం పొందాయన్నారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన సుమారు రూ.6.04 కోట్లు, ప్రజారోగ్య విభాగానికి సుమారు రూ.2.45 కోట్లు అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని చైర్ పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో జివిఎంసి కార్యదర్శి బి.వి.రమణ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, కార్యనిర్వాహక ఇంజినీర్లు దిలీప్, శాంతిరాజ్, మురళీక్రిష్ణ, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు సత్యనారాయణరాజు, సహాయక వైద్యాధికారి డా.సునీల్ కుమార్, బయాలజిస్టు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మాస్టారు లేక .. చదువుకోలేక..



(మొదటి పేజీ నుంచి)

చేయడంతో విద్యార్థుల భవిష్యత్తుకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదముంది. ఆ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కూడ అమలు కావడం లేదు వేసవి సెలవుల అనంతరం ఉపాధ్యాయుని నియమించకపోవడంతో సుమారు 60 మంది గిరి బాల బాలికలు విద్యకు నోచుకోక అక్షరాజ్ఞానం నేర్చుకోలేక మదన పడుతున్న పరిస్థితి ఆ గ్రామాలలో నెలకొంది. పాఠశాలలలో ఉపాధ్యాయులను నియమించాలని పలుమార్లు ఫిర్యాదు చేసిన మండల విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర గ్రామాలలో పిల్లలు విద్యను అభ్యసిస్తుంటే తమ పిల్లలు మాత్రం బోధించే ఉపాధ్యాయుడు లేక విద్యకు దూరమవుతున్నారని వాపోతున్నారు. మాస్టారును నియమించే బాధ్యతను అధికారులు మరవడం తమ పిల్లల భవిష్యత్తు నాశనానికి కారణమవుతుందని తమ గోడును అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. స్వాతంత్ర్య భారతవనిలో ఒక మాస్టారును నియమించలేని పరిస్థితి విద్యావ్యవస్థలో ఉండడం భావితరాల భవిష్యత్తు వెనుకబాటు తనానికి నిదర్శనమని నేటి బాలలే రేపటి పౌరులుగ ఎలా తీర్చిదిద్దబడుతారో అధికారులు సమాధానం చెప్పాలంటూ ఆవేదనతో ప్రశ్నిస్తున్నారు. మా పిల్లల భవిష్యత్తు అంధకారంలోనికి పోకుండా ముందే సంబంధిత అధికారులు స్పందించి మాస్టారును నియమించాలని కన్నీటి వేదనతో వేడుకుంటున్నారు. ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి రామన్నకు వివరణ కోరగా ఆ పాఠశాలలు ఐటిడిఏ పరిధిలో ఉన్నాయని వారు మాత్రమే ఉపాధ్యాయులు నియమించాలని తెలిపారు. అక్కడ ఉపాధ్యాయులను నియమించే అధికారం మాకు లేదని పేర్కొన్నారు.


# ముఖ్యమంత్రి సహాయ నిధికి ఏయూ రూ.79.95 లక్షలు విరాళం

(మొదటి పేజీ నుంచి)

బాధితుల సహాయార్థం ఏయూ బోధన, బోధనేతర ఉద్యోగులు, పెన్షనర్లు స్వచ్ఛందంగా ఈ నిధులను అందించినట్లు మంత్రి నారా లోకేష్ కి ఏయూ వీసీ ఆచార్య శశిభూషణ రావు తెలిపారు. వరద కారణంగా నష్టపోయిన ప్రజలకు తమవంతు సహాయాన్ని అందించడానికి ఏయూ త్వరలో మరొక రూ 40 నుంచి 50 లక్షలు ఏయూ అనుబంధ కళాశాలల తరుపున ముఖ్యమంత్రి సహాయ నిధికి అందిస్తామన్నారు.

## ఉపాధ్యాయులంతా ఓటును నమోదు చేయించుకోవాలి

**నవంబర్ 6 చివరి తేదీ : సయుక్త కలెక్టర్ డా. అభిషేక్**



పాడేరు, అక్టోబర్, 18 , ప్రభాతవార్త

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజక వర్గం ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, ముందుగానే అర్హత గల ఉపాధ్యాయులు ఓటర్ జాబితాలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సంయుక్త కలెకర్ డా. ఎం.జే. అభిషేక్ గౌడ్ సూచించారు. శుక్రవారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్ళతో జరిగిన సమావేశంలో జేసి మాట్లాడుతూ, ఆసక్తి, అర్హత గల ఉపాధ్యాయులు నవంబర్ ఆరవ తేదీలోగా టీచర్ల నియోజక వర్గం ఓటరుగా ఫారం 19 ద్వారా ఆన్లైన్లో గాని, ఆఫ్ లైన్లో గాని నమోదు చేసుకోవాలన్నారు. గతంలో నమోదు చేసుకుని ఓటు ఉన్నప్పటికీ తిరిగి కొత్తగా నమోదు చేసుకోవాలని సూచించారు. గత నెల 30న, ఈ నెల 16న నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, తిరిగి 25వ తేదీన నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 23 ఓటరు జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ జరుగుతుందని, ఆ రోజు నుండి డిసెంబర్ తొమ్మిది వరకు అభ్యంతరాలు, క్లైములు స్వీకరించడం జరుగుతుందని, డిసెంబర్ 25వ తేదీలోగా వాటిని పరిష్కరించి 30వ తెదేన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని జేసి వివరించారు. ఈ నియోజక వర్గ0లో ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు ఉన్నాయని, అందులో గల 34 అసంబ్లి, 12 రెవెన్యు డివిజన్లు ఉన్నాయన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేయదలచినవారు వెబ్సైటు లో నమోదు చేసుకోవాలన్నారు. అవసరమైన డాక్యుమెంట్లు జత చేయాలన్నారు. నియోజక వర్గ ఓటరుగా నమోదైన, ఆరు సంవత్సరాల సర్వీసు లో నవంబర్ ఒకటి నాటికి మూడు సంవత్సరాలు ఒక విద్యా సంస్థలో ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారు అర్హులన్నారు. అయితే ఆ సంస్థ ప్రధాన అధికారి ధృవీకరించవలసి ఉంటుందన్నారు. ఒక విద్యా సంస్థకు చెందిన అందరు ఉపాధ్యాయుల దరఖాస్తులు ఆ సంస్థ ప్రధాన అధికారి దాఖలు చేయవచ్చుని, వ్యక్తిగతంగా సమర్పించే వారు వారి దరఖాస్తును మాత్రమె సమర్పించాల్సి ఉంటుందని జేసి తెలిపారు. ఒక వేల భార్య లేదా భర్తకు కూడా అర్హత ఉంటె వారు మాత్రం కుటుంభ సభ్యుల దరఖాస్తులు సమర్పించ వచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యు అధికారి బి. పద్మావతి, డిఇఓ పి. బ్రహ్మాజీ రావు, ఎంఇఓలు, వివిధ కళాశాలల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య గెడ్డలో లభ్యం కానీ గల్లంతైన యువకుడి ఆచూకీ...



ముంచంగిపుట్టు, అక్టోబర్, 18 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారాల పంచాయతీ పెద్ద పేట గ్రామ సమీపంలో గల మత్స్య గడ్డలో పెదబయలు మండలం సీత గుంట పంచాయతీ రోగులుపేట గ్రామానికి చెందిన కొర్రా. వేణుగోపాలస్వామి అనే వివాహితుడు గురువారం పడవ ప్రమాదంలో గల్లంతయ్యాడు. అయితే అదే రోజు సాయంత్రం 6 గంటల వరకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇరు మండలాల రెవెన్యూ పోలీస్ అధికారులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఈ విషయాన్ని అల్లూరి జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన అధికారులు శుక్రవారం ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను సంఘటన స్థలానికి పంపించి గాలింపు చర్యలు చేపట్టారు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు మత్స్యగడ్డ పరివాహక ప్రాంతాల్లో తీవ్రంగా గాలించినప్పటికీ వేణుగోపాల స్వామి ఆచూకీ లభ్యం కాలేదు. ముంచంగిపుట్టు పెదబయలు మండలాల సరిహద్దు ప్రాంతం కావడంతో ఎస్డిఆర్ఎఫ్ ఎస్సై వైకుంఠం ఆధ్వర్యంలో 15 మంది సరిహద్దు ప్రాంతంలో ఉన్న గడ్డ ప్రాంతాన్ని అంతా విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. పెద్ద పేట, రోగులపేట గ్రామానికి చెందిన గిరిజనులు యువకులు సైతం ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలకు సహాయం అందిస్తూ నాటు పడవల సహాయంతో గడ్డ పరివాహక ప్రాంతాలను జల్లెడ పట్టారు. అయినా ఫలితం లేకపోయింది. సాయంత్రం 6 గంటలుకావడంతోపాటు చీకటి పడిపోవడంతో గాలింపు చర్యలను నిలిపివేసారు. శనివారం ఉదయం నుండి గాలింపు చర్యలు చేపడుతామని అయితే గల్లంతైన వేణుగోపాల స్వామి మృతదేహం గడ్డలో పడవ కింద ఇరుక్కొని ఉండవచ్చని ఎస్ డి ఆర్ ఎఫ్ ఎస్సై వైకుంఠరావు తెలిపారు. జిమాడుగుల సిఐ వెంకటరావు, ముంచంగిపుట్టు తహసిల్దార్ నర్సమ్మ, పెదబయలు తాసిల్దార్ రంగారావు, ముంచంగిపుట్టు ఎస్సై కే రవీంద్ర, పెదబయలు ఎస్సై రమణలు గాలింపు చర్యలను పర్యవేక్షించారు. గల్లంతయిన వేణుగోపాలస్వామి కుటుంబ సభ్యులు, బంధువులు, పరిసర ప్రాంతాల గిరిజనులు సంఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు.

## గ్రామాల్లో పండగలా పల్లే పండగ ప్రగతికి అండగా..



పాడేరు,అక్టోబర్18, ప్రభాతవార్త

పల్లే పండగ ప్రగతికి అండగా కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలంలో వంతాడ పల్లి పంచాయితీ వీసమామిడి గ్రామానికి సుమారు రూ.7 లక్షల నిధులతో చేపట్టిన పనులకు ఎన్డీయే కూటమి నాయకులు బొర్రా నాగరాజు, డా.వంపూరు గంగులయ్య భూమి పూజచేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా భూమి పూజ చేసిన జనసేన పార్టీ ఇంచార్జి డా.గంగులయ్య, తెదేపా రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లే పండగ ప్రగతికి అండగా కార్యక్రమంలో గిరిజన ప్రాంతాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం ఎంతో శుభపరిణామం అని వారు అన్నారు. గత ప్రభుత్వం హయంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధినీ అడ్డుకునేలా పంచాయితీ నిధులు సైతం దుర్వినియోగం చేసిందని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం నుంచి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి కావడం గిరిజనులకు ఎంతో మంచిదన్నారు. అలాగే ఈ రోజు గ్రామాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెట్టేలా ఆలోచన చేయడం చేతి నిండా పనులు కల్పిస్తూ స్థానిక గ్రామాల అభివృద్ధికి ఎంతో మంచి రోజులు వచ్చాయని బావించవచ్చన్నారు. రూ.11లక్షల పనులకు భూమి పూజ చేయడం కూటమి నాయకులతో కలిసి భాగస్వామ్యం కావడం సాటి గిరిజన ప్రజలు కూటమి ప్రభుత్వ విధానం ఎటువంటిదో గమనించాలన్నారు. ముందుగా వంతడా పల్లి వీసామామిడి సీసీ రోడ్డుకు గాను 7లక్షల రూపాయలు, అలాగే మినుములూరు గ్రామ పంచాయితీలో పారం పాండ్‌కు గాను రూ.2 లక్షల నిధులతో పనులు, అలాగే మోదా పల్లి పంచాయితీ రాజపురం గ్రామంలో బెంచ్ టేర్రసింగ్‌కు గాను రూ.2 లక్షలతో పనులకు గాను కూటమి నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది, స్థానిక వంతాడా పల్లి సర్పంచ్ మాదేలా రవణమ్మ, మినుములూరు పంచాయితీ సర్పంచ్ లంకేల చిట్టమ్మ, ఎంపీపీ సొనారి రత్నకుమారి, తెదేపా నాయకులు అప్పలకొండ, జనసేన స్థానిక నాయకులు సురేష్, ప్రసాద్, మురళీ కృష్ణ, భూపాల్ నగేష్ శివాజీ,సుబ్బారావు, ఈశ్వరరావు తదితరులు స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టంపై అవగాహన

### కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయకుమారి



కొయ్యూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం ద్వారా టేక్ హోమ్ రేషన్ పంపిణీ చేయాలని సిడిపిఓ విజయకుమారి కోరారు. శుక్రవారం మండలం లోని పలు అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించిన వేరు వేరు కార్యక్రమాల్లో ఈ సిస్టంపై అవగాహన కల్పించారు. సిడిపిఓ విజయకుమారి మాట్లాడుతూ పోషణ ట్రాకర్ యాప్‌లో గర్భిణీ స్త్రీలు బాలింతలు లబ్ధిదారుల వివరాలు వారి ఆధార్ నంబరుతో లింక్ అయిన వివరాలు సైట్‌లో పొందుపరిచి లబ్దిదారులకు ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టమ్ ద్వారా టేక్ హోం రేషన్ పంపిణీ చేయాలని ఆమె కోరారు. ప్రాజెక్ట్ మొత్తం 850 మంది గర్భవతులు, బాలింతలు ఉండగా, వారికి ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం ద్వారా సరుకులు పంపిణీ జరిగేలా శుక్రవారం ప్రాజెక్ట్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా సిడిపిఓ విజయకుమారి, సూపర్‌వైజర్ సునీత, బాలామణి, కనకమహాలక్ష్మి, దీపవో భాను, బిసిని శేఖర్ మొదలగువారు వేరువేరుగా శుక్రవారం మండలంలోని చింతలపూడి, జి.కొత్తూరు, కర్రికపాలెం, కొమ్మిక, దేగల పాలెం, గుమ్మంపాలెం, కొత్తపల్లి, తాటిమాను పాలెం, రాజేంద్రపాలెం, కొయ్యూరు, గాదిగుమ్మ, వలసంపేట, రామరాజుపాలెం, చుట్టబంధ, బొంకుల పాలెం, మల్లిమెట్ట, గుమ్మడివానిపాలెం, డౌనూరు సంత, కంఠారం, బాలారంలలో లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఉపాధి హామీ నిధులు పల్లెల అభివృద్ధికి వినియోగం : పెదవలస సర్పంచ్ కృష్ణవంశీ



గూడెంకొత్తవీధి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

జాతీయ ఉపాధి హామీ నిధులను పల్లెల అభివృద్ధికే ఉపయోగిస్తామని పెదవలస సర్పంచ్ పాంగి కృష్ణవంశీ అన్నారు. శుక్రవారం పంచాయితీలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉపాధి హామీ నిధులను గ్రామాల అభివృద్ధికి కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకోవాలని గ్రామాల అభివృద్ధికి వినియోగించు కోవాలని ఆయనన్నారు. వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్, వార్డు సభ్యులు దొరబాబు, త్రినాథ్, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ రమణ, పంచాయితీ కార్యదర్శి బాలకృష్ణ, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో కెరీర్ మార్గ దర్శకం కీలక పాత్ర

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్



పాడేరు, అక్టోబరు18, ప్రభాతవార్త

విద్యార్థి దశలో కెరీర్ మార్గ దర్శకం (కెరీర్ గైడెన్స్) కీలక పాత్ర పోషిస్తుందని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ పేర్కొన్నారు. విద్యార్థులు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. గుత్తుల పుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో సూపర్ 50 పేరిట పది విద్యార్థులకు అందిస్తున్న బోధనా విధానాన్ని శుక్రవారం పరిశీలించారు. గత ఏడాది పదిలో సాధించిన ఉత్తమ మార్కులను ఈ ఏడాది విద్యార్థులు అధిగ మించాలని సూచించారు. విద్యా ప్రమాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. పది తరువాత తీసుకోవలని ఇంటర్మీడియట్ గ్రూపులు, ఇంటర్ తరువాత చదవ వలసిన డిగ్రీలపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి కనీసం డిగ్రీ వరకు చదువుకోవాలని అన్నారు. ఇంటర్మీడియట్లో ఎం.పి.సి. గ్రూపులో చేరితే ఇంజనీరింగ్ చదవడానికి అవకాశం ఉంటుందన్నారు. బైపిసి గ్రూపులో జాయిన్ అయితే సైన్సు, వైద్య విద్య, నర్సింగ్, పార్మశీ వంటి కోర్సులు చదువుకుంటే వైద్య రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్‌లో చేరితే మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. అగ్రికల్చర్, ఉద్యాన వన, పశు సంవర్ధక కోర్సులలో చేరితే ఉన్నత మైన ఉద్యోగాలు పొందవచ్చన్నారు. పది తరువాత పాలిటెక్నిక్, ఐటిఐ వంటి సాంకేతిక కోర్సులు చదివితే ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. విద్యార్థులకు ఆసక్తి ఉన్న గ్రూపులలో చేరి ఉన్నతంగా చదువుకోవాలని అన్నారు. యూపి ఎస్సీ, ఎస్ఎస్‌సి, ఎపిపి ఎస్సీ పోటి పరీక్షల గురించి వివరించారు. విద్యార్థుల ఆరోగ్యయంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ప్రధానోపాధ్యాయులు, డిప్యూటీ వార్డెన్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జ్ ఉపసంచాలకులు ఎల్ రజిని పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కురందాసు నూకరాజును సత్కరించిన మత్స్యకార నాయకులు



నక్కపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

పల్లె పండుగ సందర్భంగా మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో మత్స్యకార నాయకులు మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజును ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జిలను సత్కరించారు. సత్కరించిన వారిలో సర్పంచ్ మైలపల్లి శ్రీను, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, బొంది దేవుడు, పలువురు మత్స్యకార నాయకులు ఉన్నారు.

## విద్యుత్ చార్జీలు పెంచేందుకే ప్రజాభిప్రాయం సేకరణ..!

### విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సిపిఎం శ్రేణుల ఆందోళన




కొయ్యూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచేందుకే విద్యుత్ నియంత్రణ మండలితో మొక్కుబడిగా ప్రజాభిప్రాయ సేకరణ చేస్తోందని మండల సిపిఎం కన్వీనర్ ఎస్. సూరిబాబు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని కాకరపాడు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సిపిఎం శ్రేణులు పి.రాం బాబు, జి.గంగరాజు, పెంటయ్య తదితరు లతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ సూరిబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంపై అప్పటి ప్రతిపక్షాలైన టిడిపి, మిత్రపక్షాలు కలిసి బాదుడే బాదుడు పేరుతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, వైసిపి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను, నిత్యవసర వస్తువుల ధరలను అమాంతంగా పెంచిందని ఆరోపించారని గుర్తు చేశారు. అటువంటప్పుడు ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపుకు ప్రయత్నించడమేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## మాటిస్తే సకాలంలో నిలబెట్టుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

### “కొప్పిశెట్టి” మూడోరోజు అట్టహాసంగా పల్లె పండుగ





నక్కపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలకు మాటిస్తే ఆ మాటకు కట్టుబడి సకాలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టే ప్రభుత్వం కూటమి ప్రభుత్వాన్ని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. పల్లె పండగ సందర్భంగా మూడో రోజు మండలంలోని రాజయ్యపేట ఉపమాక, నక్కపల్లి, పెద్ద తీనార్ల గ్రామాల్లో పెద్ద ఎత్తున నిర్వహించారు. మండలం రాజయ్యపేట గ్రామంలో ప్రతిష్టత్మకంగా పల్లె పండుగ కార్యక్రమం అట్టహాసంగా వాటి కార్యకర్తలు గ్రామస్తులు నడుమ నిర్వహించారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ నాయకత్వంలో మండలంలోని పల్లె పండుగ కార్యక్రమం విజయవంతంగా మూడో రోజు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. పల్లె పండుగ ద్వారా మంజూరైన నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులకు పార్టీ నాయకులు ఆ గ్రామ సర్పంచులు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్‌తో పాటు మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ జెడ్పిటిసి కురుందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు, నక్కపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు కోసూరి నాని బాబు, జనసేన పార్టీ నాయకులు పాము గణేశ్వరరావు, ఎలమంచిలి చంద్రరావు మాట్లాడుతూ అనుకున్న సమయానికి నిధులు మంజూరు చేసే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దూర దృష్టికి రుణపడి ఉంటామని అన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు బృందం పర్యవేక్షణలో పలు పనులకు శంకుస్థాపన నిర్వహించారు. రాజయ్యపేట గ్రామంలో మాజీ సర్పంచ్ పిక్కి శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, కోదండరావ్, ఎంపీటీసీ సత్తయ్య, శివాజీ, అప్పలరాజు, రాము తదితరుల ఆధ్వర్యంలో సీ.సీ రోడ్లకు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవో పిఆర్ డి.మజ్జి శ్రీనివాసరావు, కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మునుపెన్నడు లేని విధంగా పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరగబోతున్నాయని గత ప్రభుత్వంలో పూర్తిగా అభివృద్ధి లో విఫలం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మైలపల్లి శ్రీను, పిక్కి అప్పల నరస, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన వెంకటరమణ, మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ(కెవి), ఉప్మాక సర్పంచ్ వీరబాబు, నక్కపల్లి మండలం తెలుగు మహిళ అధ్యక్షురాలు అకేటి శాంతి, గరికన సింహాద్రి రాజయ్యపేట ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి సీనియర్ నాయకులు పిక్కి రాంబాబు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కొండబాబు (బుజ్జి) బిజెపి ఇంచార్జ్ కారే తాతాజీ, ఐటీడీపీ కమిటీ సభ్యులు మడదా రాంబాబు, వాసుపల్లి శివాజీ, మైలపల్లి ప్రసాద్,చేపల రామకృష్ణ, బొంది గురన్న, పిక్కి కిరణ్, పిక్కి చిన్నారి, దైలపల్లి శ్రీను, రమణ, బంగారి, పెద్దిలు, పైడితల్లి, కుమారి, గోసల చిన్న తాతారావు, పెద్దిరెడ్డి రమేష్, తోలేటి శీను, వాసు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## తహశీల్దార్, ఎంపిడిఓలను కలిసిన జనసేన నాయకులు



వి.ఆర్.పురం, అక్టోబర్ 18,ప్రభాతవార్త

వి.ఆర్.పురం తహశీల్దార్ వై.సరస్వతి, ఎంపిడిఓ హెచ్.శశిభూషణ్ రావులను శుక్రవారం జనసేన మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తహశీల్దార్, ఎంపిడిఓలు ఇటీవలనే ఇక్కడ నూతనంగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జనసేన నాయకులు అధికారులను కలుసుకొని, దుశ్శాలువాలతో సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు ములకాల సాయికృష్ణ, ఆ పార్టీ మండల కార్యదర్శులు బాగుల ప్రమీలారాణి, మండల ప్రధాన కార్యదర్శి కొట్ల రామ్మోహన్ రెడ్డి, మండల కార్యదర్శులు బాగుల అంజన రావు, పెట్టా నాగేంద్ర, ముంజప్ప శ్రీరామ్, కెచ్చల పోసిరెడ్డి, ములకాల.కిషోర్, యూత్ నాయకులు ముంజప్ప సాయిరాం, గూటాల సమ్మరాజు, పెరెపెడి పవన్ కళ్యాణ్, ముత్యాల దుర్గాప్రసాద్, ముత్యాల నవీన్, సీనియర్ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్, ముత్యాల చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన రెవెన్యూ సదస్సులు..




నక్కపల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో భాగంగా రెండో రోజు శుక్రవారం మండలంలోని సిహెచ్‌పి అగ్రహారంలో ఉప తహశీల్దార్ అన్నాజీరావు సమక్షంలో సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. న్యాయం పూడి సిహెచ్పి అగ్రహారానికి రెవెన్యూ సరిహద్దులు నిర్ణయించాలని గ్రామస్తులు కోరారు. రీ సర్వేలో భాగంగా ఉన్న అభ్యంతరాలపై 16 మంది రైతులు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వేర్ సత్తిబాబు రెవెన్యూ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

### వంకరాయి గ్రామానికి రోడ్డు, త్రాగునీరు, ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు

## మీ కోసంలో గ్రామస్తులు వినతి



పాడేరు, అక్టోబర్18, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పెదబయలు మండలం గోమంగి పంచాయితీ వంకరాయి గ్రామానికి రహదారి సౌకార్యం,త్రాగునీటి సౌకర్యం, ప్రాథమిక పాఠశాల సౌకర్యాలు కల్పించి మా గ్రామంలో గత కొన్నేళ్లుగా నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించాలని అల్లూరి జిల్లా కలెక్టర్ కు,అలాగే శుక్రవారం పాడేరు ఐటీడీఏలో నిర్వహించిన మీకోసంలో వినతి పత్రం అందజేసినట్లు వంకరాయి గ్రామస్తులు జి.అర్జునరావు, పి.బాలకృష్ణ, చిట్టిబాబు తదితరులు పేర్కొన్నారు. వంకరాయి, సంపెంగులబంధ గ్రామాలకు గత దశాబ్దాలుగా రహదారి సదుపాయాలు లేక గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నానని అత్యవసర వైద్యం కోసం ఎన్నో కష్టాలు పడుతున్నామని కొన్ని సమయాల్లో రహదారి సదుపాయాలు లేక కాలినడకన వైద్యం కోసం వెళుతున్నామన్నారు. అలాగే త్రాగునీటి సదుపాయాలు లేక గ్రామస్తులు అనారోగ్యానికి గురవుతున్నామని వంకరాయి గ్రామస్తులు వాపోతున్నారు. అలాగే ప్రాథమిక పాఠశాల మా గ్రామంలో లేకపోవడంతో గిరిజన పిల్లలు చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని కావునా వంకరాయి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని,పాఠశాల ఏర్పాటు చేయాలని త్రాగునీటి సదుపాయాలు కల్పించి ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండేలా అన్నిసదుపాయాలు కల్పించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, మీకోసంలో వినతి పత్రం అందజేసినట్లు వంకరాయి గ్రామస్తులు తెలియజేసారు.

## జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోండి : అరకు సిఐ హిమగిరి



అరకులోయ, అక్టోబర్ 18, ప్రభాతవార్త

నిరుద్యోగ యువత కోసం నిర్వహిస్తున్న ప్రతి జాబ్ మేళా కార్యక్రమాలను యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ఐటిఐలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్‌డిసి), జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం 10గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు 4 కంపెనీలతో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో “అపోలో ఫార్మసీ, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, భారత్ పే, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్, ఇతర ప్రముఖ కంపనీలు పాల్గొన్నాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐఎల్ హిమగిరి మాట్లాడుతూ ప్రతి జాబ్ మేళాని నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని, ఎంత దూరమైనా ఉద్యోగానికి వెళ్లి పని చేయాలన్నారు. కార్యక్రమంలో మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డా.పి.రోహిణి మాట్లాడుతూ నిరుద్యోగులు ప్రతి ఒక్కరు ఇటువంటి అవకాశాలను అందిపుచ్చుకొని భవిష్యత్‌కు బాట వేసుకోవాలని కోరారు. కాగా జాబ్ మేళా కార్యక్రమంలో 195 మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనగా, వారిలో 62 మంది ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి సంగీత, సీడాప్ భారతి, ఎస్ఐజి గోపాలరావు, ఆర్ఐటిఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, ఏపీఎస్ఎస్ డిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీలు పలు షాపులపై కేసులు నమోదు



ఎలమంచిలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

పట్టణంలో పలు దుకాణాలపై ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎన్ నీరజ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు దీనిలో భాగంగా పలు దుకాణాలపై కేసులను నమోదు చేశారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు ఫుడ్ ఇన్స్పెక్టర్ నీరజ తెలిపారు.

## ప్రశాంతంగా చందనాడలో ఏపీఐఐసీ గ్రామసభలు..



నక్కపల్లి, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భూసేకరణ జరిగిన గ్రామాల్లో రైతుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన గ్రామసభలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని చందనాడ గ్రామంలో తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులు భూ సేకరణ విషయంలో ఇచ్చిన హామీలు ప్రకారం నిర్వాసితులకు చెందాల్సిన ప్యాకేజీ మిగతా రాయితీలు చెల్లించాలని కోరారు. కొంతమేరకు రావలసిన పరిహారం అందలేదని పలువురు నిర్వాసితులు సభలో విన్నవించుకున్నారు. ఇదిలా ఉండగా చందనాడ లో సర్పంచ్ తల్లా భార్గవ్ ఎంపీటీసీ గంటా తిరుపతిరావుతో పాటు పలువురు రైతులు తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తికి వినతి పత్రం అందజేశారు. ఆర్ఆర్ ప్యాకేజీ విషయంలో రీ –సర్వే చేయాలని గ్రామ కంఠం, దారిబాటలకు సంబంధించిన ప్యాకేజీ ఇవ్వాలని కటాఫ్ డేట్ పెంచాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో పరిశీలించి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తాసిల్దార్ చెప్పారు. భూసేకరణ జరుగుతున్న గ్రామాల్లో తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి నిర్వాసితులతో చర్చిస్తున్న విషయాలు సంతృప్తి కలిగిస్తున్నాయని, పలువురు రైతులు వాపోయారు. తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి మాట్లాడుతూ సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారం పరిహారం చెల్లించాలని జిల్లా అధికారులు ఇస్తారని చెప్పారు. ఏపీఐఐసీ అధికారులు రవికుమార్, ఆర్ఐ కన్నబాబు, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

## పల్లె పండుగతోనే గిరిజన గ్రామాల అభివృద్ధి



అరకులోయ, అక్టోబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండగ కార్యక్రమం ద్వారా గిరిజన గ్రామాల అభివృద్ధి జరుగుతుందని టిడిపి మండల యువ నాయకుడు కిల్లో శ్యామ్ అన్నారు. శుక్రవారం మండలంలోని చినలబుడు పంచాయతీ కేంద్రంలో టిడిపి అరకు ఇన్చార్జి సివేరి దొన్ను దొర ఆదేశాల మేరకు పల్లె పండుగ నిర్వహించిన కార్యక్రమం, యువ నాయకుడు కిలో శ్యామ్ ఆధ్వర్యంలో జరిగింది. దీనిలో భాగంగా గోసాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ పోతుందన్నారు. అంతే కాకుండా అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ సీసీ రోడ్లు, డ్రైనేజీ, రహదారులు ఇతర కనీస సౌకర్యాల కల్పనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం నిరంతర కృషి జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పల్లె పండుగ వారోత్సవాలు ను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చినలబుడు పంచాయితీ సర్పంచ్ ఉపేంద్ర, ఎంపీటీసీ, టిడిపి నాయకులు రాజు, సచివాలయం సెక్రటరీ, సిబ్బంది, టిడిపి నాయకుడు వార్డ్ సభ్యులు దొంబు, జోసఫ్, టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

### పీఎం జన్మన్ పథకం కింద పలు గ్రామాలలో

## విద్యుత్ సౌకర్యం కల్పనకు పాడేరు డివిజన్ ఈఈ కృషి!



పాడేరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా అనంతగిరి మండలం చిన్నకోనల, బూరుగు, సిమిలిపలస రాయపాడు, చెంబువలస బుంగిత పేదవలస గ్రామాలకు పీఎం జన్మన్ పథకం ద్వారా సుమారుగా 79 లక్షలతో విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని విద్యుత్ శాఖ పాడేరు ఈఈ ఈపిడిసిఎల్ ఎం.అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ లేని గిరిజన గ్రామాలకు విద్యుత్ సదుపాయాలు కల్పించటం లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఈఈ అప్పారావు తెలిపారు.

## అయ్యన్న చొరవతో గ్రామాల అభివృద్ధికి అదనపు నిధులు



మాకవరపాలెం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలోని గ్రామాల అభివృద్ధికి స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు చొరవతో అదనపు నిధులు మంజూరు కు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మండల టిడిపి అధ్యక్షులు ఆర్లె పాత్రుడు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని మల్ల వరం గిడుతూరు బయ్య వరం కొండల అగ్రహారం గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాలకు మంజూరైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఆర్లె పాత్రుడు మాట్లాడుతూ మండలంలోని ప్రతి పంచాయతీకి రూ. పది లక్షల తక్కువ కాకుండా అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అది కాకుండా ప్రతీ పంచాయతీకి మరో రూ.10 లక్షలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపించినట్లు ఆయన తెలిపారు. ప్రతి పంచాయతీలో అక్కడ ప్రజల కోరిక మేరకు రూ.10 లక్షలతో దేవాలయం నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మల్లవరం గిడుతూరు బయ్యవరం కొండల అగ్రహారం గ్రామాలకు సిమెంట్ రోడ్లు డ్రైనేజీ నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరైనట్లు తెలిపారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. టిడిపి సీనియర్ నాయకులు సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు మల్లవరం టిడిపి నాయకులు రామచంద్రరావు టిడిపి సీనియర్ నాయకులు శ్రీరంరెడ్డి వెంకటచినబాబు లాలం వెంకటరమణ సుర్ల గౌరీ శంకర్రావు అధిక సంఖ్యలో మహిళలు ప్రజలు పాల్గొన్నారు.


## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు




మోతుగూడెం /చింతూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందిన మొదటి విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ సీనియర్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్నమాణిక్యం తెలిపారు. ముఖ్య అతిధిగా పాల్గొన్నై(ఐటిడిఏ) ప్రాజెక్ట్ ఆఫీసర్ మరియు సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ఏ గ్రూప్ చదివినా జీవితంలో నిలదొక్కు కోవడానికి అనేక మార్గాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు తమ అభిరుచి మేరకు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని క్రమశిక్షణతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి అవసరాలు ఉన్నా నేరుగా తనను కలవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్స్‌కు ఆదర్శంగా ఉండాలన్నారు. కళాశాల వివరాలను సమగ్రంగా సభకు వివరించారు. కళాశాలలో ఈ సంవత్సరం అడ్మిషన్ పొందిన విద్యార్థులు కళాశాల నియమాలను తెలుసుకొని క్రమశిక్షణతో చుదువుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలాన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కె.గణేష్, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ అర్ధశాస్త్ర విభాగాధిపతి జి.వెంకటరావు ఆంగ్ల విభాగాదిపతి ఆర్.నాగేశ్వరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాల విద్యార్థులు అధ్యాపకులు సబ్ కలెక్టర్ అపూర్వ భారత్ ను ఘనంగా సన్మానించారు. కళాశాల కల్చరల్ కమిటీ కో–ఆర్డినేటర్ జి హారతి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యంపై కేసు నమోదు..



నక్కపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లి పట్టణానికి చెందిన షేక్ సోను అదృశ్యమైన విషయంపై నక్కపల్లి పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. శుక్రవారం సిఐ కె.కుమార్ స్వామి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ షేక్ సోను ఆర్థిక ఇబ్బందులు తాళలేక తల్లిదండ్రులు పనిచేయమని చెప్పిన కారణంగా అలిగి ఈనెల 10వ తేదీన ఏపీ 39 జీకే 1271 వాహనంపై ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని వారు ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

### పడవ ప్రమాదంలో మృతి చెందిన

## యువకుడి మృతదేహం కోసం గాలింపు చర్యలు

### స్థానిక సర్పంచ్ పాంగి పాండురంగస్వామి



ముంచంగిపుట్టు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల గ్రామ పంచాయతీ పెద్ద పేట గ్రామానికి అనుకొని ఉన్న మత్య గడ్డలో నాటు పడవ బోల్తా పడి పెద బయలు మండలం రోగులపేట గ్రామానికి చెందిన వేణుగోపాల స్వామి (25) అనే యువకుడు గల్లంతయ్యాడు. స్థానిక సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ గల్లంతైన యువకుడు కోసం గాలింపు చర్యలు చేపట్టడానికి అల్లూరి జిల్లా డిఆర్ఓ, ఐటిడిఏ పిఓతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ ఎస్డిఆర్ఎఫ్ బృందాలను పెద్ద పేట గ్రామానికి తీసుకువచ్చి గాలింపు చర్యలను చేపడుతున్నామని ఆయన తెలియజేశారు. విస్తృతంగా శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ మృతదేహం లభ్యం కాలేదని మృతదేహం దొరికే వరకు గాలింపు చర్యలు చేపడుతామని ఆయన మీడియా తో తెలియజేశారు ఆయన తో పాటు రెండు మండలల ఎస్సైలు మరియు మండల రెవెన్యూ అధికారులు స్థానిక విఆర్వోలు గాలింపు చర్యల్లో పాల్గొన్నారు.

## జిల్లాలో ట్రోమా కేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు

### ప్రస్తుత పర్యాటక సీజన్లో ప్రమాదాల నివారణకు చర్యలు : సయుక్త కలెక్టర్ డా. అభిషేక్



పాడేరు,అక్టోబర్18, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారి పనులు చురుకుగా జరుగుతున్నందున జిల్లాకు ట్రోమా కేర్ సెంటర్ అవసరమని, అందుకు అనుగుణంగా ప్రభు త్వానికి ప్రతిపాదనలు సమర్పించాలని సంయుక్త కలెక్టర్ డా.ఎంజే అభిషేక్ గౌడ్ ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన రహదారి భద్రతా సమావేశంలో జేసి మాట్లాడుతూ ప్రస్తుతం టూరిజం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఘాట్ రోడ్లలో రద్దీ పెరిగే అవకాశం ఉందని, వాహనదారులు అన్ని భద్రతా ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకుని ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. వివిధ ప్రాంతాలనుండి వచ్చే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు తీసుకోవాలని, ఘాట్ రోడ్లు 20 మెట్రిక్ టన్నుల కెపాసిటీ కి డిజైన్ చేసినందున అంతకు మించి లోడు ఉన్న వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక వారం పాటు అవగాహన కల్పించి హెల్మెట్ ధరించని వారికి పెనాలిటీ విధించాలని సూచించారు. జిల్లాలో ఘాట్ రోడ్లలో కొమ్మలు, పొదలు తొలగించాలని, అవసరమైన చోట్ల సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి, జాతీయరహదారుల సంస్థ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరగని విధంగా (జీరో ఆక్సిడెంట్) డ్రైవ్ చేసిన డ్రైవర్లకు ప్రోత్సాహకం అందిస్తే వారు మరింత జాగ్రత్తగా ఉంటారని సూచించారు. గోల్డెన్ అవర్పై విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిజిహెచ్లో పార్కింగ్ను క్రమబద్ధీకరించి అంబులెన్సులు తిరగటానికి వీలు కల్పించాలన్నారు. ఐఆర్ఎడి లాగిన్ ప్రతి వైద్యశాలకు ఇవ్వాలని, తద్వారా రోడ్ ప్రమాదాలను నమోదు చేయడం ద్వారా ఏ ప్రాంతంలో ప్రమాదం జరిగింది, కారణాలు తెలుసుకుని వాటి నివారణకు చర్యలు తీసుకోవచ్చని సూచించారు. సలుగు, కోరవంగి రూట్లలో బస్సులు తిప్పటానికి చిన్న చక్రాల బస్సులు అవసరం ఉన్నందున వాటి సరఫరాకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. జిల్లా రవాణాదికారి లీలా ప్రసాద్, మోటార్ వాహనాల అధికారి రాజేష్, ఆర్టిసి డిపో మేనేజర్ ఉమా మహేశ్వర రెడ్డి, డిఎంహెచ్ఓ డా.జమాల్ భాషా, డిసిహెచ్ఎస్ డా.కృష్ణారావు, ఆర్ అండ్ బి ఈఈ బాల సుందర బాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్ దీనబంధు, 104, 108 వాహనాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నూతన విద్యార్థులకు ఆహ్వానం



చింతూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ పై తరగతుల విద్యార్థులు వారిని ఘనంగా స్వాగతం పలికినట్టు కళాశాల ప్రధానచార్యులు డా.కె.రత్నమాణిక్యం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐ.టీ.డి.ఏ.ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ఏ గ్రూపులో చదివినా జీవితంలో నిలదొక్కు కోవడానికి అనేక మార్గాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు తమ అభిరుచి మేరకు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని క్రమశిక్షణతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి అవసరాలు ఉన్నా నేరుగా తనను కలవాలన్నారు. కళాశాల ప్రధానచార్యులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పై తరగతుల విద్యార్థులు నూతన విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలన్నారు. కళాశాల వివరాలను సమగ్రంగా సభకు వివరించారు. కళాశాలలో ఈ సంవత్సరం ప్రవేశం పొందిన విద్యార్థులు కళాశాల నియమాలను అనుసరించి క్రమశిక్షణతో చుదువుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉప ప్రధానచార్యులు కె గణేష్, డిగ్రీ కళాశాల ఉప ప్రధానచార్యులు ముల్లి శేఖర్, అర్థశాస్త్ర విభాగాధిపతి జి.వెంకటరావు ఆంగ్ల విభాగాదిపతి ఆర్.నాగేశ్వరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాల విద్యార్థులు అధ్యాపకులు ఐ.టీ.డి.ఏ. పి.ఓ అపూర్వ భారత్ ను ఘనంగా సన్మానించారు. కళాశాల సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యులు జి.హారతి వందన సమర్పణ చేశారు. అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ

### సీసీ రోడ్లు డ్రైనేజీ నిధుల కేటాయింపులో మొండిచేయి -కూటమి నాయకులు పాత పనులకు కొత్త పనులుగా ప్రారంభించడం విడ్డూరం : సర్పంచుల రాష్ట్ర సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు కుందేరి రామకృష్ణ



గూడెంకొత్తవీధి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లె పండగ కార్యక్రమంలో అల్లూరి జిల్లాకు సక్రమంగా నిధులు విడుదల చేయకుండా మొండి చేయి చూపడం జిల్లాపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ స్పష్టంగా కనిపిస్తుందని సర్పంచుల రాష్ట్ర సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు కుందేరి రామకృష్ణ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ గిరిజనులంటే ప్రభుత్వానికి ఎందుకు అంత చులకనా అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2712.50 కోట్లు కేటాయించి, అల్లూరి సీతారామరాజు జిల్లకు నిధులు కేటాయించకపోవడం బాధాకరమని, జిల్లాకు కూటమి ప్రభుత్వం ఎందుకు నిధులు కేటాయించలేదని సూటిగా ప్రశ్నించారు. ఆగస్టు 23, 2024న రాష్ట్రవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై పనుల గుర్తింపు కొరకు ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి పనులను గుర్తించి తీర్మానాలు చేయడం జరిగిందని, మన గ్రామ పంచాయితీ, మన గ్రామ సాధికారత, మన గ్రామ సభలో ఇచ్చిన ప్రతిపాదనలకు నిధులు కేటాయించలేదని పంచాయితీ రాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మెటీరియల్ కాంపోనెంట్స్ ద్వారా 25 జిల్లాలకు సీసీ రోడ్లు డ్రైనేజీ ఇతర పనులకు నిధులు ఇచ్చిన మాదిరిగా అల్లూరి సీతారామరాజు జిల్లాకు ఎందుకు నిధులు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 23న మన పంచాయితీ మన సాధికారత మన గ్రామ సభల్లో ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల అధికారులు, నోడల్ బృందాలతో అన్ని పంచాయితీ కేంద్రాల వద్ద ప్రజల సమక్షంలో బహిరంగ గ్రామ సభలు ఏర్పాటు చేసి పనులను గుర్తించి, అంచనాల ప్రకారం నిధుల విడుదలకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించారని అయితే రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలు ఉండగా అల్లూరి సీతారామరాజు జిల్లాను తప్పించి 25 జిల్లాలకు 2,712.50 కోట్ల రూపాయలు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు జరుపుతున్నారని తెలిపారు. ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాకు మాత్రం నిధులు కేటాయించకపోవడం గిరిజనులకు, గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి జరగకుండా కూటమి ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. గతంలో ఉన్న ఉమ్మడి జిల్లాలో మిగిలిన జిల్లాలతో పాటు ఉమ్మడి జిల్లా నుండి విడిపోయి పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లా అని,అల్లూరి జిల్లాకు నిధులు కేటాయించకుండా గిరిజనులకు అన్యాయం చేశారని విమర్శించారు. గిరిజనులు ఉన్న జిల్లాలో టార్గెట్గా నిధులు కేటాయించకుండా కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని, ఇప్పటికైనా కూటమి నాయకులు గత ప్రభుత్వంలో మంజూరైన నిధులకు శంకుస్థాపనలు కొబ్బరికాయలు కొట్టడం కాకుండా కొత్తగా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేయాలని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి అల్లూరి సీతారామరాజు జిల్లాకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఎక్కువగా పేమెంట్ జరిగిన జిల్లాలు ఏవైనా ఉన్నాయంటే అది కేవలం అల్లూరి సీతారామరాజు జిల్లా మాత్రమేనని కావున ఇప్పటికైనా అల్లూరి జిల్లాకు మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా సీసీ రోడ్లు, డ్రైనేజీ, తారు రోడ్లు, మెటల్ రోడ్లు, మొదలగు మెటీరియల్ పేమెంట్ లకు సంబంధించిన పనులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అప్పుడే డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పల్లె పండగ అనే కార్యక్రమానికి నిజమైన పండగ వస్తుందని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆలోచన చేసి అల్లూరి జిల్లాకు నిధులు కేటాయించి రహదారులు లేని గ్రామాలకు రోడ్డు సదుపాయాలు, గ్రామాలలో పేరుకుపోయిన బురదను తీసివేసే సిసి రోడ్లు, డ్రైనేజీలు, మట్టి రోడ్లు తారు రోడ్లకు నిధులు ఇవ్వాలని, దీనిపై కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేయాలని పిలుపునిచ్చారు.

## బైక్ ఢీ: వ్యక్తికి తీవ్ర గాయాలు..

నక్కపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త



నక్కపల్లి జాతీయ రహదారిపై బైక్ ఢీ కొట్టిన సంఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం సాయంత్రం ఆర్బీసీ కాంప్లెక్స్ వద్ద మండలంలోని ఉపమాక శివారు మన బలిజిపాలెం గ్రామానికి చెందిన కొర్ర శ్రీను రోడ్డు దాటుతుండగా విశాఖపట్నం నుంచి విజయవాడ వైపు వెళ్తున్న అరుకు ప్రాంతానికి చెట్టి వినోద్ అనే బైక్ అదుపుతప్పి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో శ్రీను తీవ్రంగా గాయపడ్డాడు శ్రీనుతో పాటు వినోద్ కూడా గాయపడ్డారు. నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పంచాయతీ పాలనలో గౌరవ వార్డు సభ్యుల పాత్ర కీలకం



మాకవరపాలెం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

పంచాయతీ పాలన, అభివృద్ధిలో పాలకవర్గ సభ్యులైన గౌరవ వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమని మాకవరపాలెం పంచాయతీ కార్యదర్శి సేవా బాలదొర అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల రెండవ శిక్షణా తరగతులు కార్యక్రమంలో పంచాయతీల పాలనలో పాలకవర్గ సభ్యుల పాత్ర గూర్చి వివరించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు సదుపాయాల కల్పనకు వార్డ్ సభ్యులు కీలక భూమిక పోషించాలన్నారు. సర్పంచ్ అధ్యక్షతన తరచుగా సమావేశాలు నిర్వహించి వార్డుల్లో సమస్యలపై చర్చించి నిధుల కేటాయింపు తీసుకోవాలన్నారు. పంచాయతీ నిధుల ఖర్చులు, జమ వంటి అంశాలపై రికార్డులపై వార్డు సభ్యులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. పంచాయతీ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల రెండు రోజుల శిక్షణ తరగతులను ఎంపీడీఓ సీతామహాలక్ష్మి అధ్యక్షతన జరిగాయి. కార్యక్రమంలో మండలంలోని పలు పంచాయితీలకు చెందిన ఉపసర్పంచ్ వార్డు సభ్యులు శిక్షణ తరగతులకు హాజరయ్యారు.

## పల్లె పండుగతో గ్రామాల్లో వెలుగు

### పెటమలిపుట్ పల్లె పండుగ కార్యక్రమంలో దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

ముంచంగిపుట్టు, అక్టోబర్ 18, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండగ కార్యక్రమం శుక్రవారం ముంచింగిపుట్ మండలం ధారేల గ్రామ పంచాయితీ పేటమలిపుట్ గ్రామంలో మండల రెవెన్యూ అధికారి ఆర్ నరసమ్మ మరియు పంచాయితీ సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి చేతుల మీదుగా 5 లక్షల వ్యయంతో మంజూరు అయిన సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండు రంగ స్వామి మాట్లాడుతూ ఈ పల్లె పండుగలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 4,500 కోట్లతో 30,000 పనులను చేపట్టనుంది. ఇందులో 3,000 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు, 500 కిలోమీటర్ల తారు రోడ్లు, వ్యవసాయ కుంటలు, పశువుల శాలలు, ఇంకా ఇంకుడు గుంతల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు ఉంటాయని ఆయన తెలియజేశారు. ఈ పల్లెపండుగ కార్యక్రమం గ్రామాల అభివృద్ధిని ప్రోత్సహించడంతో పాటు, గ్రామ ప్రజల మధ్య పరస్పర సంబంధాలను పెంపొందించడంలో, గ్రామీణ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మెరుగుపరిచేందుకు పెద్ద పునాది వేస్తుందని దీనివల్ల గ్రామాల్లో నీటి, రవాణా, వ్యవసాయ వంటి రంగాలలో గణనీయమైన మెరుగుదల జరుగుతుందని అంతేకాకుండా, ఈ కార్యక్రమం ప్రజలలో భాగస్వామ్యాన్ని పెంచి, గ్రామాల్లో ఆర్థిక చలనం సృష్టించడంలో కూడా కీలకంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అరవింద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గిరిష్ దొర, సచివాలయ సిబ్బంది గణపతి, చంద్రు బాబు, భాగ్యశ్రీ, వై సర్పంచ్ మధు ఎంజిఎన్ఆర్జిఎస్ సింహాచలం వీఆర్వోలు గణపతి రుగ్మందర్, టిడిపి నాయకులు లైకొన్, సహదేవ్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు తీవ్రనష్టం..

నక్కపల్లి, అక్టోబరు 18, ప్రభాతవార్త



మండలంలోని డీఎల్పురం గ్రామంలో కొక్కెరపాటి నాగరాజు ఇంటిపై గురువారం కురిసిన వర్షానికి పిడుగుపడింది. పిడుగుపాటుకు ఫ్లాట్ ఇల్లు కూడా పాక్షికంగా దెబ్బతినగా, ఇంట్లో వున్న అనేక ఎలక్ట్రికల్ సామగ్రి ధ్వంసమైనట్లు బాధిత కుటుంబీకులు శుక్రవారం అధికారులకు తెలిపారు. విద్యుత్ మీటర్, మోటారు, ఆరు ఫ్యాన్లు, 12 లైట్లు, ఒక స్టెబిలైజర్ కాలిపోయినట్లు చెప్పారు. ఇంటి గోడ కూడా దెబ్బతిందని చెప్పారు. సుమారు రూ.లక్ష ఆస్తినష్టం సంభ వించింది.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



చింతూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

చింతూరు డివిజన్లోని ఎక్కడికి అక్కడ పరిసరాల పరిశుభ్రత చేసుకునే బాధ్యత అందరిపై ఉందని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ పేర్కొన్నారు. శుక్రవారం సంతలో శ్రమదానం కార్యక్రమం వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులతో, సిబ్బందితో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ మాట్లాడుతూ ఈ డివిజన్లోని ప్రతి కార్యాలయంలోనూ, సంతలోను, ప్రధాన కూడలిలో ఎక్కడికి అక్కడ పారిశుధ్య కార్యక్రమాలు చేయవలసిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు. చింతూరులోనూ ప్రతి దుకాణంలో చెత్త బుట్ట ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఎక్కడికి అక్కడ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించిన ఎడల కొంతమేర దోమల బారిన పడకుండా వివిధ వ్యాధులు రాకుండా ఉండవచ్చని ఆయన అన్నారు. ప్రతి బుధవారం చింతూరులో జరిగే సంతలో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు తగుచర్యలు తీసు కోవడం జరుగుతుందని అన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో, ప్రజా ప్రతినిధులతో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించి స్వచ్ఛభారత్ గా తీర్చిదిద్దే విధంగా అందరు కలిసి కట్టుగా ముందుకు రావాలని ఆయన అన్నారు. సర్పంచ్ కారం కన్నారావు, తహసీల్దార్ చిరంజీవి, మోహన్ చింతూరు ఎంపీడీవో, బుచ్చిబాబు ఏ.ఈ, ప్రసాద్ పంచాయితీ కార్యదర్శి, చింతూరు, ఆసిఫ్, చిన్నారెడ్డి, రియాజ్, సచివాలయం సిబ్బంది, చింతూరు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూను సత్కరించిన తోట నగేష్

నక్కపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ తన జన్మదిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఆయనతో పాటు పలువురు టిడిపి జనసేన నాయకులు ఆయన కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ పథక ఇళ్లను సచివాలయ ఉద్యోగులు దత్తత తీసుకోవాలి

### మండల ప్రత్యేకాధికారి ఇ.జాన్‌రాజు



రాజవొమ్మంగి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

ప్రభుత్వ పథకంలో మంజూరైన ఇళ్లను వేగవం తంగా పూర్తి అవ్వడానికి సచివాలయ ఉద్యో గులు దత్తత తీసుకొవాలని మండల ప్రత్యేకా ధికారి ఇ.జాన్ రాజు సూచించారు. శుక్రవారం తంటికొండ గ్రామంలో ఎం.పి.పి. పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీలను చేశారు. మెనూ, చిన్నారులు ఆరోగ్యం, విద్యార్థులకు కిట్లు అందాయా అని ఆరా తీశారు. ప్రభుత్వ పథకంలో నిర్మాణదశలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. తంటికొండ గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం సచివాలయాన్ని తనిఖీ చేసి ఉద్యోగులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రజలకు అందించిన సర్వీసులలో అమౌంట్ పెండింగు ఉందా అని అడగటం జరిగింది. రైతుబరోసా కేంద్రం, హెల్త్ వెల్ నెస్ సెంటర్ భవనాలు జాతీయ రోడ్డు నిర్మాణ పనుల్లో తొలగించారని ప్రత్యేకాధికారికి తెలిపారు. రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం వద్ద వెలుగు, ఉపాధిహామీ, మండల పరిషత్ ఉద్యోగులతో ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ యాదగిరేశ్వరరావుతో కలిసి ఫ్రైడే డ్రైడేలో భాగంగా చెత్త, పిచ్చిమొక్కలను తొలగించి దూరంగా పడవేశారు. ఉపాధ్యాయులు శిక్షణను పరిశీలించి, రాజవొమ్మంగి పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ప్రత్యేకాధికారి తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఇ.జాన్ రాజు, ఎంపీడీఓ ఎల్.యాదగిరేశ్వరరావు, సర్పంచ్‌లు గొల్లపూడి రమణి, ఆగూరి సుబ్బలక్ష్మి, మాజీ ఎంపీటీసీ కొంగర సావిత్రి, హౌసింగ్ వర్క్ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, తం టికొండ సచివాలయ ఉద్యోగులు బాలురెడ్డి, పి.వెంకటేష్, ఎం.ఆనంద్ కుమార్, పి.దేవికా రాణి, కె.గిరిజ, బి.నూకరత్నం, సీహెచ్. సన్యాసమ్మ పాల్గొన్నారు.

## ఉర్లాకులపాడు అటవీ నర్సరీని సబ్ డిఎఫ్ఓ పరిశీలన

రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త



రాజవొమ్మంగి రేంజ్ ఉర్లాకులపాడు గ్రామంలో గల అటవీ నర్సరీని శుక్రవారం సబ్ డిఎఫ్ఓ ఏ.వి. సుబ్బారెడ్డి పరిశీలించారు. నర్సరీలో పెరుగుతున్న టేకు మొక్కలను చూసారు. చెరుకుంపాలెం గ్రామ ఆర్.అండ్. బి.రహదారి ప్రక్కనే గల 5 హెక్టార్ల 1992 సం.టేకు ప్లాంటేషన్ ను చూసారు. అనంతరం రాజవొమ్మంగి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అడవులు పరిరక్షణకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో సబ్ డి.ఎఫ్.ఓ ఏ.వి సుబ్బారెడ్డి, రేంజర్ జి.ఉషారాణి, సెక్షన్ ఆఫీసర్స్ రాము, సుబ్బయ్యమ్మ, బాలాజీ, అర్జున్, బీట్ ఆఫీసర్స్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన ఉపాధ్యాయుల శిక్షణ



రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం రెండో రోజు ఉపాధ్యాయుల శిక్షణా కార్య క్రమం జరిగింది. మూడో తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకూ తెలుగు, ఇంగ్లీషు, గణితంలో గ్రేడ్-డిలో ఉన్న విద్యార్థులకు సులభతరంగా బోధన చేసి బి.గ్రేడ్‌లో తీసుకుని రావడానికి ఉపాధ్యాయులు చేయాల్సిన పద్దతులపై డి.ఆర్పీలు మఠం శేఖర్ బాబు, బీరబోయిన మురళీకృష్ణ వివరించారు. శిక్షణ ముగిసింది. ఈకార్యక్రమంలో యం.ఇ.ఓలు కె.వి.వి.సత్యనారాయణ దొర, టి.సూరయ్య రెడ్డి, సి.ఆర్పీలు శ్రీనివాస్, విష్ణు వర్ధన్, మంగరాజు, సతీష్, ఆదినారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల గడువు పెంపు

పాడేరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠము ద్వారా 2024-2025 విద్యా సంవత్సరంనకు సంబంధించి పదవ తరగతి, ఇంటర్మీడియట్ తరగతులలో ఎటువంటి అపరాద రుసుము లేకుండా అడ్మిషన్ పొందడానికి అక్టోబర్ 25వ తేదీ తుది గడువుగా పొడిగించడం జరిగిందని, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ రావు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఆర్.శశి కుమార్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. రూ.200లు లేట్ ఫీజుతో 29వ తేదీ వరకు, రూ. 500లు లేట్ ఫీజుతో 31వ తేదీ వరకు ఆన్లైన్ల్ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పదవ తరగతిలో చేరుటకుగాను 14సం.లు నిండిన వారికి, ఇంటర్మీడియట్‌లో చేరుటకుగాను పదవ తరగతి పాసై 15 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తులు చేయుటకు అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనవల్సిం దిగా విజ్ఞప్తి చేసారు విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీ రావు తెలిపారు.

## మద్యం షాపు గ్రామ పంచాయతీ పరిధిలోనే పెట్టాలి : సర్పంచ్

వి.ఆర్.పురం, అక్టోబర్ 18,ప్రభాతవార్త



మండల పరిదిలోని వడ్డిగూడెం గ్రామ పంచాయతీకి మంజూరైన మద్యం షాపును, గ్రామ పంచాయతీ పరిధిలోనే పెట్టాలని, స్థానిక సర్పంచ్ సోడి నరసమ్మ డిమాండ్ చేశారు. వడ్డిగూడెం గ్రామ పంచాయతీకి మంజూరైన మద్యం షాపును, మరొక పంచాయితీలోని గ్రామానికి తరలించాలని చూస్తున్నారని ఆమె ఆరోపించారు. అట్టి నిర్ణయాన్ని మార్చుకోని, జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు శుక్రవారం గ్రామ పంచాయతీలో తీర్మానం చేసినట్లు ఆమె వెల్లడించారు.

## విద్యుత్ కంచెలతో వన్యప్రాణులను వేటాడితే చర్యలు..సి.ఐ. సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త



పొలాల్లో విద్యుత్ కంచెలతో వన్యప్రాణులను వేటాడితే చట్టపరంగా చర్యలు తప్పవని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సన్యాసినాయుడు అన్నారు. శుక్రవారం చికిలింత పంచాయితీ దుర్గానగర్ గ్రామంలో జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు అధ్యక్షతన పోలీస్ జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సి.ఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, అమ్మడం నేరమని అన్నారు. గంజాయి సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ కు తెలుపవచ్చునని అన్నారు. జడ్డంగి సి.ఐ.9440900764, ఎస్.ఐ 9440900766కు తెలుపవచ్చునన్నారు. సమాచారం తెలిపే వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సి.ఐ సన్యాసినాయుడు, ఎస్.ఐ చిన్నబాబు, హెడ్ కానిస్టేబుల్ గోవిందరాజులు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు ఆకస్మిక మృతి

ముంచంగిపుట్టు, అక్టోబర్ 18, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం వణుగుమ్మ పంచాయతీ కేంద్రంలో జీయూపీ పాఠశాలలో ఎంటీఎస్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కె.సత్యం (55) గుండెపోటుతో మృతి చెందారు. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల నాలుగు రోడ్ల కూడలిలో ఓ షాపు వద్ద శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గమనించి వ్యక్తి ఎవరనేది ఆరా తీయగా వణుకుమ్మ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నట్లు గుర్తించి సహచర ఉపాధ్యాయులకు సమాచారం అందించడంతో తోటి ఉపాధ్యాయులు మండలంలో గల పలు ఉపాధ్యాయ సంఘం నాయకులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించి విషయాన్ని స్థానిక ఎస్సై కే.రవీంద్రకు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయుడి మృతదేహాన్ని మండల కేంద్రంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో మార్చురీకి తరలించి మృతుడి కుటుంబ సభ్యులకు బంధువులకు సమాచారం అందించారు. మృతుడు పాఠశాలకు వెళ్లేందుకు గురువారం ఉదయం ఇంటి నుంచి బయలుదేరి మండల కేంద్రానికి చేరుకునేసరికి సాయంత్రం కావడంతో గురువారం రాత్రి వను గుమ్మ వెళ్లేందుకు మండల కేంద్రంలో ఉపాధ్యాయుడు సత్యం నిరీక్షించారని పలువురు తెలిపారు. అయితే ఆ రాత్రి సమయంలో వణుగుమ్మ గ్రామానికి వెళ్లేందుకు ఎటువంటి వాహనాలు లేకపోవడంతో ఆ ఉపాధ్యాయుడు ఓ షాపు వద్ద రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి ఉండవచ్చని అయితే ఆ సమయంలో ఎవరూ అందుబాటులో లేకపోవడంతో ఆయన మృతిచెందగా ఉండవచ్చునని పలువురు భావిస్తున్నారు. మృతి చెందిన ఉపాధ్యాయుడు సత్యం స్వగ్రామం అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం కండివరం గ్రామం కావడంతో అక్కడ ఉన్న బంధువులకు సమాచారం అందించడంతో విషయం తెలుసుకున్న కుమారుడు కుటుంబ సభ్యులు మండల కేంద్రానికి చేరుకుని మృతదేహం వద్ద బోరును వినిపించారు. ప్రైవేట్ అంబులెన్సులు మృతదేహాన్ని స్వగ్రామానికి కుటుంబ సభ్యులు తీసుకువెళ్లారు. మృతుడు సత్యనారాయణకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఉపాధ్యాయుడు మృతిపై మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి సహచర ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సైతం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.1999 డిఎస్సీ ద్వారా సత్యం ఉపాధ్యాయుడిగా నియమించబడ్డారు. విధుల్లో చేరి రెండు సంవత్సరాల్లోనే ఇలా ఉపాధ్యాయుడు మృత్యువాత పడటం బాధాకరమని కుటుంబ సభ్యులు బోధించడం పలువురిని కలచివేసింది.

## 1350 మెట్రిక్ టన్నులు కాఫీ కొనుగోళ్లు లక్ష్యం

### జిసిసి పాడేరు డివిజన్ మేనేజర్ డీ.సింహాచలం వెల్లడి



పాడేరు,అక్టోబర్18, ప్రభాతవార్త

ఐటిడిఎ- గిరిజన సహకార సంస్థ జిసిసి ఆద్వర్యంలో ఈ ఏడాది 1350 మెట్రిక్ టన్నులు కాఫీ నీ కొనుగోలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని జిసిసి పాడేరు డివిజనల్ మేనేజర్ డీ.సింహాచలం వెల్లడించారు.ప్రభాతవార్త తో డీఎం సింహాచలం మాట్లాడారు.ఈ ఏడాది అపెక్సు కమిటీ గత ఏడాది కంటే ఈ ఏడాది అన్ని రకాల కాఫీ కి ఐదు రూపాయలు చొప్పున అదనంగా ధర పెంచి కాఫీని కొనుగోలు చేయటానికి నిర్ణయించటం జరిగిందన్నారు. అపెక్స్ కమిటీ నిర్ణయించిన ధర ప్రకారం పార్చిమెంట్ కాఫీ కేజీ 285 రూపాయలు,చెర్రీ రకం కాఫీ కేజీ 150 రూపాయలు, రోగస్థా రకం కాఫీ కేజీ 80 రూపాయలు చొప్పున కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని డీఎం సింహాచలం తెలిపారు.పాడేరు జీసిసి డివిజన్ పరిధిలో పాడేరు, హుకుంపేట,పెదబయలు,అరకు,అనంతగిరి, డుంబ్రిగూడ,ముంచంగిపుట్టు మండలాల పరిధిలో పులింగ్ కేంద్రాలు 24 ఉన్నాయని ఆయా కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాల్లోకి జిసిసి - ఐటిడిఏ సంయుక్తంగా సిబ్బంది వెళ్లి కాఫీ కొనుగోళ్లు,విక్రయాలపై కాఫీ గిరిజన రైతుల్లో నాణ్యమైన కాఫీ పై అవగాహన కల్పించి రైతుల నుంచి కాఫీని కొనుగోలు చేయనున్నామని అయన తెలిపారు.కాఫీ కొనుగోళ్లు కోసం గ్రామాల్లోకి అలాగే ప్రతి రైతు ఇంటి కీ వెళ్లి వారి నుంచి కాఫీ నీ కొనుగోలు చేసి వెంటనే ఆన్లైన్ పేమెంట్ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతే కాకుండా రైతుల నుంచి కాఫీ కొనుగోళ్లు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని డీఎం సింహాచలం స్పష్టం చేశారు.కాఫీ రైతుల నుంచి కొనుగోలు చేసేందుకు 8 మంది పులింగ్ అసిస్టెంట్లు,55 మంది జి సి సి సెల్స్ మెన్లను వినియోగిస్తున్నామని అయన తెలిపారు.గత ఏడాది పాడేరు డివిజన్ పరిధిలో 416 మెట్రిక్ టన్నులు కాఫీ కొనుగోళ్లు చేయగా ఈ ఏడాది జిసిసి - ఐటిడీఏ సంయుక్తంగా కాఫీ కొనుగోళ్లకు శ్రీకారం చుట్టడం తో అనుకున్న లక్ష్యం సాధిస్తామని నమ్మకం ఉందన్నారు. ఐ టి డి ఎ కాఫీ పండ్లను కొనుగోలు చేయనుందని జి సి సి పార్చిమెంట్, చెర్రి, రోగస్టా కాఫీని కొనుగోలు చేయనుందన్నారు.కాఫీ రైతుల నుంచి నాణ్యమైన కాఫీ కొనుగోలుకు జి సి సి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.పార్చిమెంట్ కాఫీ 10 శాత,చెర్రి రకం కాఫీ 10.5 శాతం తేమను లోబడి కొనుగోలు చేస్తామని డీ ఎం సింహాచలం స్పష్టం చేశారు. మధ్యవర్తులు,దలస్తు నుంచి కాఫీ రైతులు మోసపోకుండా మోసాలను నివారించటానికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అభిషేక్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ఈ ఏడాది కాఫీ రైతులు మోసపోకుండా డ్రై కాఫీ నే విక్రయించేలా రైతుల్లో అవగాహన చేస్తూ దళారీలు,మధ్యవర్తులు నుంచి మోసపోకుండా రైతుల్లో చై తీసుకు రావటానికి అవగాహన కల్పిస్తున్నామన్నారు.గ్రామాల్లో జి సి సి - ఐటిడిఎ సంయుక్తంగా అవగాహన సదస్సులు నిర్వహించనున్నామనీ డీ ఎం తెలిపారు.గిరిజన కాఫీ రైతులు నాణ్యమైన కాఫీ నీ జిసిసికి విక్రయించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని దళారీలు, మధ్యవర్తులు నమ్మి మోసపోవద్దని జిసీసీ పాడేరు డివిజనల్ మేనేజర్ డీ.సింహాచలం కోరారు.

## మ్యూజియం షాపింగ్ కాంప్లెక్స్‌లో వైన్ షాప్ తొలగించాలని పిఓ ఆదేశం

అరకులోయ, అక్టోబర్ 18, ప్రభాతవార్త

అరకులోయ మ్యూజియం షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేసిన వైన్ షాపును వెంటనే తొలగించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ ఎక్సైజ్ అధికారులను శుక్రవారం ఆదేశించారు. షాప్ నంబర్ 21లో ఏర్పాటు చేస్తున్న వైన్ షాపును వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఐటిడిఏ షాపింగ్ కాంప్లెక్స్‌లో బినామీలు వైన్ షాపులను ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైన్ షాపును ఖాళీ చేయించి వెంటనే నివేదిక సమర్పించాలని చెప్పారు.

## మారికవలస గిరిజన సంక్షేమ ప్రతిభా పాఠశాలను సందర్శించిన ఎం.వెంకటశేషమ్మ

మధురవాడ, అక్టోబర్ 18, ప్రభాతవార్త




గిరిజన సంక్షేమ ప్రతిభా పాఠశాల ను పర్యవేక్షించిన జిల్లా న్యాయసేవల సాదికార సంస్థ కార ్యదర్శి , న్యాయమూర్తి ఎం. వెంకటశేషమ్మ శుక్రవారం మారికవలస గిరిజన సంక్షేమ ప్రతిభా పాఠశాల (బాలికలు) ను సందర్శించారు. హాస్టల్ కిచెన్ తరగతి గదులు డైనింగ్ హాలు , డార్మిటరీ, బాత్రూం లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని ప్రిన్సిపాల్ కి విద్యార్థులకు సూచించారు.

## అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్



ఆరిలోవ, అక్టోబర్ 18, ప్రభాతవార్త

విజయదుర్గాదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు పురష్కరించుకొని శుక్రవారం ఆరిలోవ పెదగదిలి గ్రామంలో ధూళి రఘు బ్రదర్స్ ఆధ్వర్యంలో మహా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్ దంపతులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు సుమారు 5వేల మందికి పైగా అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అన్ని వేళలా ఈ దుర్గమ్మ తల్లి నగర ప్రజలను, విశాఖ నగర అభివృద్ధికి పాటుపడాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యువజన సేవ సంఘం సభ్యులతో పాటు గ్రామ పెద్దలు హాజరయ్యారు.

# పోలీసులూ పట్టించుకోరా.. నా బాధ వినరా?

## నా వైకల్యాన్ని చూసి జాలిపడొద్దు - విశాఖలో ఒక అంధుడి ఆవేదన




విశాఖపట్నం, అక్టోబర్, 18, ప్రభాతవార్త

విశాఖలో ఓ అంధుడు తన ఆవేదనను మీడియా ఎదుట వెల్లగక్కారు. తాను ఓ అంధుడినని తెలిసి కూడా తనను పెళ్లి చేసుకోవడానికి అంగీకరించినా సదరు మహిళ తనను వేధిస్తోందని పేర్కొన్నారు. విశాఖ ప్రెస్ క్లబ్‌లో సారెళ్ళ శ్రీధర్ (42) అనే అంధుడు మాట్లాడుతూ తాను నగరంలోని హెచ్‌బీ కాలనీలో కుటుంబంతో కలిసి ఉంటున్నానని తెలిపారు. పుట్టుకతోనే అంధుడినని, డిసెంబర్ 28, 2006లో కొత్తవలసకు చెందిన వెడువాక దేముడు కుమార్తె వెంకట ధనలక్ష్మిని పెళ్లి చేసుకున్నానని తెలిపారు. కొంత కాలం పాటు సాఫీగానే సంసారం సాగిపోయిందని, కానీ ఆ తర్వాత నుంచి ఆమె కుటుంబ సభ్యులు తన ఉద్యోగం, ఆస్తిని చూసి పక్కా ప్రణాళికతో మోసం చేయాలని చూస్తున్నట్టు ఆరోపించారు. తనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి తన వైకల్యాన్ని అడ్డుగా పెట్టి అన్ని విధాలా వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. తాను కూడా తానెదుర్కొంటున్న ఇబ్బందులపై ఫిర్యాదిచ్చేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే పోలీసులు తన ఫిర్యాదును తీసుకోవడం లేదని వాపోయారు. అంధుడిననే విషయాన్ని కూడా పట్టించుకోకుండా మరోసారి స్టేషన్‌కు వస్తే ఇబ్బందులెదుర్కోవాల్సి వస్తుందని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. తానెక్కడికి వెళ్తున్నా న్యాయం జరగడం లేదని, అందుకే మీడియా ముందుకొచ్చానని చెప్పుకొచ్చారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, తనకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులతో కలిసి మీడియా ఎదుట తన గోడు చెప్పుకొన్నారు.

## జాతీయస్థాయి లైవ్ కాంపిటీషన్లో

# 'బాల్యం' విద్యార్థినులకు అవార్డులు

## అభినందనలు తెలిపిన నగర మేయర్





విశాఖపట్నం, అక్టోబర్, 18, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ బాల్యం విద్యా కేంద్రాల్లో ముగ్గురు విద్యార్థినులు న్యూ ఢిల్లీ నుండి "చైల్డ్ డ్రీమ్ బూస్టర్ హబ్" సంస్థ నిర్వాహకులు నిర్వహించిన లైవ్ కాంపిటీషన్లో అత్యుత్తమైన ప్రతిభను కనబరిచినందుకుగాను మూడు జాతీయస్థాయి అవార్డులను పొందడం అభినందనీయమని, మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె తన చాంబర్లో అవార్డులు పొందిన విద్యార్థినులను జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్ వర్మతో కలిసి అభినందించి ప్రశంసించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా నడపబడుతున్న బాల్యం విద్యా కేంద్రాల్లో విద్య ను అభ్యసిస్తున్న ముగ్గురు బాల్యం విద్యార్థులు ఇటీవల అనగా 29 సెప్టెంబర్ 2024 న జరిగిన జాతీయ స్థాయి లైవ్ కాంపిటీషన్ లో తమ ఉత్తమ ప్రతిభను కనబరిచారని "చైల్డ్ డ్రీమ్ బూస్టర్ హబ్", న్యూ ఢిల్లీ నిర్వాహకులు ధ్రువీకరించారన్నారు. మొత్తం దేశంలో 18 రాష్ట్రాలకి సంబంధించి 86 జిల్లాల నుంచి 543 మంది 3 నుంచి 5 సంవత్సరాల విద్యార్థిని విద్యార్థుల తో చేపట్టిన ఈ జాతీయ స్థాయి లైవ్ కాంపిటీషన్ లో (1) దత్తి తనుశ్రీ, 4 సంవత్సరాలు, తారకరామ నగర్ బాల్యం కేంద్రం, "పద్యాలు మరియు పాటల" కేటగిరీలో విజేత గా నిలవడం జరిగింది. (2) కొల్లబత్తుల సోనిక, 4 సంవత్సరాలు, కప్పరాడ బాల్యం కేంద్రం, "శ్లోక పఠనం" కేటగిరీలో సూపర్ పెర్ఫార్మర్ గా నిలవడం జరిగింది. (3) కొడమంచిలి కార్తిక, 4 సంవత్సరాలు, శివాలయం బాల్యం కేంద్రం, "పద్య పఠనం" కేటగిరీలో సూపర్ పెర్ఫార్మర్ గా నిలవడం జరిగింది. ఈ విద్యార్థినుల ప్రతిభను అభినందిస్తూ వారికి "చైల్డ్ డ్రీమ్ బూస్టర్ హబ్", న్యూ ఢిల్లీ నిర్వాహకులు అందించిన మెడల్స్, షీల్డ్ మరియు ప్రతిభ ధృవీకరణ పత్రాలను మేయర్ విద్యార్థినులకు అందించారు. బాల్యం విద్యా కేంద్రాలలో నమోదు అయ్యే 3 నుంచి 5 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం లో ఆటలు మరియు పాటలు తో కూడిన విద్యా బోధనను బాల్యం విద్యార్థిని విద్యార్థులకు అందించి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని మేయర్ అధ్యాపకులను ఆదేశించారు. చిన్న పిల్లలు మొబైల్ ఫోన్ మరియు టీవీ లకు అలవాటు కాకుండా వారిలో పూర్వ ప్రాథమిక విద్య పై సృజనాత్మకత పెరిగే విధముగా విద్యా బోధన చేపట్టాలని బాల్యం అధ్యాపకులకు తెలియపరుస్తూ, బాల్యం విద్యార్థిని విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా విద్యను బోధించేటట్టు చర్యలు చేపట్టాలని అదనపు కమిషనర్ కు మేయర్ సూచించారు. బాల్యం విద్యా పథకంలో ఇటువంటి వినూత్న కార్యక్రమములు చేపడుతున్న జీవీఎంసీ బాల్యం విద్యా పథకం సహాయకులు అప్పాజీ మోహన్ కుమార్ ను మేయర్ అభినందించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమీషనర్ (విద్య%ఫైనాన్సు) శ్రీ ఎస్.ఎస్.వర్మ గారు మరియు ఎడ్యుకేషన్ విభాగం సూపరింటెండెంట్ (శ్రీమతి చిన్నమ్ములు గారు, బాల్యం అధ్యాపకులు, విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపట్నం, సీతమ్మధార ప్రభుత్వాసుపత్రిలో

# ఆకస్మిక తనిఖీలు



మధురవాడ, అక్టోబర్, 18, ప్రభాతవార్త

ఈ రోజు అనగా తేది. 18.10.2024 న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు వారు వారి బృందంతో కలిసి మాతృమరణాలు ఏ విధంగా సంభవించాయో ఆకస్మికంగా గోపాలపట్నం లో గల లక్ష్మీ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం మరియు రైల్వే న్యూ కోలనీ లో గల క్వీన్స్ మెటర్నిటీ ఆసుపత్రి, సీతమ్మధార లో గల క్వీన్స్ ఎన్.ఆర్.ఐ ఆసుపత్రులను సందర్శించి అక్కడ మాతృమరణాలు సంభవించడానికి గల కారణాలు తెలుసుకుని పలు సూచనలు చేసారు. ఇకముందు మాతృమరణాలు సంభవించకుండా ఉండేందుకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిరంతర పర్యవేక్షణ మరియు డాక్టర్ వారితో చెకప్ చేయించుకోవడం మరియు హై రిస్క్ (ప్రెగ్నెన్సీ) గుర్తించి వారికి అవసరమైన మందులు సలహాలు ఇవ్వాలని మరియు సాధారణ ప్రసవములు అయ్యేటట్లు ప్రోత్సహించాలని, ప్రైవేటు ఆసుపత్రుల వారు ప్రత్యేకించి అవసరమైతే తప్ప సిజేరియన్ లు చేయరాదని మరియు పలు సూచనలు చేశారు. అర్హులైన పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, వర్షాకాలం కాబట్టి క్లోరినేషన్ చేసిన నీటినే త్రాగాలని, నీటినిల్వలు లేకుండా, దోమలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కలుగచేసారు. కనుక మాతృ మరణాలు ఇకముందు ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆసుపత్రుల యందు జరగకుండా తగు జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. ఈ సందర్భంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.ఎస్.జీవనరాణి, ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డా.అప్పారావు, (శ్రీమతి బి.మనోరమ, DPHNO, పట్టణ ఆరోగ్య కేంద్రం మరియు ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మరియు శ్రీ నాగభూషణం MPHEO పాల్గొన్నారు.

## మ్యూజియం షాపింగ్ కాంప్లెక్స్‌లో

# వైన్ షాప్ తొలగించాలని పిఓ ఆదేశం

అరకులోయ, అక్టోబర్, 18 ప్రభాతవార్త

అరకులోయ మ్యూజియం షాపింగ్ కాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన వైన్ షాపును వెంటనే తొలగించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ ఎక్సైజ్ అధికారులను శుక్రవారం ఆదేశించారు. షాప్ నంబర్ 21 లో ఏర్పాటు చేస్తున్న వైన్ షాపును వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఐటీడీఏ షాపింగ్ కాంప్లెక్స్ లో బినామీలు వైన్ షాపులను ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైన్ షాపును ఖాళీ చేయించి వెంటనే నివేదిక సమర్పించాలని చెప్పారు.




# అర్బన్ క్రూయిజర్ టైజర్ లిమిటెడ్ ఎడిషన్ విడుదల చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

విశాఖపట్నం, అక్టోబర్, 18, ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈరోజు తమ అత్యంత ప్రజాదరణ పొందిన మోడల్ అర్బన్ క్రూయిజర్ టైజర్ యొక్క లిమిటెడ్ ఎడిషన్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక ఎడిషన్, స్టైల్ ప్రీమియం నెస్‌ని మెరుగుపరచడంపై దృష్టి సారించి రూపొందించబడిందని టొయోటా కిర్లోస్కర్ మోటార్, సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ విభాగ ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. కస్టమర్‌లకు మరింత ఆనందం ఇస్తూ ఈ పరిమిత ఎడిషన్ రూ. 20,160 విలువ కలిగిన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజీతో వస్తుందన్నారు. అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివ్ ఎడిషన్‌ను ఇటీవలే పరిచయం చేసిన తర్వాత అర్బన్ క్రూయిజర్ టైజర్ ఫెస్టివ్ ఎడిషన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. 1.0 లీ టర్బో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ మరియు 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌లో ఇది లభిస్తుందన్నారు. సమీప డీలర్ షిప్ లో గాని, ఆన్ లైన్ లో గాని బుక్ చేసుకోవచ్చని చెప్పారు.

# అమేజాన్ ఫ్రెష్‌కి ముఖ్యమైన మార్కెట్‌గా విశాఖపట్నం

## ఫ్రెష్ కొనుగోలులో ముందు వరుసలో విశాఖవాసులు

విశాఖపట్నం, అక్టోబర్, 18, ప్రభాతవార్త

అమేజాన్ ఇండియా గ్రేట్ ఫెస్టివల్ సమయంలో, విశాఖపట్టణం అమేజాన్ ఫ్రెష్ కోసం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా వృద్ధి చెందిందని అమేజాన్ ఫ్రెష్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీ రామ్ చెప్పారు. ఈ మేరకు హొటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024లో ప్రభావితపరిచే 2.3 రెట్ల ఇయర్-ఆన్-ఇయర్(వై ఓ వై) వృద్ధిని సాధించిందన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సమయంలో, కస్టమర్ లు కిరాణా సరుకులపై ఫ్లాట్ రూ. 400 క్యాష్ బాక్ ను మరియు అమేజాన్ ఫ్రెష్ పై 50 శాతం వరకు తగ్గింపును పొందవచ్చు అన్నారు. విశాఖపట్టణంలోని వినియోగదారులు నిత్యావసరాలను నిల్ వచేసుకోవడం మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన ఎంపికలను కూడా అనుసరిస్తున్నారన్నారు. ప్రత్యేకమైన, ఉన్నతమైన నాణ్యత గల ఉత్పత్తులను అనుసరిస్తున్నారని, తమ కిరాణా షాపింగ్ ప్రాధాన్యతలలో గణనీయమైన మార్పును చూపిస్తున్నారన్నారు.

# చేతుల శుభ్రతతో ఆరోగ్యం..

విశాఖపట్నం, అక్టోబర్, 18, ప్రభాతవార్త

రెకిట్స్ ఫ్లా ఆగ్ షిప్ కాంపైన్, డెట్టాల్ బనేగా స్వాస్త్ ఇండియా (బిఎస్ఐ) అంతర్జాతీయ హ్యాండ్ వాషింగ్ దినోత్సవం 2024ను సంబరంలో భాగంగా, ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం చేతులు కడుక్కోవడం యొక్క ప్రాధాన్యత పై భారతదేశంవ్యాప్తంగా 30 మిలియన్ పిల్లలకు అవగాహన కల్పిస్తోంది. 'క్లీన్ హ్యాండ్స్ ఫర్ ఆల్: అడ్వాన్సింగ్ హెల్త్ ఈక్విటీ త్రూ హైజీన్' ఇతివృత్తంగా, ఈ కార్యక్రమం అన్ని స్థాయిలకు చెందిన పిల్లలకు ప్రధానమైన పరిశుభ్రత గురించి అవగాహన ఉండాలని, ఎవరూ ఈ విషయంలో వెనకబడకూడదని నిర్ధారించడంలో డెట్టాల్ బిఎస్ఐ యొక్క నిబద్ధతను తెలియజేస్తోంది. అంతర్జాతీయ హ్యాండ్ వాషింగ్ దినోత్సవం 2024 సందర్భంగా, బిఎస్ఐ కింద డెట్టాల్ స్కూల్ హైజీన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం 100 కి పైగా భాగస్వాముల మద్దతుతో 29 రాష్ట్రాలు మరియు 7 కేంద్ర పాలిత ప్రాంతాలలో 30 మిలియన్ పిల్లలను నిమగ్నం చేసింది. పబ్లిక్, ప్రైవేట్, ప్రభుత్వ సహాయంతో పని చేసే మరియు ఎన్ ఎయిడెడ్ రంగాలలో మరియు భారతదేశవ్యాప్తంగా సర్వోదయ విద్యాలయాస్, నవోదయ విద్యాలయాస్, ఆర్మీ పాఠశాలలు మరియు కేంద్రీయ విద్యాలయాలు సహా పాఠశాలల్లో పాల్గొనడం ద్వారా సక్రమంగా చేతులు శుభ్రం చేసుకునే టెక్నిక్కులను ఈ కాంపైన్ ప్రోత్సహించింది. చొరవ యొక్క నిరంతర అవిష్కరణలో భాగంగా, డెట్టాల్ బిఎస్ఐ హైజీయ అనగా గ్రీకుల ఆరోగ్యం, పరిశుభ్రత, మరియు శుభ్రతల దేవత ప్రేరణతో డెట్టాల్ హైజీన్ చాట్ బాట్, హైజీయా ఫర్ గుడ్ హైజీన్ ను విడుదల చేసింది.

# మ్యూల్‌బ్యాంకు అకౌంట్స్ సప్లయ్ చేస్తున్న వ్యక్తులు అరెస్ట్

విశాఖ క్రైం, అక్టోబర్, 18, ప్రభాతవార్త

సైబర్ క్రైం కేసులో రోజు రోజుకి కీలక మోసగాళ్ళు అరెస్ట్ అవుతూనే వున్నారు. శుక్రవారం ఈ కేసుకు సంబంధించిన మరికొంతమందిని విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు, సైబర్ క్రైమ్ బృందం ఈ కేసులో అక్రమ లావాదేవీల కోసం బ్యాంకు ఖాతాలను అమ్ముకొని డబ్బులు సంపాదిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు.. కేసు వివరాలలోకి వెళితే.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నిరుద్యోగ యువతలను టార్గెట్ చేసుకొని, వాళ్ళ అవసరాన్ని ఆసరాగా తీసుకొని ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ, అధిక మొత్తం డబ్బులు ఇస్తామని చెప్పి ఆధార్ కార్డు, అడ్రస్సు మార్పు చేసి, పాన్ కార్డు వారితో అప్లై చేయించి వారికి తెలియకుండా వివిధ డాకుమెంట్లలో సంతకం పెట్టించుకుని వారి పేరిట వేరువేరు కంపెనీల పేరుమీద 3 కార్పొరేట్, రెండు కరెంట్ అకౌంట్స్ తెరిపించారు. తదుపరా వాటిని సైబర్ నేరాలకు ఉపయోగించి వారిని మోసం చేస్తున్నారు. ఈ కేసులో బోడా వెంకట శివ సాయి కృష్ణ, మడికి యాదేశ్ కుమార్,సిర్రా ప్రదీప్ కుమార్,సింగంశెట్టి సాయిబాబులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. దర్యాప్తు వివరాలలో భాగంగా ముద్దాయి సప్లై చేసిన 5 కార్పొరేట్, కరెంట్ అకౌంట్స్ 1930/ఎన్.సి.ఆర్.పి/ఐ.ఎం.ఎస్ లో విచారణ చేయగా వాటి మీద వివిధ రాష్ట్రాలు ఐన ఢిల్లీ ,రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, గుజరాత్, కర్నాటక, బీహార్, హర్యానా, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, బీహార్, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్ మొత్తం లో 17 రాష్ట్రాల్లో 50 సైబర్ నేరాల ఫిర్యాదులు నమోదయ్యాయి. ఈ అకౌంట్స్ నందు సుమారు 35 నుంచి 40 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్లు గుర్తించడం జరిగిందన్నారు. ధనికి గాను నేరస్తులు హవాలా ద్వారా డబ్బులు తీసుకున్నారు . ఈ సదరు ఎకౌంట్లో క్రికెట్ ఆన్లైన్ బెట్టింగ్ కి సైబర్ స్కాం కి ఉపయోగిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది.మూడు కార్పొరేట్ ఖాతాలు,రెండు కరెంట్ ఖాతాలు వున్నాయని దర్యాప్తులో తేలిందన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఎవరైనా అమాయకులను మోసం చేసి వారి యొక్క బ్యాంక్ ఐడి తో ఫేక్ అకౌంట్ లో ఓపెన్ చేసి మోసగాళ్లకు ఇస్తే ఉపేక్షించేది లేదని కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

### ప్రజలకు విజ్ఞప్తి

ప్రజలకి విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు విజ్ఞప్తి చేస్తూ అవగాహన ద్వారానే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. తెలియని వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలో ముఖ్యంగా టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సాప్ నందు కాంటాక్ట్ చేసి ఎవరైనా తెలియని వ్యక్తులు ఉద్యోగాలు ఇప్పిస్తాని అధిక మొత్తంలో డబ్బు ఇస్తాని మీ బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయాలని మభ్య పెట్టినట్లయితే అటువంటి వాటికి మోసపోకుండా తగిన జాగ్రత్త వహించాలన్నారు. ఎవరైనా ఎకౌంట్లు ఓపెన్ చేస్తే డబ్బులు అధిక మొత్తంలో అందజేస్తాని తెలియజేసిన వెంటనే సదరు ఇన్ఫర్మేషన్ ని సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కె.భవాని ప్రసాద్ పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ పిర్యాదులు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in, లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్: 9490617917 కి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

# రక్త దాన శిబిరంలో యువత చురుకుగా పాల్గొనాలి

గాజువాక, అక్టోబర్, 18, ప్రభాతవార్త



రక్త దాన శిబిరంలో యువత చురుకుగా పాల్గొనాలని రక్త దానంతో ఎందరికో ప్రాణదానం చెయ్యొచ్చు అని 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి అన్నారు. కీర్తిశేషులు కాకి కుంచారావు ( జన్మిన్) ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. వార్డులో జరిగిన ఈ కార్యక్రమానికి 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎంద భరత్ బ్లడ్ బ్యాంక్ ఎండి వెనిగళ్ళ బాబు గారు జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ కార్యక్రమం లో సుమారు 60మంది రక్త దానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొల్లి అప్పల రెడ్డి, కోలి కుంచారావు, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష

విశాఖ క్రైం, అక్టోబర్, 18, ప్రభాతవార్త

బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తూ విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పునిచ్చింది...2023 లో 4వ తరగతి చదువుతున్న బాధిత బాలిక, పాఠశాల నుండి తిరిగి ఇంటికి వచ్చినప్పుడు ఏడుస్తూ,భయపడుతూ ఉండడాన్ని తల్లిదండ్రులు గమనించారు. అనంతరం ఆరా తీయగా బాలిక పాఠశాలలో టాయిలెట్ గదికి వెళ్ళగా, పాఠశాలలో స్వీపర్ గా పనిచేస్తున్న అలుగంటి పోచన్న బలవంతముగా ఆమె షర్ట్ తీసి లైంగిక దాడికి పాల్పడ్డాడని, అదేసమయంలో 5వ తరగతి బాలికలు రావడం తో పారిపోయాడని తెలిపింది.దీంతో తల్లి దండ్రులు దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు..ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.. ఈ కేసులో విచారణ చేసిన న్యాయమూర్తి నిందితుడికి 5 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా.. బాధితురాలికి రూ.5 వేల నష్ట పరిహారం ఇవ్వాలని తీర్పునిచ్చారు.. అలాగే బాధ్యతా రాహిత్యం గా ఉన్న పాఠశాల యాజమాన్యానికు రూ.5 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు

# భార్య మృతి కేసులో భర్తకు ఏడేళ్ల జైలు శిక్ష

విశాఖ క్రైం, అక్టోబర్, 18, ప్రభాతవార్త

అదనపు కట్నం కోసం భార్యను వేధించి ఆమె మరణానికి కారకుడైన నిందితుడికి ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది...2016 లో బాధిత మహిళ తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుపై నమోదైన ఈ కేసు నందు నిందితుడు బాధిత మహిళ (43) ను 2009 లో వివాహం చేసుకొన్నాడని, తమ కుమార్తెను అదనపు కట్నం కోసం శారీరకంగా మానసికముగా ఎప్పుడూ హింసకు గురి చేస్తూ ఉండేవాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు 2016 డిసెంబర్ 3వ తేదీ రాత్రి 9.30 సమయంలో నిందితుడు బోగి రాజు ఫోన్ చేసి తమ కుమార్తె ఫ్యాన్ హుక్కు కు ఉరివేసుకుని చనిపోయిందని తెలిపారని ఫిర్యాదులో చెప్పారు.. కోర్టులో ఈ కేసు విచారణ ముగియడంతో నిందితుడు బోగి రాజు చేసినట్లు రుజువు అయింది. ఫోర్త్ ఏ డీజే జడ్జి వి.శ్రీనివాస రావు నిందితుడికి 7 ఏళ్ల కఠిన కారాగార శిక్ష , రూ.లక్ష నష్టపరిహారం , రూ.85 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

# పెండింగ్ రుణాలను త్వరితగతిన లబ్ధిదారులకు అందించండి..

## బ్యాంకర్లు లబ్ధిదారులకు సహకరించాలి.

### జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి

విశాఖపట్నం, అక్టోబర్, 18, ప్రభాతవార్త





మహా విశాఖ నగర పరిధిలో గల పట్టణ పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలకు సంబంధించి రుణాలను త్వరితగతిన లబ్ధిదారులకు అందించేందుకు బ్యాంకర్లు సహకరించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి బ్యాంకర్లను కోరారు. శుక్రవారం ఆయిన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ ఆదేశాల మేరకు బ్యాంకర్లతో సమావేశాన్ని యు సి డి- పి డి సత్యవేణి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ పీఎంస్వనిధి. పీఎం విశ్వకర్మ, ఏపీ టిట్కో హౌసింగ్ లోన్స్, వన్ సెంట్ ఎస్.హెచ్.సి లోన్స్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం తదితర పథకాల కు సంబంధించిన అంశాలపై చర్చించి, బ్యాంకర్లు బ్యాంకులో పెండింగ్ లో ఉన్న పథకాలకు సంబంధించి అన్ని లోన్ అప్లికేషన్లను వెంటనే మంజూరు చేసి లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ కమిషనర్ తెలిపారన్నారు. అదేవిధంగా బ్యాంకర్లు లోన్లు రికవరీ విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు చేకూరే లోన్ల విషయంలో ఎటువంటి ఆలస్యం చేయరాదని బ్యాంకర్లను కోరారు. అలాగే యు సి డి ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యవేణి మాట్లాడుతూ బ్యాంకు అధికారులు , యు సి డి అధికారులు సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని, తద్వారా లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చగలమని తెలియజేశారు. ప్రత్యేకముగా ఏ.పి.టిడ్కో, పి.యం. విశ్వకర్మ, పి.యం. స్వనిదికి సంబంధించిన పథకాలకు అర్హులైన లబ్ధి దారులందరకు పథకాలు వర్తించేలా, ప్రతిఫలం అందేలాగా అందరు బ్యాంకు అధికారులు సహకరించాలని హాజరైన బ్యాంకర్లను కోరారు.ఈ సమావేశంలో జీవీఎంసీ యుసిడి ప్రాజెక్ట్ అధికారులు డి ,లక్ష్మి, బి రమణమ్మ, డిపిఓ కనకమహాలక్ష్మి, ఏపీడీలు, టిపీఆర్వోలు, జివీఎంసీ పరిధిలోని అన్ని బ్యాంకుల ప్రతినిదులు , సీనియర్ అధికారులు, యు సిడి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి 12 వరకు హోటళ్ళు,రెస్టారెంట్లు తెరవచ్చు

## బార్ అండ్ రెస్టారెంట్లకు అనుమతి లేదు

## విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ

విశాఖ క్రైం, అక్టోబర్, 18, ప్రభాతవార్త

విశాఖపట్నం పోలీస్ కమిషనరేట్ పరిధిలో వున్నా అన్ని హొటళ్ళు, రెస్టారెంట్లు, తినుబండరాలకు సంబంధించిన దుకాణాలు అర్ధరాత్రి 12 గంటల వరకు వ్యాపారాలు నిర్వహించుకోవచ్చన్నారు. కాని బార్ అండ్ రెస్టారెంట్లకు అనుమతి లేదని తెలిపారు. నియమ నిబంధనలు పాటిస్తూ ఎటువంటి అవాంఛిత సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు స్వయం నియంత్రణ వుండాలన్నారు.

# సీఎం ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఎస్ఎన్‌పాల్‌కు అండగా నిలిచిన మంత్రి ఎవరు?

## తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాఖపట్నం, అక్టోబర్, 18, ప్రభాతవార్త



వైయస్ జగన్ సర్కార్ నుంచి విలువైన భూములను అతి తక్కువ ధరకే కాజేసిన ఎస్.ఎన్.పాల్ (స్వరూపానందేంద్ర సరస్వతి) కు అండగా నిలిచిన మంత్రి వ్యవహారం నిగ్గు తేల్చాలని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేస్తున్నారు. ఇదే అంశమై ఆయన శుక్రవారం ఉదయం విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ని ఆయన క్యాంప్ కార్యాలయం శివాజీ పార్క్ లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఎస్.ఎన్.పాల్ కు కేటాయించిన 15 ఎకరాల భూమిని తక్షణమే వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి సంబంధించి తెలుగు శక్తి నిరంతరం పోరాటం చేస్తోందని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా స్పందించి భూమిలో కేటాయించిన ఆ 15 ఎకరాలను వెనక్కి తీసుకోవాలని అధికారులను ఆదేశించారన్నారు. అయితే వాస్తవ పరిస్థితులు మాత్రం ఎస్.ఎన్.పాల్ కు అనుకూలంగా ఉన్నాయని రామ్ వ్యాఖ్యానించారు. శారదా పీఠానికి కేటాయించిన భూముల్ని రద్దు చేయాలని చంద్రబాబు నిర్ణయించినా.. సంబంధిత ఫైల్ వెనక్కి వెళ్లినట్లుగా ప్రచారం జరుగుతోందని తెలిపారు. దీని వెనుక ఒక కీలకమైన మంత్రి భూముల కేటాయింపు రద్దు చేయకుండా అడ్డుకుంటున్నారన్న ప్రచారం కూడా కొనసాగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఆ కీలక మంత్రి ఎవరో.. ఎస్.ఎన్.పాల్ (స్వరూపానందేంద్ర సరస్వతి) తో అతనికి ఉన్న సంబంధం ఏమిటో నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని బి.వి.రామ్ డిమాండ్ చేశారు . ఈ నేపథ్యంలోనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. శారదా పీఠం భూముల కేటాయింపు అంశం పై ప్రత్యేక సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. విశాఖలో వాస్తవ పరిస్థితులను తెలియజేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ స్పందిస్తూ జనసేన అధినేత డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కు హామీ ఇచ్చారు.

# అగర్వాల్‌ను ప్రారంభించిన ఎంపీ శ్రీ భరత్

విశాఖపట్నం, అక్టోబర్, 18, ప్రభాతవార్త



ప్రతి వ్యక్తికి నిద్ర చాలా అవసరం అని అటువంటి విశ్రాంతి తో తిరిగి పూర్తి శక్తి పంతంగా పనిచేయగలుగుతారని ఎంపీ శ్రీ భరత్ అన్నారు. స్థానిక రేసపువాని పాలెంలో భారత దేశపు గొప్ప సెంచరీ మ్యాట్రెసెస్ ఎక్స్‌పీరియన్స్ స్టోర్, అగర్వాల్ కంఫర్ట్స్ ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెంచరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉత్తమ్ మలానీ పాల్గొన్నారు. నూతన స్టోర్ ఆవిష్కరణ సందర్భంగా అన్ని రకాల పైన 15% తగ్గింపు ఇస్తున్నారు రూ.15,000/- వరకు విలువైన ఉచిత బహుమతులను కూడ అందచేస్తున్నారు. మూడు దశాబ్దాలుగా వారసత్వంగా విస్తరిస్తున్న సెంచరీ భారతదేశంలో ప్రసిద్ధిగాంచింది. సుఖవంతమైన నిద్రకు సౌకర్యవంతమైన పరుపులను పేరొందింది. హాయిగా నిద్రించటకు అవసరమైన అన్ని పరిష్కారాల గమ్యస్థానం సెంచరీ పరుపులు స్టోరు. డిజైన్ రూపకల్పనకు సరికొత్త ప్రమాణాలను నెలకొల్పే విధంగా జరిపి ఉత్తమ తయారు చేస్తుందని సెంచరీ. నేడు సెంచరీ బ్రాండ్ సమగ్ర శ్రేణిలో స్ప్రింగ్ పరుపులు, ఫోమ్ పరుపులు, కొబ్బరి పీచు దుప్పట్లు, మెమరీ ఫోమ్, ఆర్థోపెడిక్ దుప్పట్లు, వంటి వివిధ రకాల నిద్ర పరిష్కారాలు అందిస్తున్నారు. అగర్వాల్ హోమ్ కంఫర్ట్స్ వ్యవస్థాపకులు రాజేష్ అగర్వాల్, వందనా అగర్వాల్ లగ్జరీ బ్రాండ్ సెంచరీ పరుపుల స్టోర్ వైజాగ్ లో ప్రారంభించటం చాలా సంతోషంగా ఉంది అన్నారు.

# బాలల ప్రతిభా పాటవ పోటీల కరపత్రాలను ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్న

నర్సీపట్నం, అక్టోబర్, 18 ప్రభాతవార్త



పీఆర్ టీయూ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకల్లో భాగంగా బాలల ప్రతిభాపాటవ పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ పోటీలకు సంబంధించిన కరపత్రాలను పీఆర్టియు జిల్లా అధ్యక్షులు ఎ.గోపీనాథ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం గోపీనాథ్ మాట్లాడుతూ ఈ పోటీలు నర్సీపట్నం గవర్నమెంట్ హైస్కూల్ జరుగుతాయన్నారు. ఈ నెల 28న చిత్రలేఖనం, 29న దేశభక్తి గీతాలు (జూనియర్స్), 30 దేశభక్తి గీతాలు(సీనియర్స్), నవంబర్ 2న పద్యపఠనం (ఎల్ జూనియర్స్ 1, 2, 3, 4వ పద్యపఠనం,(జూనియర్స్)4, 5, 6, 7), 6న వక్తృత్వం(జూనియర్స్), 7వ వక్తృత్వం (సీనియర్స్), 8న వ్యాసరచన (జూనియర్స్, సీనియర్స్), 9న క్విజ్, 11న మట్టిలో కళాకృతులు, 12న కాగితంలో కళాకృతులు, 13న వేషధారణ స్కూటీన్, 13న జానపద నృత్యాలు స్కూటీన జరుగుతాయన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు నవంబర్ 14న సిటీ క్లబ్ లో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ కమిటీ చైర్మన్ బాబీ మాస్టారు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వరహాలనాయుడు, జివి.రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మెస్ ప్రసాద్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కురచ రమణ, రాష్ట్ర కౌన్సిలర్ అల్లప్పారావు, బుడిగి అప్పారావు, కుంచే మురళి పాల్గొన్నారు.

## సతివాడ ఎంపిపి పాఠశాల తనిఖీ



**తెర్లాం, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని సతివాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల విద్యాశాఖాధికారి జె.త్రినాథరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు, దినచర్యలు, స్కూల్ రికార్డ్స్, పిల్లల వర్క్‌బుక్స్, విద్యార్థుల తరగతి సామర్థ్యం ఇంతవరకు పూర్తి చేసిన సిలబస్‌పై పలు ప్రశ్నలు అడిగారు. అలాగే మధ్యాహ్న భోజన పథకంను పరిశీలించి వారికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. మరుగుదొడ్లను, పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## తీరనున్న కష్టాలు... తెరపడబోతున్న సమస్యలు

**చీపురుపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**



చీపురుపల్లిలో శరవేగంగా రైల్వేబ్రిడ్జి నిర్మాణపు పనులు వేగవంతం కాడంతో గత ఐదేళ్ళగా ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణీకులు ఎదుర్కొంటున్న సమస్యలు శాశ్వత పరిష్కారం లబించనుంది. ఈ ప్రాంతంలో రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనులు మొదలు పెట్టిన నాటి నుంచి చీపురుపల్లితో పాటు రాజాం, పాలకొండ, విజయనగరం, విశాఖపట్నం రాకపోకలు సాగించే ప్రయాణీకులు నేటి వరకు నిత్యం నరకాన్ని చవిచూస్తున్నారు. రైల్వే బ్రిడ్జి పనులు ఇప్పటి వరకు నత్తనకగా కొనసాగడంతో ప్రజలు పలు ప్రాంతాలకు ప్రయాణాలు చేయడానికి నరకయాతన అనుభవించారు. చీపురుపల్లి నుంచి రాజాం, పాలకొండ వెళ్ళాల్సిన ప్రయాణీకులు విజయనగరం నుంచి పాలకొండ వెళ్ళాల్సిన ప్రయాణీకులు నరకయాతన పడాల్సి వచ్చేది. ఇప్పుడు బ్రిడ్జి నిర్మానపు పనుల అంతరాయం కారణంగా అనేక అవస్థలు పడుతున్నారు. చీపురుపల్లి కాంప్లెక్స్ వరకు విశాఖపట్నం, విజయనగరం నుంచి వచ్చే ప్రయాణీకులు చేరుకుని అక్కడ నుంచి ప్రత్యేక ఆటోల అదనపు చార్జీలు చెల్లించుకుని ప్రయాణం కొనసాగిస్తున్నారు. అదేవిధంగా ఈ బ్రిడ్జి నిర్మాణం పనుల కారణంగా పట్టణంలో రిక్షాకాలనీ, కొత్తగ్రహారం, కొండలక్ష్మీపురం తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగించాల్సిన రహదారి పూర్తిస్థాయిలో రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం అడ్డుకట్ట వేయడంతో ఆ ప్రాంతాలకు ప్రజలు కూడా ఆందోళనకు సిద్ధమవుతున్నారు. బ్రిడ్జి నిర్మాణపు పనులు త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, రహదారి సౌకర్యం కోసం ఆందోళన చేస్తున్న రిక్షాకాలనీ కొత్తగ్రహారం, కొండలక్ష్మీపురం ప్రాంతాల వాసులకు గతంలో అధికారులు ఇచ్చిన హామీ మేరకు రహదారి సౌకర్యాన్ని కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## విశాఖ డైరీ యాజమాన్యం పాలు ధరలు పెంచాలి



**పాచిపెంట, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

విశాఖ డైరీ యాజమాన్యం వెంటనే స్పందించి పాల ధర పెంచాలని పాచిపెంట మండల కేంద్రంలో పాల కేంద్రం వద్ద పాలరైతు సొసైటీ అధ్యక్షుడు మట్టపర్తి సురేష్ ఆధ్వర్యంలో రైతులు నిరసన చేశారు. పెరిగే ధరలకు అనుగుణంగా పాల ధర పెంచి పాడి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రైతాంగానికి మద్దతుగా సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 16న విశాఖ డైరీ యాజమాన్యం లీటర్‌కి ఐదు రూపాయలు తగ్గిస్తానని ప్రకటన చేయడం దారుణమని కరోనా తరువాత పాడి మీద ప్రదానంగా ఆధారపడి జీవిస్తున్న రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడుతుందని వ్యవసాయ రంగం సంక్షోబంలో నుంచి బయటపడి ప్రజలకు ఎంతో సేవ చేసినటువంటి పాడిని ఎంచుకుని ఎంతోమంది పిల్లలకు పాలు అందిస్తున్న రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఇప్పటికే దానా రేట 300 పైగా పెంచారని రైతులకు రావాల్సిన బోనస్ సక్రమంగా అందటం లేదని ఇప్పటికే ఎరువులు పురుగుమందులు ధరలు పెరిగాయని రైతు పండించిన పంటకి గిట్టుబాటు లేక రైతు సంక్షోభంలో ఉండి పాడి మీద ఆధారపడి జీవిస్తున్నటువంటి రైతాంగంపై విశాఖ డైరీ యాజమాన్యం వ్యవహరించడం సరైంది కాదని లక్షల రూపాయలు ఆదాయం వచ్చి లాభాలు వచ్చినప్పుడు రైతాంగానికి ఏమైనా మేలు చేశారా. దీనిపైన విశాఖడైరీ యాజమాన్యం స్పందించాలని ఇటువంటి పరిస్థితుల్లో పాలధారణ తగ్గించి అలాగే ప్రభుత్వం పాడి రైతులకు ప్రత్యేకంగా రుణ సౌకర్యం కల్పించి వ్యవసాయ రంగం మీద మరింత అభివృద్ధి కరువైనటువంటి సూచనలు చేస్తూ ముందుకు నడిపించాలని రైతులు కోరారు. ప్రైవేటు సంస్థలపై అదిపత్యం వహించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతాంగం ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాలధర పెంచే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ప్రతినిదులు శంకరరావు, అప్పలనాయుడు, రామారావు, శానపతి లక్ష్మణరావు, మహిళా పాడి రైతులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి పాలసీలపై బోనస్ పెంచాలి

**విజయనగరం, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**



ఎల్ఐసి పాలసీలపై బోనస్ పెంచి, జిఎస్టీని రద్దు చేయాలని లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జోనల్ కమిటీ సభ్యుడు బద్దుకొండ వెంకటరమణ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా శుక్రవారం విజయనగరం బ్రాంచ్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఎల్ఐసి యాజమాన్యం తిరోగమన నిర్ణయాలు తీసుకోవడం తగదని అన్నారు. కొత్తపాలసీలపై పెంచిన ప్రీమియంను తగ్గించాలని కోరారు. ముఖ్యంగా ఏజెంట్ల కమిషన్ తగ్గించడం అత్యంత దారుణమని చెప్పారు. యూనియన్ విజయనగరం బ్రాంచ్ అధ్యక్షుడు చిల్లా రామకృష్ణ మాట్లాడుతూ అన్ని పాలసీలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ల యూనియన్ విశాఖ డివిజన్ ఉపాధ్యక్షుడు జరజాపు వాసుదేవరావు, విజయనగరం బ్రాంచ్ కార్యదర్శి ఇల్లాపు కృష్ణ, కోశాధికారి తుమ్మలగుంటి పవన్‌కుమార్, యూనియన్ గౌరవాధ్యక్షుడు సబ్బవరపు సూరినాయుడు, పలువురు ఏజెంట్లు పాల్గొన్నారు.

## రూ.50 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు



**ఎంఎల్ఏ లోకం నాగమాధవి**

**నెల్లిమర్ల, అక్టోబరు 18 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో 50 కోట్ల రూపాయిలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎంఎల్ఏ లోకం నాగమాధవి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పదకం నిధులతో ఈ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. మండలంలోని ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్థం బోడికొండ చుట్టూ సుమారు 2 కోట్ల రూపాయిలతో ఉపాధి నిధులతో నిర్మించ తలపెట్టిన తారు రోడ్డుకు ఆమె శుక్రవారం భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడారు.గ్రామాల అభివృద్ధి, ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పన కు అధిక ప్రాధాన్యం ఇస్తు_న్నట్లు ఆమె వివరించారు.రోడ్లు, డ్రైనేజి నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే 50 కోట్ల రూపాయిల అభివృద్ధి పనులకు మంజూరు ఇచ్చినట్లు, జనవరిలో మరో దఫా పనులకు మంజూరు ఉంటుందని అన్నారు. పనులు చేపడుతున్న వ్యక్తులు సంక్రాంతి నాటికి పనులను పూర్తిచేయాలని ఆమె స్పష్టంచేశారు. పనుల్లో నాణ్యత ఉండాలని, అవినీతికి తావు లేకుండా ఉండాలని అన్నారు. పనుల నాణ్యతపై ఇటు ప్రభుత్వ పరంగా, అటు ప్రైవేటు పరంగా కూడా నిఘా ఉంచుతున్నట్లు ఆమె స్పష్టం చేశారు. మారుమూల గ్రామాల అభివృద్ధిపై డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ దృష్టి సారించారని అన్నారు. కూటమి మార్కు పాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. సీతారామునిపేట గ్రామంలో 20 లక్షల రూపాయిలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణితో పాటు జనసేన ,టిడిపి నాయకులు చనమల్లు వెంకటరమణ, కడగల ఆనంద్‌కుమార్, గేదెల రాజారావు, ఎం.ఎం.నాయుడు,జనా ప్రసాద్, అంబళ్ల అప్పలనాయుడు, ఎడ్ల గోవిందరావు,గదల అచ్చింనాయుడు, నవుగట్ల పైడిరాజు, ఎల్లంకి హరి,సీతారామునిపేట సర్పంచ్ రాంబార్కి రామలక్ష్మి, రామతీర్థం మాజీ సర్పంచ్ కంచరాపు రాము, ఎంపీటీసీ తర్లాడ జయమ్మ ,బిజెపి నాయకుడు బూర్లె శ్రీధర్, వైసిపి నాయకుడు అంబళ్ల శ్రీరాములునాయుడు,ఎంపీడీఓ రామకృష్ణరాజు, ఇఓపిఆర్‌డి శంకర్ జగన్నాధం, పిఆర్ డిఇ శ్రీనివాసరావు, ఎపిఓ అరుణకుమారి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## డయేరియా వ్యాధితో మరొకరు మృతి

**గుర్ల, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**



డయేరియాతో పతివాడ సురమ్మ (65) మృతి చెందడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. గ్రామానికి చెందిన కలిశెట్టి సీతమ్మ ఇటీవల మృతి చెందడంతో మృతురాలు కుమారుడు కలిశెట్టి రవి (26) తల్లి మృతి చెందడంతో మనస్థాపానికి గురై శుక్రవారం మృతి చెందాడు. ప్రస్తుతం అతిసారావ్యాధి బారిన పడిన 14 మంది శుక్రవారం మెడికల్ క్యాంప్‌లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే వైద్య శిబిరంలో 17 మంది రోగులు గుర్ల పాఠశాలలో చికిత్స పొందుతున్నారు. ముగ్గురుని అబ్జర్వేషన్‌లో ఉండగా, ఇద్దరుని డిశ్చార్జ్ చేసినట్లు వైద్య అధికారులు తెలిపారు.

## మీకో నిబంధన, మాకో నిబంధనా: మాజీ డీసీఎం



**సాలూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

టీడీపీ నేతలు ఇసుక అక్రమ దందాలు చేస్తుంటే అదికారులకు కనబడటం లేదని అదే వైసిపి నేతల సంబంధించిన ఇసుక ట్రాక్టర్‌పై కేసులు బనాయించి వేదిస్తున్నారని మీకో రూలా మాకో రూలా అని మాజీ డిప్యూటీ సీఎం మండి పడ్డారు. శుక్రవారం ఉదయం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇసుక పాలసీపై స్పష్టత లేదని ఎందుకంటే ఇసుక ప్రాంతానికి ఎక్కడి నుంచైనా తరలించుకోవచ్చని చెప్పిన సీఎం చెప్పినా అధికారులు మాత్రం ఓవర్‌యాక్షన్ చేస్తూ ప్రతిపక్ష నేతల ట్రాక్టర్‌పై ఇసుక రవాణ చేస్తే మాత్రం అక్రమ కేసులు పెడుతన్నారని ఆరోపించారు. అంతేకాకుండా ఈ మద్యన అధికార పార్టీకి చెందిన నాయకుడి ఇసుక ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు పట్టుకుని తహశీల్దార్ కార్యాలయానికి తరలించి మళ్ళీ వెంటనే ఎందుకు వదిలేశారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వ భవనాలకు అలాగే అభివృద్ధి పనులకు ఉచిత ఇసుక సరఫరా చేయాల్సిన అవసరం లేదన్నారు. ఇసుక పాలసీపై జిల్లా కలెక్టర్ ఎస్టీ గనులశాఖ ఏడికి లేఖలు రాస్తానన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు అప్పలనాయుడు, గిరిరఘు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో పల్లెలు అభివృద్ది

**కురుపాం, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**



పల్లె పండుగ కార్యక్రమంతో ప్రతి పల్లెకు రహదారి సౌకర్యంతో అభివృద్ధి చేపడుతున్నాయని రాష్ట్ర ట్రైకార్ సభ్యురాలు పువ్వుల లావణ్య అన్నారు. శుక్రవారం కురుపాం పంచాయతీ శివన్నపేట గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మూడు లక్షలు అంచనాతో సిసి రోడ్డు నిర్మాణం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ గార్ల సుజాత, ఉప సర్పంచ్ ఆదిల్, పార్టీ మండల కన్వీనర్ కొండయ్య, ఎంపిడిఒ ఉమామహేశ్వరి, ఇఒపిఆర్‌డి రమేష్ ఏపివో బాబాజీ తదితరులు పాల్గొన్నారు.

## గుర్లలో తగ్గుముఖం పట్టిన డయేరియా : జిల్లా కలెక్టర్



**గుర్ల, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

గుర్లలో డయేరియా వ్యాధి తగ్గుముఖం పట్టిందని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పారు. ఆయన గుర్ల గ్రామంలో శుక్రవారం పర్యటించారు. పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా పైపులైన్లను పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సెప్టిక్ ట్యాంకుల నుంచి వచ్చే వ్యర్థాలు కాలువల్లో కలవకుండా చూడాలని, భూగర్భజలాలు, తాగునీరు ఎక్కడా కలుషితం అవ్వకుండా చర్యలు తీసుకోవాలని అక్కడ అధికారులకు ఆదేశించారు. చికిత్స పొందుతున్న రోగులు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో వివిధ శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. డయేరియా అదుపు చేసేందుకు తీసుకున్న చర్యలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వైద్య సదుపాయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ గ్రామంలో పరిస్_ఇ పూర్తిగా అదుపులో ఉందని చెప్పారు. శుక్రవారం కొత్తగా ఆరు కేసులు మాత్రమే నమోదయ్యాయన్నారు. వారికి మెరుగైన చికిత్సను అందిస్తున్నామని చెప్పారు. గత ఐదు రోజుల నుంచి నాగావళి తాగునీటి పథకం నుంచి నీటిని ట్యాంకర్ల ద్వారా పల్లెలకు సరఫరా చేస్తున్నామని వివరించారు. మొత్తం గ్రామంలోని బోర్లు తాగునీటి వనరులను పూర్తిగా క్లోరినేషన్ చేయించామని కలెక్టర్ తెలిపారు. అలాగే నెల్లిమర్ల చంపావతి నది వద్ద ఉన్న కొండపాలెం రక్షిత మంచినీటి పథకాన్ని కలెక్టర పరిశీలించారు. తాగునీటి సరఫరా ఆరా తీశారు. ఇన్ పిల్టర్ బావులను, నది నీటిని సైతం పరిశీలించారు. క్లోరినేషన్ చేసి సురక్షిత నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ పర్యటలో మెడికల్ హెల్త్ డైరెక్టర్ పద్మావతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర ఎస్.బాస్కరరావు, పంచాయతీ అధికారి టి.వెంకటేశ్వరరావు, ఆర్.డబ్ల్యుఎస్ ఎస్ఈ బి.ఉమశంకర్ పంచాయతీరాజ్ ఎస్ఈ ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం కంకణం

**రామభద్రపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**



గత ప్రభుత్వంలో పూర్తిగా నిర్వీర్యం చేసిన పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకుందని టీడీపీ పార్టీ రాష్ట్ర క్యానిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. గురువారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని సచివాలయం వద్ద పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంచాయతీలకు న్యాయంగా రావాలిసన నిధులను కూడా పక్కదారి పట్టిందని, సర్పంచ్‌కు ఎటువంటి అధికారాలు లేకుండా వ్యవస్థను నిర్వీర్యం చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మేరకు పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి చేపట్టి పనులను, వార్షిక ప్రణాళికలను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, చింతల రామకృష్ణలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్య క్రమంలో మండలపరిషత్ ఈవోపిఆర్‌డి వెంకటరమణ, పంచాయతీ ఈవో శ్రీనివాసరావు, సీనియర్ సహయకుడు చొక్కాపు శ్రీరాములునాయుడు, మూడు సచివాలయాలు సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి టి.జగన్మోహనరావు ఆకస్మిక తనిఖీ



**బలిజిపేట , అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

మండలంలో అరసాడ, బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు శుక్రవారం తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో రికార్డులు తనిఖీ చేసి జ్వరాలు, సీజనల్ వ్యాధులతో ఆసుపత్రికి ఏ మేరకు వస్తున్నారు. వారికి అందజేస్తున్న చికిత్సా వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. అనారోగ్య లక్షణాలను గుర్తించిన వారికి, దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యం మెరుగు పడే వరకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణలో అవసరమని సూచించారు. ల్యాబ్‌లో నిర్వహిస్తున్న నిర్ధారణ పరీక్షలు, వాటి నివేదికలు రికార్డులు పరిశీలించారు. వైద్య పరికరాల పని తీరుని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పర్యవేక్షకులు క్షేత్రస్థాయిలో సందర్శించి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు ఫార్మశీ గదిలో మందుల నిల్వలను తనిఖీ చేశారు. మందుల కాల పరిమితిని ఎప్పటికప్పుడు గమనించాలని పార్మశీలకు సూచించారు. కుక్కకాటు, పాముకాటు, ఇంజక్షన్లు, లభ్యతను పరిశీలించారు. పిహెచ్‌సిలో ప్రసవాలు సంఖ్య మెరుగు పడేలా చర్యలు చేపట్టాలని అన్నారు. సాయంత్రం రాత్రి వేళల్లో షిఫ్ట్ డ్యూటీ సిబ్బంది అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గర్భిణీ ప్రసవ తేదీలకు సంబందించిన ఈడిడి క్యాలెండర్‌ను పరిశీలించి కాన్పులు పూర్తియిన వారి వివరాలు అక్కడ నమోద చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శశిధర్, డాక్టర్ క్రాంతి, కిరణ్మయి, డాక్టర్ శివగాయత్రి, సూపర్‌వైజర్ నారాయణరావు, నాని, చంద్రావతి, జయగౌడ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందీ బాషలో డివీఎల్ విద్యార్థులు ప్రతిభ

**శృంగవరపుకోట, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**




ప్రభుత్వం నిర్వహిస్తున్న అజాద్‌కా అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బాష వికాస్‌పరిషత్ సంస్థ నిర్వహింఇచిన హిందీ పరీక్షల్లో డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల తరపున పాల్గొన్న 80 మంది విద్యార్థులలో తొమ్మిదవ తరగతి విద్యార్థినీ ఏ వందన శ్రీ అక్షయ అలాగే నాల్గవ తరగతి విద్యార్థిని పి అమూల్య మెడల్స్ సాధించారు. మిగతా 35 మంది ప్రథమ శ్రేణి పొందారు. విద్యా, క్రీడా విభాగాలలో ప్రతిభను సాదిస్తున్న తమ పాఠశాల విద్యా ర్థులను, వారి తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను డీవీఎల్ స్కూల్ అధినేత డాక్టర్ వరలక్ష్మి, కరస్పాం డెంట్ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ వై.జానకి దేవి అభినందించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పక్కి,పిరిడిగ్రామాలలో పారిశుద్యం పనులు

**బొబ్బిలి:అక్టోబర్18ప్రభాతవార్త:**

పక్కి, పిరిడి జగన్నాధపురం, కోమటిపల్లి గ్రామాలలో పారిశుద్యం పనులు నిర్వహించామని ఇఓఆర్‌డి అల్లు బాస్కరరావు తెలియజేసారు. శుక్రవారం పిరిడి , కోమటిపల్లి, పక్కిగ్రామంలో కావులలో సిల్టుతీయడం ,తాగునీరు ట్యాకులలో బ్లీచింగ్ కలపడంరోడ్లు మొదలగు పరిశుద్యపనులు చేపట్టడం చేసామని తెలియజేసారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ఆరు కోట్లతో రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన :మంత్రి

**దత్తిరాజేరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**



మండలంలోని ఆరు కోట్లతో ఎన్ఆర్‌జీఎస్ నిధులతో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రహదారి నిర్మాణ పనులు చేపడుతున్నట్లు రాష్ట్ర సూక్ష, చిన్న మధ్య తరహా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలో పాపియ్య వలస, దత్తి బోజరాజపురం గ్రామాల్లో చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ గ్రామాల్లో తలపెట్టిన రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంతో చిన్న గ్రామాలకు తారు రోడ్డు సదుపాయం కల్పించనున్నామన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో గ్రామా రహదారి నిర్మాణాలకు నోచుకోని రహదారులన్నీ నిర్మిస్తామన్నారు. ఇంటింటి కొళాయిలు పనులు త్వరలో చేపడతామని చెరువులు అభివృద్ధి చేసే పంట పొలాలకు నీరు అందిస్తానన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిందని విమర్శించారు. ఈ కార్యక్మంలో మండల పార్టీ అధ్యఓఉదు చప్ప చంద్రశేఖర్, జనసేన పార్టీ నాయకులు మర్రాపు సురేరష్, పెద్దింటి మోహన్, గోపాల్‌రాజు, చెల్లూరి సత్యారావు, బోడసింగి సత్తిబాబు అధికారులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



**వేపాడ, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

గొర్రెలు, మేకలు పెంపకందారులంతా నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగంచ ఏసుకోవాలని ఎస్‌కోట ఏరియా పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.చలపతిరావు కోరారు. శుకవారం వేపాడ మండలం కుమ్మపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరంతో పాటు నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గొర్రెలు, మేకలు నట్టల మందు తాగించడం వల్ల గొర్రె పొట్టలో ఉన్న జలగలు నిర్మూలన జరిగి, గొర్రెలు బాగా బరువు పెరిగి సకాలంలో చూడి కడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ మందులను గొర్రెలు పెంపకం దారులు వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా ఎస్.కోట డివిజన్ పరిధిలో 57,507గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఈ నెల 31వ తేదీలోగా కార్యక్రమాన్ని పూరిత చేయడానికి అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడితో పాటు వేపాడ పశు వైద్యాధికారి డాక్టర్ బి.సింహచలం నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## నట్టల నివారణ ప్రత్యేక కార్యక్రమం

**లక్కవరపుకోట, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**



మండలంలోని అన్ని గ్రామాలలో గొర్రెలు, మేకలలో వ్యాపించే నట్టల నివారణ ప్రత్యేక కార్యక్మం ద్వారా మందులు పంపిణీ చేస్తున్నట్లు ఎల్.కోట వెటర్నరీ డాక్టర్ గాయత్రి తెలిపారు. శుక్రవారం మార్లాపల్లి 250 మేకలు అలాగే యు కిత్తన్నపేటలో 16,342 గొర్రెలు, 4473 మేకలకు మందులు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ పంపిణీలో ఆయా గ్రామ సర్పంచ్‌ల చేతుల మీదుగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం అక్టోబర్ నెల చివరి వరకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మండలంలోని కిత్తన్నపేట గ్రామంలో గొర్రెలు, మేకలు సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా గ్రామంలో నట్టల నివారణ కార్యక్రమం ఈ నెలాఖరు వరకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్లాపల్లి సర్పంచ్ గోగాడ సత్యం, కిత్తన్నపేట గ్రామ సర్పంచ్ దుక్క వెంకటరావు, మార్లాపల్లి కిత్తన్నపేట పశుసంవర్ధశాఖ సహయకులు కిరణ్, రఘు పాల్గొన్నారు.

## సైన్స్ పట్ల ప్రతి విద్యార్ధి ఆసక్తిని పెంచుకోవాలి

### జిల్లా డిప్యూటీ డిఇఓ రమణ.. అంబేద్కర్ గురుకులంలో సైన్స్‌ఫెయిర్ ప్రదర్శనలు

**నెల్లిమర్ల, అక్టోబరు 18 ప్రభాతవార్త**



సైన్స్ పట్ల ప్రతి విద్యార్థి ఆసక్తిని పెంచుకోవాలని డిప్యూటి డిఇఓ కె.వి.రమణ అన్నారు. స్థానిక బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన గురుకుల విద్యార్దులతో శుక్రవారం సైన్స్ ఫేర్ కార్యక్రమంజరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉషారాణి ఆద్వర్యంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు.సైన్స్‌సబ్జక్టుపై విద్యార్దులకు ఆసక్తి ఉన్నపుడే ప్రయోగాలు, ప్రోజక్టులు చేసేందుకు ముందుకు వస్తారని అన్నారు. ఈ విషయంలో ఉపాధ్యాయులు విద్యార్దులకు మార్గదర్శిగా వ్యవహరించాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే సైంటిస్టుగా మారేందుకు ప్రతి విద్యార్ధి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్దులు ప్రదర్శించిన ప్రోజక్టులను ఆయన పరిశీలించారు. సుమారు 130 ప్రోజెక్టులను విద్యార్దులు ప్రదర్శించారు. 103 మంది బాలికలు, 53 మంది బాలురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణితో పాటు సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయ కర్త ఫ్లోరెన్స్, ఎంఇఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్‌కుమార్, జిల్లా సైన్స్ సెంటర్‌కోఆర్డినేటర్ కృష్ణారావు , పలు పాఠశాలల ప్రిన్సిపాళ్లు, విద్యార్దులు పాల్గొన్నారు. సైన్స్ ఫేర్ న్యాయమూర్తులుగా ఇక్కడి ప్రభుత్వ డైట్ అధ్యాపకులు వ్యవహరించారు

## పది కిలోలు గంజాయి పట్టుకున్న పోలీసులు

**పాచిపెంట, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**



గిరిజన గ్రామాలకు పోలీసులు పర్యటిస్తూ ఉండగా ఇద్దరు వ్యక్తుల నుంచి పది కిలోల గంజాయిని స్వాదీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం సాపరాయవలస గిరిజన గ్రామానికి వెళ్ళి దారిలో పోలీసులు శుక్రవారం పర్యటిస్తుండగా ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు బ్యాగ్‌లతో అనుమానస్పదంగా కనిపించడంతో వారి బ్యాగ్‌లు తనిఖీ చేశారు. ఆ బ్యాగ్‌ల్లో గంజాయి కనిపించడంతో ఎస్.ఐ విలేకర్లకు తెలిపారు. అనుమానస్పదంగా వారి చేతిలో బ్యాగ్‌లతో ఉండటంతో వారిని పట్టుకుని అడుగుగా పది కేజిల గంజాయి. ఐదు ప్యాకెట్లలో నింపి రెండు బ్యాగ్‌లలో ఉన్నాయి. అంతట వారిని విచారించగా అందులో ఒకరు సూరజ్‌బాస్ ఉత్తరప్రదేశ్‌కు చెందిన వ్యక్తిగా, రెండవ వ్యక్తి జితేంద్రరాజు మహారాష్ట్రకు చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగిందని ఆ ఇద్దరు వ్యక్తులు ఒడిశా పావువా నుంచి సదరు గంజాయిని నరేంద్ర సింగ్ అనే వ్యక్తి వద్ద నుంచి కొనుగోలు చేసి మహారాష్ట్రలో ఎక్కువ ధరకు అమ్మటకు తీసుకుని వెళుతున్నట్లు తెలియజేశారు. కేసు నమోదు చేసి, సదరు ముద్దాయిలను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## పేద ముస్లిం మహిళలకు చీరలు, పవిత్ర ఖురాన్ పుస్తకాలు వితరణ

**కురుపాం, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**



మోసెస్ వెల్ఫేర్ సొసైటీ విశాఖ పట్టణం వారి సహకారంతో ఎస్.సొసైటీ ఆధ్వర్యంలో కురుపాం మండల కేంద్రంలోని నిరుపేద ముస్లిం మహిళలకు చీరలు, పవిత్ర ఖురాన్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోసెస్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి సిరాజుద్దీన్ మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ చదివి దీని సందేశం పాటించడం ప్రతి ఒక్క ముస్లిం కర్తవ్యమని చెప్పారు. అనంతరం మహిళలకు చీరలు అందించారు. రానున్న రోజుల్లో పెద ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ పాల్గొన్నారు.



## మునగాకులో ఎన్నో పోషకాలు

### రణస్థలం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మంగమ్మ

రణస్థలం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మునగాకును ఆహారంలో భాగంగా తీసుకోవడం వలన ఎన్నో పోషకాలు లభిస్తాయని రణస్థలం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె మంగమ్మ తెలిపారు. మండల కేంద్రం గరికిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మోరింగ్ డే కార్యక్రమంలో మునగాకులో లభించే పోషకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునగాకు ఎన్నో జబ్బులకు తగ్గించే సంజీవనిగా పని చేస్తుందన్నారు. మనకు దొరికే అన్ని ఆకుకూరల్లో కంటే మునగాకులో పోషకాలు మెండుగా ఉంటాయని అందువలన వారానికి ఒక్కసారైనా మునగాకు ఆహారంలో భాగంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని శిశువులకు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రూపసుధ, ఎఎన్ఎం, మహిళా పోలీస్, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజం అవసరం

రణస్థలం, అక్టోబరు 18 ప్రభాతవార్త



అవినీతి రహిత సమాజ నిర్మాణంతోనే దేశాభివృద్ధి సాధ్యమని హెచ్‌పి గ్యాస్ శ్రీదేవి ప్రసాద్ ఎంటర్‌ప్రైజెస్ మేనేజర్ డబ్బీరు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లంకపేట కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించడంతో పాటు చిన్న నాటి నుంచే అవినీతి అంతానికి ప్రతిన బూనాలన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ హైమావతి, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలోని పలు గ్రామాల్లో ముమ్మరంగా 'పల్లె పండగ' వారోత్సవాలు



కొత్తూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో మౌళిక సదుపాయాలు పెద్దఎత్తున కల్పించేందుకు మునుపెన్నడూ జరగని విధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం వారం రోజుల పాటు నిర్వహిస్తున్న పల్లె పండగ వారోత్సవాలు గురించి పాఠకులకు తెల్సిందే. ఈ మేరకు నివగాం, పొన్నుటూరు, మాకవరం, వసప, కుంటిభద్ర, మహర్తాపురం, కుద్దిగాం తదితర గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీసీ రోడ్లు, డ్రైన్లు) భూమిపూజలు, శంకుస్థాపనలు చేశారు. భూమిపూజలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో తెలుగుదేశం నేతలు కొత్తూరు మండల పరిషత్ అధ్యక్షురాలు ఎస్.సావిత్రి, ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, అగతముడి మాధవరావు, మాతల గాంధీ, అగతముడి అరుణ్‌కుమార్, లోతుగెడ్డ తాతబాబు, రాజులునాయుడు, నెల్లి అచ్యుతరావు, పడాల వెంకటకృష్ణ, స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి వి.నీరజ, వెలుగు ఏపీఎం ఎ.లలిత, నివగాం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.రామకృష్ణలతో పాటు మండల పరిషత్ సిబ్బంది, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులను వినియోగించుకోవాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



నట్టల నివారణ మందులను గొర్రెలు, మేకల పెంపకందారులు తమ పశువులకు వేయించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలం పాకివలస, వాంబ్రాడ, పెద్దబమ్మిడి, కొత్తపల్లి గ్రామాల్లో సుమారు 2500 గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగిందని, ఈ మందులు వాడడం వలన జీవాల బరువు పెరుగుతాయని దీంతో ఆదాయం పెరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు ముకుందరావు, బలరాం, నరసింహులు, గొర్రెల కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఆత్మహత్యపై సత్వర నివేదిక అందించండి



### ఏపి ఎస్సీపి సిఆర్ సభ్యులు సీతారాం

ఆముదాలవలస, అక్టోబర్ 18 ప్రభాతవార్త

పాతపట్నం రైల్వేస్టేషన్ సమీపంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో గురువారం ఏడో తరగతి చదువుతున్న 12 ఏళ్ల విద్యార్థిని హాస్టల్ రూంలో తన జడ రిబ్బన్‌తో ఆత్మహత్యకు పాల్పడ్డ ఉదంతంపై జిల్లా విద్యాశాఖాధికారులు, ఐటిడిఎ అధకారులు సమగ్ర దర్యాప్తు చేపట్టి సత్వర నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపిఎస్సీపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ దసరా సెలవుల అనంతరం స్కూల్‌కి చేరుకున్న విద్యార్థిని మృతికి కుటుంబ సభ్యుల ఒత్తిడి గానీ ఇతర కారణాలు ఏవైనా ఉన్నాయా? ఉపాధ్యాయుల వేధింపులు ఏమైనా ఉన్నాయా, ఆత్మహత్యకు పాల్పడిన అనంతరం తుది ప్రయత్నంగా స్కూల్ అధికారులు ఆసుపత్రికి తీసుకెళ్లడంతో ఆలస్యం ఏదైనా జరిగిందా? ఆసుపత్రి సిబ్బంది అందించిన వైద్య సేవలపై పూర్తి వివరాలు అందించాలని సూచించారు. అధికారులు సమర్పించే నివేదిక ఆధారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో కమిషన్ చర్యలకు ఉపక్రమించనున్నట్లు సీతారాం తెలిపారు.

## పల్లెల అభివృద్ధికి పల్లె పండుగలు

కంచిలి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



పల్లెలు అభివృద్ధి కోసం పల్లె పండుగలు కార్యక్రమమని మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మాదిన రామారావు, వైఎస్సార్ పార్టీ జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావులు అన్నారు. శుక్రవారం కంచిలి మండలం ఎంఎస్‌పల్లి, కొల్లూరు, పోలేరు, ముండ్ల, కుమ్మరి నౌగాం పంచాయతీల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల్లో శంకుస్థాపన కార్యక్రమం ఎంపీడీఓ వి.తిరుమలరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు పల్లె గ్రామాలు అభివృద్ధి కోసం ముందుగా ప్రజల ఇబ్బందులు తెలుసుకుని గ్రామసభల్లో ప్రజాభిప్రాయం మేరకు సిమెంట్ రోడ్లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అనేక పల్లె గ్రామాల్లో కోట్లాది రూపాయలతో రహదారి సౌకర్యం కల్పిస్తున్నారు. గత వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి లేక పల్లె గ్రామాలు కుంటుపడ్డాయని కేంద్రం నుంచి వచ్చిన నిధులన్నీ పంచాయతీలకు ఇవ్వకపోవడంతో అభివృద్ధి లేక పల్లెలన్ని వెనుకబడిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ముందుగా పల్లె గ్రామాల అభివృద్ధి కోసం చొరవ చూపెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పంచాయతీలలో గల కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## వాహనాలకు పత్రాలు లేకుండా నడిపితే ఉపేక్షించేది లేదు



కొత్తూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

వాహనాలకు ఎటువంటి పత్రాలు లేకుండా రోడ్లపై నడిపితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కొత్తూరు ఎస్సై ఎం.ఎ.అహ్మద్ హెచ్చరించారు. మండలంలోని నివగాం ప్రధాన రహదారి మార్గంలో శుక్రవారం కొత్తూరు ఎస్సై ఎం.ఎ.అహ్మద్ తన సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ప్రధానంగా లైసెన్స్, సీ బుక్, ఇన్సురెన్స్, పొల్యూషన్, హెల్మెట్, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడుపుట, నిషేదిత మాదక ద్రవ్యాల తరలింపు తదితర అంశాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించి ముమ్మరంగా తనిఖీలు చేశారు. ఈ వాహన తనిఖీల్లో పలువురు మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. ఆంధ్రా సరిహద్దు ప్రాంతం ఒడిషా నుంచి వచ్చిన ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఒడిశా ఆర్టీసీ బస్సులపై ప్రత్యేక శ్రద్ధ చూపించడంతో పాటు అణువనువు తనిఖీలు చేపట్టారు. చట్ట వ్యతిరేక, నిషేదిత మాదక ద్రవ్యాలు, గంజాయి, లిక్కర్ తరలింపుల్లో పట్టుబడితే ఎంతటి వారినైనా విడిచిపెట్టే ప్రసక్తే లేదు. ఇటువంటి కేసుల్లో ప్రధానంగా యువత బలై తమ జీవితాలను నాశనంచేసుకోవద్దని సూచించారు. శుక్రవారం నాటి వాహన తనిఖీల్లో 15 వాహనాలపై రూ.3500ల జరిమానా విధించినట్లు స్థానిక విలేకర్లకు తెలిపారు. వాహన తనిఖీల్లో కొత్తూరు ఎస్సై ఎం.ఎ.అహ్మద్ వెంట సిబ్బంది ఉన్నారు.



## కాకరాపల్లి గ్రామంలో పల్లెపండుగ

సంతకవిటి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి, రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, రాష్ట్ర తూర్పు కాపు కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ కోళ్ల అప్పలనాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం సంతకవిటి మండలం కాకరాపల్లి గ్రామంలో పంచాయతీ సెక్రటరీ అశోక్‌తో మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్, కాకరాపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ బండారు రామకృష్ణ, కూటమి నాయకులు కలిసి సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాకరాపల్లి పంచాయతీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అర్బన్ క్రూయిజర్ టైజర్ లిమిటెడ్ ఎడిషన్ విడుదల చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

గార, అక్టోబర్ 18 ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈ రోజు తమ అత్యంత ప్రజాదరణ పొందిన మోడల్ అర్బన్ క్రూయిజర్ టైజర్ యొక్క లిమిటెడ్ ఎడిషన్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక ఎడిషన్ స్టైల్ ప్రీమియం నెస్‌ని మెరుగుపర్చడంపై దృష్టి సారించి రూపొందించబడిందని టొయోటా కిర్లోస్కర్ మోటార్, సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ విభాగ ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. కస్టమర్లకు మరింత ఆనందం ఇస్తూ ఈ పరిమిత ఎడిషన్ రూ.20,160 విలువ కలిగిన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఎ) ప్యాకేజీతో వస్తుందన్నారు. అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివ్ ఎడిషన్‌ను ఇటీవల పరిచయం చేసిన తర్వాత అర్బన్ క్రూయిజర్ టైజర్ ఫెస్టివ్ ఎడిషన్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. 1.0లీ టర్బో 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ మరియు 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్‌లో ఇది లభిస్తుందన్నారు. సమీప డీలర్ షిప్‌లో గాని, ఆన్‌లైన్‌లో గాని బుక్ చేసుకోవచ్చని చెప్పారు.

## గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం కృషి

### టీడీపీ సీనియర్ నాయకులు తమ్మినేని



ఆముదాలవలస, అక్టోబర్ 18 ప్రభాతవార్త

గత ప్రభుత్వం పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్ట చేయడానికి కృషి చేస్తోందని మండల టీడీపీ సీనియర్ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం తన సొంత గ్రామమైన తోగరాంలో ఉపాధిహామీ పథకం నిధులతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సిమెంట్ రహదారుల నిర్మాణం, కాలువల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ప్రభుత్వం చేపట్టిన పల్లె పండగ వల్ల గ్రామాలు అభివృద్ధి బాటలో ప్రయాణిస్తాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాభివృద్ధి ధ్యేయంగా పని చేస్తోందని అన్నారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా నిధులు తెచ్చి అభివృద్ధి పథంలో నడిపించుటకు కృషి చేస్తున్నట్లు వివరించారు. పంచాయతీ అభివృద్ధికి గ్రామంలో ఉన్న ప్రజలందరూ సహకరించాలని కోరారు. తమ్మినేని శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా ప్రజలందరూ సహకారంతో ముందుకు పోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీఓ ఎస్.అప్పలనరసమ్మ, ఈసీ జి.రాము, నాయకులు తమ్మినేని రాజేంద్ర, రాజు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మరువాడ రహదారిలో ముళ్లపొదలు తొలగింపు



సంతబొమ్మాళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీలో సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు ఆధ్వర్యంలో రహదారి వెంబడి ఉన్న పొదలను (జంగిల్) తొలగించారు. ఆర్.మరువాడ గ్రామం నుంచి ఎం.మరువాడ బస్టాప్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొదలను జెసిబి యంత్రాలతో తొలగించారు. ఈ మార్గంలో ముళ్లపొదలు దట్టంగా అల్లుకోవడం వల్ల ఇటీవల పలు ప్రమాదాలు జరిగాయి. దీంతో ప్రజలు విజ్ఞప్తి మేరకు వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా రహదారికి ఇరువైపులా పొదలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రి రామిరెడ్డి, వార్డు మెంబర్ తిప్పన వసంతరెడ్డి, సెక్రటరీ డిక్కల వాసు, జెఎల్ఎం హేమసుందర్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ సర్వేలో నిరక్షరాస్యులను గుర్తించాలి : ఎంపీడీఓ

జలుమూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త

స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఉల్లాస్ సర్వేలో నిరక్షరాస్యులను గుర్తించుట ప్రధాన ఉద్దేశ్యమని ఎంపీడీఓ కె.అప్పలనాయుడు శుక్రవారం సమావేశంలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వెలుగు సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్లు ఫేస్ వన్‌లో ముందుగా అంగన్వాడీ ఆయాలు, మిడ్‌డే మీల్స్‌లో పని చేస్తున్న పది మంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీర్‌ను నియమించి సాయంత్రం రెండు గంటలు చదువు నేర్పించుట ప్రధాన ఉద్దేశ్యం. ఈ వాలంటీర్లుకు ఎటువంటి పారితోషకము లేకుండా కేంద్ర ప్రభుత్వం సర్టిఫికేట్స్‌ను మాత్రమే అందజేస్తోంది. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు, ఎఈఓ బి.మాధవరావు, ప్రసాదరావు, ఎపిఎం, అంగన్వాడీ కార్యకర్తలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వీఓఏలు, సీసీఎస్‌లు పాల్గొన్నారు.



## సామాజిక ఆరోగ్య కేంద్రం శానిటేషన్ వర్కర్ల సమస్యలు పరిష్కరించండి



### కార్మిక సంఘం నేత సిర్ల ప్రసాద్ డిమాండ్

కొత్తూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త

కొత్తూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో గత ఎనిమిదేళ్లుగా పని చేస్తున్న శానిటేషన్ వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని కార్మిక సంఘం నేత సిర్ల ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, చట్టబద్ధమైన సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ఎనిమిది సంవత్సరాలుగా వివిధ విభాగాల్లో పారా మెడికల్ సిబ్బంది పని చేస్తున్నారన్నారు. చట్ట ప్రకారం కనీస వేతనం నెలకు 16వేల రూపాయలు చెల్లించవల్సి ఉంటుందన్నారు. అలాగే వారాంతపు సెలవులు అమలు చేయాల్సి ఉందన్నారు. క్యాజువల్ లీవులు సంవత్సరానికి 15 అమలు చేయాల్సి ఉందన్నారు. అలాగే జాతీయ పర్వదినాలు 9 అమలు చేయాల్సి ఉన్నా ప్రస్తుతం కార్మికులకు నెలకు 10,075 రూపాయలు మాత్రమే వేతనం చెల్లిస్తుండడం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు. ఎటువంటి కార్మిక చట్టాలు అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కార్మికులపై పని భారం విపరీతంగా పెరుగుతుందని కార్మికుల సంఖ్యను వెంటనే పెంచాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని కనీస వేతనాలు అమలు చేయాలని, చట్టబద్ధంగా అమలు చేయాల్సిన సెలవులను, ఇతర కార్మిక చట్టాలను అమలు చేయాలని ఆయన కోరారు. అనంతరం కొత్తూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్‌కుమార్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు సిర్ల ప్రసాద్, సిహెచ్‌సి శానిటేషన్ వర్కర్స్ విజయ, కుమారి, లక్ష్మి, మాలతి, వెంకటేష్, భవాని, పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో పల్లెల అభివృద్ధి భ్రష్టు పట్టింది



కోటబొమ్మాళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

గత వైకాపా ప్రభుత్వం పల్లెలను అభివృద్ధి చేయకుండా పూర్తిగా భ్రష్టు పట్టించారని మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్‌లు అన్నారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం మండలం లఖందిడ్డి పంచాయతీలో ఎన్‌ఈఆర్‌జీఎస్ నిధులతో నిర్మాణం చేయబోతున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, టీడీపీ నాయకులు కర్రి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం యలమంచిలి పంచాయతీలో మాజీ సర్పంచ్ రోణంకి లీలామోహన్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మెట్ట మన్మధరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు

వీరఘట్టం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని వివిధ పంచాయతీల్లో అమలవుతున్న అభివృద్ధి పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని మండల ప్రత్యేక అధికారి కె.చైతన్య అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిధిలో గల 34 పంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్ మరియు గృహ నిర్మాణాల పూర్తి కోసం 100 రోజుల ప్రణాళిక, ఆవాసములకు రహదారుల సదుపాయం కల్పించడం, గ్రామాల్లో మంచినీటి నాణ్యతపై పరీక్షలు చేసి వాటిని పిఆర్‌వన్ యాప్ నందు నమోదు చేయాలన్నారు. అలాగే మండలంలో 32 అంగన్వాడీ కేంద్రాల వద్ద మరుగుదొడ్ల నిర్మాణం గూర్చి ఇంజనీరింగ్ సహాయకులకు పలు సలహాలు, సూచనలు చేశారు. త్వరితగతిన పనులు వేగవంతం చేసి జిల్లాకే వీరఘట్టం మండలం ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.వెంకటరమణ, ఆర్‌డబ్ల్యుఎస్ సహాయ ఇంజనీర్ కావ్య, హౌసింగ్ ఏఈ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## తూటికాడ కషాయంతో దోమపోటు నివారణ

వీరఘట్టం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

తూటికాడ కషాయంతో వరి పంటలో వచ్చే దోమపోటును నివారించవచ్చునంటూ ప్రకృతి సేద్యం ద్వారా ఏ విధంగా తయారు చేయాలో చేసి చూపించారు. శుక్రవారం మండలంలోని చలివేంద్రి గ్రామంలో రైతులందరినీ ఒక దగ్గర చేర్చి తయారు చేసే విధానాన్ని వారికి చేసి చూపించారు. ఈ సందర్భంగా ప్రకృతి సేద్యం మండల యాంకర్ సింహాచలం మాట్లాడుతూ ఈ కషాయం తయారు చేయాలంటే 10 లీటర్ల ఆవు మూత్రం, 10 కిలోల తూటి ఆకులు తీసుకుని ఒక కుండలో వేసుకుని పొంగు వచ్చే వరకు మరిగించాలన్నారు. అలా మరిగించగావచ్చిన ఏడు లీలర్ల కషాయానికి 100 లీటర్ల నీటిని కలిపి పిచికారి చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ విధంగా చేస్తే దోమపోటు నివారణ అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏతో పాటు ఎఫ్‌పిఓ ఆనందరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## మునగ ఆకులో పోషక విలువలు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మునగ ఆకులో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని 23వ వార్డు కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్ అన్నారు. బెల్లుపడ కాలనీ, బృందావన్ హడ్కో కాలనీ, అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతాలు, మునగ ఆకు వల్ల లాభాలు వివరించారు. మహిళలు ఆరోగ్యానికి తొలిమెట్టు అనే కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు మునగాకు యొక్క పోషక విలువలు కలిగే ఆరోగ్య లాభాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత, సంతోష్ రథో, మహిళా పోలీస్ నందిని, టీచర్, లలిత, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సమస్యలుంటే నేరుగా సంప్రదించండి... పరిష్కారానికి చర్యలు చేపడతాను



### జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం/ఎచ్చెర్ల, అక్టోబర్ 18 ప్రభాతవార్త

పోలీస్ సిబ్బంది వ్యక్తిగత, ఆరోగ్య, ఉద్యోగ రీత్యా సమస్యలు ఉంటే ప్రతి ఒక్కరు నిర్భయంగా నేరుగా సంప్రదించాలని, ఆయా సమస్యలపై సాధ్యాసాధ్యాలు బట్టి పరిష్కారానికి చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఎచ్చెర్ల స్థానిక ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు మైదానంలో పోలీస్ కమ్యూనిటీ హాల్‌లో జిల్లా ఆర్డ్ మ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక పోలీస్ గ్రీవెన్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పోలీస్ సిబ్బంది సమస్యలపై నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో సిబ్బంది ఉద్యోగ, వ్యక్తిగత, అనారోగ్య సమస్యలను జిల్లా ఎస్పీకి తెలుపుకున్నారు. ఆయన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి సానుకూలంగా స్పందించి ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ సిబ్బందికి ఎటువంటి సమస్య ఉన్నా నిత్యం మీ కోసం అందుబాటులో ఉంటానని నిర్భయంగా తెలియజేయవచ్చునని అన్నారు. అత్యవసరమైనప్పుడు ఫోన్ ద్వారా కూడా సమస్యలను సిబ్బంది తెలియజేయవచ్చని ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా కల్పించారు. సిబ్బంది ప్రతి ఒక్కరు క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని మానసిక, శారీరకంగా ధృడంగా ఉండి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పలు ముఖ్యమైన అంశాలపై ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బందికి దిశ నిర్దేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎల్.శేషాద్రి, ఆర్ఐ కె.నర్సింగరావు, ఆర్ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank
పలాస బ్రాంచ్ (5581)
1-5-740, ఇందిరా చౌక్, పలాస-532221, శ్రీకాకుళం జిల్లా. ఫోన్: 8331018729.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత: 1. శ్రీమతి జోగి ముఖి, భర్త: ప్రకాశ్ ముఖి, 2. శ్రీ. ప్రకాశ్ ముఖి, తండ్రి: జగ్గిలి వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము రూ.3,64,671.86 (అక్షరాల మూడు లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల డబ్బై ఒకటి రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు) మొత్తంను నోటీస్ తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది 25.07.2024 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని 16-10-2024 తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారులు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలిసిన మొత్తం బకాయి రూ. 3,71,060.86 (అక్షరాల మూడు లక్షల డబ్బై ఒక్క వేల అరవై రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు) మరియు వడ్డీ, ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

షెడ్యూల్-ఎ: శ్రీకాకుళం జిల్లా, కాశిబుగ్గ సబ్ రిజిస్ట్రేషన్, పలాస కాశిబుగ్గ మున్సిపాలిటీ, బొడ్డపాడు ఏరియా, సర్వే నెం. 67/5 నందు మొత్తం ఎ. 20.00 సెంట్లు భూమి.

షెడ్యూల్-బి: బొడ్డపాడు, సర్వే నెం. 67/5, PMAY(U)-వైఎస్ఆర్ జగనన్న నగర్, బ్లాక్ నెం.B5, మొత్తం బ్లాక్ ఏరియా 543.09 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు 19 చ॥గ॥ వాటాతో 3వ అంతస్తులోని 365 చ॥అ॥ (అనుపాత వాటా ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) విస్తీర్ణం గల ఫ్లాట్ నెం. T12. బ్లాక్ (B5 హద్దులు) హద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: B5 & B11 ఓపెన్ స్థలం, తూర్పు: ఓపెన్ స్థలం, పడమర: రోడ్డు. 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.T12కు హద్దులు: ఉత్తరం: ఓపెన్ స్పేస్, దక్షిణం: T11, తూర్పు: వరండా మరియు T1, పడమర: ఓపెన్ స్పేస్. టైటిల్ హోల్డర్: శ్రీమతి జోగి ముఖి.

తేది: 16.10.2024,
ప్రదేశం: పలాస

సం/- అధీకృత అధికారి,
కెనరా బ్యాంక్



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీతల పేరు & చిరునామా: మెస్సర్స్ ఫిడ్ ఫోస్టర్ ఆక్వా సీడ్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి పేడాడ సునీత, భర్త : బమ్మిడి దయాళ్, ఇ.నెం.328, వీధి నెం.230, సీపాన్నాయుడు వీధి, యుబిఐ జోనల్ ఆఫీస్ ఎదురుగా, శ్రీకాకుళం, శ్రీకాకుళం జిల్లా., వేరొక చిరునామా: డి.నెం.5-57, ఎస్.ఎమ్.పురం మధుర ఫరీద్‌పేట గ్రామం, ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం జిల్లా. హామీదారులు: 1. శ్రీమతి పేడాడ సునీత, భర్త : బమ్మిడి దయాళ్, ఇ.నెం.16-1-3/71, బి.ఆర్. నగర్, ఆమదాలవలస గ్రామం & మండలం, శ్రీకాకుళం జిల్లా., 2. శ్రీ బమ్మిడి దయాళ్, తండ్రి : అప్పారావు, ఇ.నెం.1-26, మెయిన్ వీధి, బొడ్డేపల్లి, మొదాల వలస, ఆమదాలవలస మండలం, శ్రీకాకుళం జిల్లా - 532484.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.30-06-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.30-06-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.88,69,976/- (అక్షరాల ఎనభై ఎనిమిది లక్షల అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.08.09.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.14-09-2023న (ఆంధ్రజ్యోతి : శ్రీకాకుళం జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.30-06-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

శ్రీకాకుళం జిల్లా, పొందూరు ఎస్ఆర్ఓ, ఎచ్చెర్ల మండలం, ఎస్.ఎమ్.పురం మధుర ఫరీద్‌పేట వద్ద సర్వే నెం.469/27, డోర్ నెం.5-57 లోని 483 చ॥గ॥ల విస్తీర్ణంలో గల ఆర్‌సిసి రూఫ్డ్ నివాస భవనం ఆస్తి శ్రీ బమ్మిడి దయాళ్, తండ్రి : అప్పారావు గారికి చెందినది. (డాక్యుమెంట్ నెం.1786/2013, తేది.17.04.2013 ప్రకారం) హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: మెట్ట భూపాలరావు గారి మెట్ట భూమి, ఉత్తరం : బమ్మిడి అప్పారావు గారి మెట్ట భూమి, దక్షిణం : పైడి రంగనాధం గారి మెట్ట భూమి.

తేది: 18-10-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆట

## తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో

# న్యూజిలాండ్ భారీ స్కోరు



న్యూఢిల్లీ: న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో మూడో రోజు టీమిండియా వెనకబడి ఉంది. శుక్రవారం ఆట ముగిసేసరికి టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 231 పరుగుల స్కోరుతో ఉంది.

### 125 పరుగుల వెనుకంజలో టీమిండియా

అయితే ప్రస్తుతం న్యూజిలాండ్ కంటే 125 పరుగుల వెనుకంజలో కొనసాగుతోంది. క్రీజులో సర్ఫరాజ్ ఖాన్ 70 పరుగులతో ఉన్నాడు. న్యూజిలాండ్ బౌలర్లలో అజాజ్ పటేల్ 2 వికెట్లు, గ్లెన్ ఫిలిప్స్ 1 వికెట్ దక్కించుకున్నాడు. రోహిత్ శర్మ 52 పరుగులు, విరాట్ కోహ్లీ 70 పరులు చేసి హాఫ్ సెంచరీలతో రాణించారు. అంతకు ముందు భారత్‌తో జరుగుతున్న తొలిటెస్టు తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ భారీ స్కోరు 402 పరుగులు చేసి ఆలౌట్ అయింది. దీంతో కివీస్ జట్టు 356 పరుగులు ఆధిక్యం సాధించింది. మ్యాచ్ మూడో రోజైన శుక్రవారం న్యూజిలాండ్ 3 వికెట్ల నష్టానికి 180 పరుగులు స్కోరుతో ఆట ప్రారంభించింది. 22 పరుగులతో ఇన్నింగ్స్ ప్రారంభించిన రచిన్ రవీంద్ర సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 157 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 134 పరుగులు చేశాడు. రచిన్ ఒక వైపు నుండి బ్యాటింగ్ చేస్తూనే ఉండగా, మరోక వైపు నుండి వికెట్లు పడుతూనే ఉన్నాయి.

తొలి సెషన్‌లో డారిల్ మిచెల్ 18 పరుగులు, టామ్ బ్లండెల్ 5 పరుగులు, గ్లెన్ ఫిలీప్స్ 14 పరుగులు, మాట్ హెన్రీ 8 పరుగులతో ఔటయ్యారు. తొలి ఓవర్లలో 4 వికెట్లు పతనమైన తర్వాత టిమ్ సౌథీ రచిన్‌రవీంద్రకు అండగానిలిచి జట్టు స్కోరును 370 పరుగులకు చేర్చాడు. వీరిద్దరి మధ్య 8వ వికెట్‌కు 137 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. భారత్ గడ్డపై 8 వికెట్లకు ఇదేఅత్యధిక భాగస్వామ్యం కావడంతో వీరిద్దరూ 50 ఏళ్ల రికార్డును బద్దలు గొట్టారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకే ఆలౌట్ అయింది.





## వరల్డ్ కప్ షూటింగ్‌లో భారత్‌కు

# మరో రెండు పతకాలు

### వివాన్‌కు రజతం, అనంత్‌కు కాంస్యం

న్యూఢిల్లీ: అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ కప్ ఫైనల్స్‌లో భారత్ ఖాతాలో మరో రెండు పతకాలు చేరాయి. టోర్నమెంట్ వకరల్డ్ కప్ ఫైనల్స్ చివరి రోజున భారత్‌కు ఒక రజతం, ఒక కాంస్య పతకాలు లభించాయి. దీంతో వరల్డ్ కప్ టోర్నమెంట్ ముగిసే సరికి భారత్‌కు మొత్తం 4 పతకాలు దక్కాయి. పురుషుల ట్రాప్ ఈవెంట్‌లో జైపూర్‌కు చెందిన వివాన్ కపూర్ రజత పతకాన్ని సొంతం చేసుకోగా, పురుషుల స్కిట్ ఈవెంట్‌లో అనంత్ జిత్ సింగ్ నరూకా కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఆరుగురు షూటర్లు పోటీపడ్డ ట్రాప్ ఫైనల్లో 22 ఏళ్ల వివాన్ 44 పాయింట్లు స్కోరు చేసి రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. వివాన్ కెరీర్‌లో ఇది తొలి అంతర్జాతీయ వ్యక్తిగత పతకం. గతంలో అతడు మూడుసార్లు వరల్డ్ కప్ టీమ్ ఈవెంట్స్‌లో రజత పతకాలు సాధించాడు. ఇక స్కిట్ ఈవెంట్ ఫైనల్లో పారిస్ ఒలింపియన్ అనంత్ జిత్ 43 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానాన్ని పొందాడు. అనంత్ కెరీర్‌లో ఇదే తొలి వరల్డ్ కప్ మెడల్ కావడం విశేషం. కాగా మహిళల స్కిట్ ఈవెంట్ ఫైనల్లో భారత్ షూటర్ గనీమత్ సెఖోన్ ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ టోర్నీలో మొత్తంగా భారత్ 2 రజతాలు, 2 కాంస్యాలతో 4 పతకాలు నెగ్గి తొమ్మిత్‌తో ర్యాంకులో నిలిచింది.

## టీ20 సిరీస్ శ్రీలంక కైవసం

### వెస్టిండీస్‌పై 2-1తో గెలుపు

న్యూఢిల్లీ: సొంత గడ్డపై తాజాగా శ్రీలంక జట్టు మెరుపులు మెరిపించింది. వెస్టిండీస్‌తో జరిగిన మూడో టీ20లో లంక జట్టు ఘన విజయం సాధించింది. 9 వికెట్లు తేడాతో విండీస్ సేనను చిత్తు చేసింది. ఈ నేపథ్యంలో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 2-1 ఆధిక్యంతో శ్రీలంక చేజిక్కించుకుంది. కాగా దంబుల్లా వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో టాస్ గెలిచిన విండీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 162 పరుగులు మాత్రమే స్కోరు చేయగలిగింది.

కెప్టెన్ రావ్‌మన్ పావెల్ 37 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, గుడకేశ్ మోతీ 32 పరుగులతో మంచి స్కోరును అందించి జట్టును ముందుకు నడిపించాడు. మిగిలిన వారందరూ ఇన్నింగ్స నిర్మించడంలో దారుణంగా విఫలమయ్యారు. ఇక లంక బౌలర్లలో మహీశ్ తీక్షణ 2 వికెట్లు, వనిందు హసరంగ 2 వికెట్లు తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక వెస్టిండీస్ నిర్ధేశించిన 163 పరుగుల లక్ష్యాన్ని లంక జట్టు 18 ఓవర్లలో ఒక్క వికెట్‌ను మాత్రమే కోల్పోయి సాధించింది.

స్టార్ వికెట్ కీపర్ కుశాల్ మెండిస్ 68 పరుగులు చేసి అర్థశతకంతో రాణించగా, కుశాల్ పెరీరా 55 పరుగులతో జట్టుకు స్కోరును అందించాడు. ఈ ఇద్దరితో పాటు, పాతుమ్ నిసాంక 39 పరుగులతో అద్భుతంగా ఆడి అదరగొట్టాడు. కాగా ఇరు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభం కానుంది.

# టెస్టు మ్యాచ్‌లో పాకిస్థాన్ గెలుపు

### 152 పరుగుల తేడాతో ఇంగ్లండ్ చిత్తున



న్యూఢిల్లీ:ఎట్టకేలకు పాకిస్థాన్ జట్టు విజయం సాధించింది. సొంత గడ్డపై టెస్టు మ్యాచ్‌లో గెలుపు సాధించాలనే కోరికను నిజం చేసింది. ముల్తాన్ వేదికగా జరిగిన రెండో టెస్టులో పాకిస్థాన్ 152 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. చాలా కాలం తర్వాత టెస్టు క్రికెట్‌లో బాబర్ అజామ్‌ను తొలగించిన ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు ఈ విజయం దక్కింది. రెండో టెస్టులో ఇంగ్లండ్ వికెట్లన్నింటినీ పాక్ స్పిన్నర్లు పడగొట్టడం విశేషం. మొత్తం 20 వికెట్లు పడగొట్టిన స్పిన్నర్ పాక్ విజయంలో హీరోగా నిలిచాడు. ఈ అద్భుత విజయంతో పాకిస్థాన్ 1,338 రోజుల సుదీర్ఘ నిరీక్షణ కూడా ముగిసింది. ఈ రెండో టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో పాక్ 297 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ లక్ష్యాన్ని ఛేదించేందుకు వచ్చిన ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్స్ ముల్తాన్ పిచ్‌పై పాక్ స్పిన్నర్లకు లొంగిపోయారు. ఇంగ్లండ్‌కు చెందిన 8 మంది బ్యాట్స్‌మన్‌లను నోమన్ అలీ ఒక్కడే పెవిలియన్‌కు చేర్చాడు. ఫలితంగా జట్టు మొత్తంకలిసి 150 పరుగులు కూడా చేయలేకపోయింది. లక్ష్యాన్ని ఛేదించలేకపోయిన ఇంగ్లండ్ జట్టు తన రెండో ఇన్నింగ్స్‌లో 144 పరుగులకే ఆలౌట్ అయింది. తొలుత పాకిస్థాన్ బ్యాటింగ్ చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో కమ్రాన్ గులామ్ చేసిన సెంచరీ ఆధారంగా 365 పరుగులు చేసింది.

బాబర్ ఆజాం స్థానంలో జట్టులోకి అడుగు పెట్టిన క్రమాన్ 118 పరుగులు చేశాడు.దీంతో ఇంగ్లండ్ తన తొలి ఇన్నింగ్‌సలో 291 పరులు చేసింది. పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్‌లో సల్మాన్ అఘా 63 పరుగులు చేశాడు. పాకిస్తాన్ రెండో ఇన్నింగ్స 221 పరుగుల వద్ద ముగిసింది. దీంతో ఇంగ్లండ్ 297 పరుగులలక్ష్యాన్ని అందుకుంది. 298 పరుగుల లక్ష్యాన్ని సాధించడానికి ఇంగ్లండ్‌కు పూర్తి సమయం ఉన్నా వారు చేరుకోలేకపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో సాజిద్ ఖాన్ 7 వికెట్లు, నోమన్ అలీ 3 వికెట్లు తీయగా, రెండో ఇన్నింగ్స్‌లో నోమన్ అలీ 8 వికెట్లు, సాజిద్ 2 వికెట్లు తీశాడు. అంటే 20 మందిలో నోమన్ అలీ 11 వికెట్లు తీయగా, సాజిద్ ఖాన్ 9 వికెట్లు తీశాడు.

## న్యూజిలాండ్‌తో వన్డేకు భారత్

# మహిళా టీమ్ ఖరారు



న్యూఢిల్లీ: మహిళల టీ20 ప్రపంచ కప్‌లో నిరాశజనక ప్రదర్శన అనంతరం ఈ నెల 24 నుండి న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరగనున్న వన్డే సిరీస్‌కు హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా కొనసాగనుంది. తాజా వరల్డ్ కప్‌లో భారత్ మహిళా జట్టు గ్రూప్ దశ నుంచే నిష్క్రమించగా, సారధ్య మార్పు అంశం తెరపైకి వచ్చింది. కానీ సెలక్టర్లు మాత్రం ప్రస్తుతానికి నాయకత్వ మార్పు జోలికి వెళ్లకుండా హర్మన్‌పైనే నమ్మకం ఉంచారు. దీంతో అహ్మదాబాద్ వేదికగా ఈ నెల 24, 27, 29న జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం సెలక్షన్ కమిటీ 16 మందితో కూడిన భారత్ మహిళల జట్టును ప్రకటించింది. ఇందులో నలుగురు కొత్త ప్లేయర్లకు చోటు దక్కింది. 12వ తరగతి బోర్డు పరీక్షల నేపథ్యంలో వికెట్ కీపర్ రిచా ఘోష్‌ను ఈ సిరీస్‌కు ఎంపిక చేయ లేదు. ఆల్ రౌండర్ పూజ వస్త్రాకర్‌కు విశ్రాంతి నివ్వగా, ఆశ శోభనను గాయం కారణంగా పరిగణించ లేదు. ఇటీవల ఆస్ట్రేలియాలో పర్యటించిన భారత్ ఎ జట్ట నుండి తేజల్ హస్నాబిస్, సయాలీ సత్గారె, ప్రియా మిశ్రాతో పాటు, మహిళల ఐపీఎల్‌లో రాణించిన సైమా ఠాకూర్ తొలిసారి జాతీయ జట్టులోకి వచ్చారు. ఇక భారత్ మహిళల జట్టులో హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన, షఫాలీ వర్మ, హేమలత, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, యస్తిక భాటియా, ఉమా ఛెత్రి, సయాలీ, అరుంధతిరెడ్డి, రేణుక సింగ్, తేజల్ హసాబ్నిస్, సైమా ఠాకూర్, ప్రియా మిశ్రా, రాధయాదవ్, శ్రేయాంక పాటిల్ ఉన్నారు.

# వాణిజ్యం

## ఆకాశ ఎయిర్‌లైన్‌కు రూ.30 లక్షల జరిమానా..

న్యూఢిల్లీ, అక్టోబరు 19: ప్రముఖ విమానయాన సంస్థ ఆకాశ ఎయిర్‌కు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) రూ.30 లక్షలు జరిమానా విధించింది. ఎస్ఎన్‌వి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తున్న ఆకాశ ఎయిర్ పలు నియంత్రణ ఉల్లంఘనలకు పాల్పడిందని పేర్కొంది. ఈ జరిమానాను 30 రోజుల్లోపు చెల్లించాలని స్పష్టం చేసింది. ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ (ఐసిఎఒ) ఆధ్వర్యంలోని ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ రెగ్యులేషన్ ప్యానెల్ (ఎటిఆర్‌పి) ఆమోదం లేకుండా పైలట్లకు శిక్షణ ఇస్తున్నట్లు డిజిసిఎ పేర్కొంది. దాంతో పాటు పైలట్ల శిక్షణ సమయం అధికంగా ఉందని చెప్పింది. క్యాట్ 2/3 ఆపరేషన్ కోసం అర్హత లేని ఎగ్జామినర్‌లను నియమించడం వంటివి ఉల్లంఘనల్లో ఉన్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి అనేక అవకాశాలు ఇచ్చినప్పటికీ ఆకాశ ఎయిర్ సరైన విధంగా స్పందించలేదని డిజిసిఎ పేర్కొంది. మే 20, 2024న డిజిసిఎ స్పాట్ ఇన్‌స్పెక్షన్ చేయడంతో ఈ ఉల్లంఘనలు బయటపడినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆగస్టు 29, 2024న జారీ చేసిన షోకాజ్ నోటీసుకు సంస్థ వివరణ ఇచ్చింది. అయితే దీనిపై డిజిసిఎ సంతృప్తి వ్యక్తం చేయ




లేదు. దాంతో ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్ 1937లోని రూల్ 162 ప్రకారం రూ.30 లక్షలు జరిమానా విధించినట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై ఆకాశ ఎయిర్ స్పందిస్తూ డిజిసిఎ నుంచి జరిమానా విధించాలంటూ అక్టోబరు 17, 2024న నోటీసు అందింది. సంస్థ ప్రపంచ భద్రత ప్రమాణాలకు కట్టుబడి ఉంది. ఈ విషయంలో డిజిసిఎతో కలిసి పని చేస్తాం అని పేర్కొంది. ఒకవేళ కంపెనీ దీనిపై అప్పీల్ చేయడానికి లేదా పెనాల్టీ చెల్లించడానికి 30 రోజుల సమయం ఉంటుంది.

## ఎంప్లాయీస్‌కు విప్రో గుడ్‌న్యూస్..

ముంబై, అక్టోబరు 19: దేశీయ టాప్-5 ఐటి సేవల కంపెనీలో ఒకటిగా కొనసాగుతున్న విప్రో ఈ యేడాది తన ఉద్యోగులకు వరుసగా శుభవార్తలు చెబుతూనే ఉంది. తాజాగారెండవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన విప్రో, కంపెనీలో పనిచేస్తుననన టెక్కీలు సంతోషం లో పండుగ చేసుకుం టున్నారు. తాజాగా విప్రో తన ఉద్యోగులకు వేతన పెంపులను ప్రకటించింది. సెప్టెంబర్ 1, 2024 నుంచి పెంచిన హైక్స్ చెల్లించబడతాయని చీఫ్ పీపుల్స్ ఆఫీసర్ శ్రీనివాస్ పిళ్లై మీడియాకు వెల్లడించారు. తాజాగా రెండవ త్రైమాసిక ఫలితాలను వెల్లడిస్తున్న క్రమంలోనే కంపెనీ ఉద్యోగుల వేతన పెంపుల గురించి ఈ ప్రకటన చేసింది. హైక్స్ తర్వాత కూడా టెక్ దిగ్గజం తన ఆదాయాల మార్జిన్ పెంచు కోగలిగినట్లు వెల్లడైంది. ప్రస్తుత వ్యాపార వాతావరణంలో టిసిఎస్ ఇప్పటికే శాలరీ పెంపు కొనసాగిస్తుండగా, హెచ్‌సిఎల్ టెక్ కనీసం 7శాతం నుంచి అత్యుత్తమ పనితీరు కనబరిచిన వ్యక్తులకు 12-15 శాతం హైక్ అందిస్తున్నట్లు పేర్కొంది. ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ మాత్రం ఆర్థిక సంవత్సరం రెండవ అర్ధ భాగానికి వేతన పెంపును పోస్ట్‌పోన్ చేసినట్లు వెల్లడించింది. విప్రో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అపర్ణ అయ్యర్ 2023లో ఒక ప్రత్యేకమైన బిజినెస్ సైకిల్ శాలరీ ఇంక్రిమెంట్‌లో జాప్యానికి కారణమైందని, అయితే సెప్టెంబర్ రోల్‌అవుట్ ముందుకు సాగడానికి సాధారణ హైక్ సైకిల్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.




ఇదే క్రమంలో ఫ్రెషర్ల హైరింగ్ గురించి చెబుతూ కంపెనీ మొదటి త్రైమాసికం నుంచి స్థిరం గా త్రైమాసికానికి 2500-3000 మధ్య ఉద్యోగులను ఆన్ బోర్డ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇదే క్రమంలో విప్రో 2025 ఆర్థిక సంవత్సరానికి క్యాంపస్‌లో, బయట సహా 10వేల నుంచి 12వేల మందిని నియమించుకోవాలని ప్లాన్ చేస్తున్నట్లు చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ సౌరభ్ గోవిల్ వెల్లడించారు. అలాగే ఫ్రెషర్ బ్యాక్‌లాగ్ గురించి అడిగినప్పుడు మూడవ త్రైమాసికం చివరి నాటికి అది క్లియర్ అవుతుందని హామీ ఇచ్చారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, అక్టోబరు 19: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం లాభాలతో ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాల మధ్య సూచీలు రాణించాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కొనుగోళ్ల మద్దతుతో లాభాల బాటపట్టాయి. ముఖ్యంగా ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుతో పాటు ఆటో షేర్లలో కొనుగోళ్లతో సూచీలు లాభాలను దక్కించుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ 80,749.26 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమై, చివరికి 218 పాయింట్లు పెరిగి 81,224.75 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 104 పాయింట్లు పెరిగి 24,854 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.80.06గా నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటామోటార్స్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ, అదానీ పోర్ట్స్ వంటి షేర్లులాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.43 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,726 డాలర్ల వద్ద కొనసాగింది.




## 'ఆఫీసుకు రావాల్సిందే': అమెజాన్

ముంబై, అక్టోబరు 19: వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలుకుతూ ఉద్యోగులను కార్యాలయాలకు రావాలంటూ పలు సంస్థలు పిలుపునిచ్చాయి. ఇప్పటికే చాలా మంది ఉద్యోగులు ఆఫీసుకే వచ్చి పనిచేస్తున్నారు. కానీ మరికొందరు ఇంటి నుంచి పని చేయడానికే మక్కువ చూపుతున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలకాలని అమెజాన్ ఎడబ్ల్యూఎస్ సిఇఒ మాట్ గార్మాన్ అన్నారు. వారానికి ఐదు రోజులు కార్యాలయానికే వచ్చి పనిచేయాలనే నిర్ణయాన్ని ఆయన బహిరంగంగా వెల్లడించారు. ఇది ఇష్టం లేని వారు ఉద్యోగం వదిలేయొచ్చన్నారు. కార్యాలయంలో తాజాగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన మాట్ గార్మాన్ వారంలో ఐదు రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు వచ్చి పనిచేయాలని సూచించారు. 10 మంది ఉద్యోగుల్లో 9 మంది ఈ విధానాన్ని స్వాగతించారు. ఆఫీసు వాతావరణంలో పని చేయడానికి ఇష్టపడని వారు, వర్క్ ఫ్రమ్ హోమ్ కావాలనుకునే వారికి ఇతర కంపెనీలు ఉన్నాయంటూ గర్మాన్ హెచ్చరించారు. నూతన విధానాల అమలుకు కృషి చేస్తున్నాం. రిమోట్ వర్క్ కారణంగా కొత్త ఆవిష్కరణలు తీసుకురావడంలో సహకారం కష్టంగా మారుతోంది. మూడు రోజులు కార్యాలయానికి వచ్చి పనిచేస్తే కంపెనీ లక్ష్యాలను చేరుకోవడం చాలా కష్టం అని ఆయన అన్నారు. అమెజాన్ సిఇఒగా యాండీ జెస్సీ బాధ్యతలు చేపట్టిన తర్వాత వర్క్ ఫ్రమ్ హోమ్ సంస్కృతికి ముగింపు పలకాలని నిర్ణయించారు. వారంలో మూడు రోజులు తప్పనిసరిగా ఆఫీస్‌కు రావాలని ఆయన ఆదేశించారు. కంపెనీలో ఆవిష్కరణలను మెరుగుపరచడానికి ఐదు రోజులు కార్యాలయానికి రావడం అవసరమని ఆండీ జాస్సీ గత నెలలో ప్రకటించారు. ప్రస్తుతం అమెజాన్ వారానికి మూడు రోజులు ఆఫీసుకు రావాలనే విధానాన్ని అమలు చేస్తోంది. వచ్చే యేడాది నుంచి ఈ కొత్త విధానం అమల్లోకి తీసుకురావాలని కంపెనీ భావిస్తోంది.




## గూగుల్ కొత్త చీఫ్ టెక్నాలజిస్ట్ ప్రభాకర్ రాఘవన్

ముంబై, అక్టోబరు 19: గూగుల్ కంపెనీకి చీఫ్ టెక్నాలజిస్ట్‌గా ప్రభాకర్ రాఘవన్ నియమితులైనట్లు సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటించారు. గత 12 సంవత్సరాలుగా కంపెనీకి సేవలందిస్తున్న రాఘవన్, గూగుల్‌సెర్చ్, అసిస్టెంట్, జియో,యాడ్స్, కామర్స్ వంటి వాటికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. భారత దేశంలో పుట్టి పెరిగిన ప్రభాకర్ రాఘవన్ 1981లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. ఆ తర్వాత 1982లో శాంటా బార్బరాలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం నుంచి ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజినీ రింగ్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 1986లో బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్‌లో డాక్టరేట్ పూర్తి చేశారు. 2012లో ప్రభాకర్ రాఘవన్ గూగుల్‌లో చేరారు. అంతకంటే ముందు ఈయన యాహూలో పనిచేశారు. యాహూ నుంచి గూగుల్‌లో చేరిన తర్వాత సెర్చ్ అండ్ యాడ్ ర్యాంకింగ్‌తో పాటు యాడ్ మార్కెట్ ప్లేస్ డిజైన్‌లో పని చేశారు. ఆ తర్వాత గూగుల్ యాప్స్, గూగుల్ క్లౌడ్‌లలోనూ పనిచేశారు. ఈ సమయంలోనే ఈయన స్మార్ట్ రిప్లై అండ్ స్మార్ట్ కంపోజ్ వంటి ఏఐ ఫీచర్స్ ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారు.



## క్షీణించిన టాటా కెమికల్స్ లాభం

ముంబై, అక్టోబరు 19: టాటా కెమికల్స్ సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో బలహీన పనితీరు ప్రదర్శించింది. కన్సాలిడేటెడ్ నికర లాభం 50శాతం మేర తగ్గి రూ.267 కోట్లకు పరిమితమైంది. కానీ సీక్వెన్షియల్‌గా చూస్తే మార్చి త్రైమాసికంలో వచ్చిన రూ.190 కోట్లతో పోలిస్తే పెరిగింది. క్రితం యేడాది ఇదే కాలంలో లాభం రూ.495 కోట్లుగా ఉండడం విశేషం. ఆదాయంలో పెద్దగా మార్పు లేకుండా రూ.3,999 కోట్లుగా నమోదైంది. క్రితం యేడాది ఇదేకాలంలో ఆదాయం రూ.3,998 కోట్లుగా ఉంది. భారత్‌లో సోడాయాష్‌కు డిమాండ్ స్థిరంగా ఉంది. అమెరికా, యూరప్‌లో కంటెయినర్ గ్లాస్ తదితర విభాగాల్లో డిమాండ్ స్తబ్ధుగా ఉంది. జులై-ఆగస్టులో అసాధారణ వర్షాలతో మిథాపూర్ ప్లాంట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడింది. ఉత్పత్తి తగ్గడంతో మార్జిన్లపై ప్రభావం పడింది అని టాటా కెమికల్స్ ఎండి, సిఇఒ ఆర్ ముకుందన్ తెలిపారు. మార్చి త్రైమాసికంతో పోలిస్తే పనితీరు మొత్తం మీద మెరుగుపడినట్లు చెప్పారు. కష్టమర్లను అట్టిపెట్టుకోవడంతో పాటు స్థిరమైన కార్యకలాపాలపై తమదృష్టి కొనసాగుతుందన్నారు. ఫలితాల నేపథ్యంలో బిఎస్ఇలో టాటాకెమికల్స్ షేరు 2.41శాతం తగ్గి రూ.1,074 వద్ద ముగిసింది




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.